ప్రతి నిత్యం తాజా వార్తలతో నిజాలు నిగ్గు తేలుస్తూ, సమకాలీన అంశాలను విశ్లేషిస్తూ ముస్తాబయి మీ ముందుకు వస్తున్న అక్షరం తెలుగు దినపత్రిక
సుఫల అక్షరం
తెలుగు దినపత్రిక సామాన్యుడి అస్త్రం
Your Ad Here.
ప్రకటనలకు (అడ్వర్టైస్‌మెంట్) కొరకు సంప్రదించండి
EDITOR & PUBLISHER: 9391690609, OFFICE: 7893003409.
aksharamtsnews@gmail.com .... www.aksharamtelugudaily.com

www.aksharamtelugudaily.com
RNI NO: TELTEL/2018/75419

సుఫల అక్షరం
సామాన్యుడి అస్త్రం తెలుగు దినపత్రిక
SUPHALA AKSHARAM

THURSDAY 21TH MAY 2026 EDITOR : SHAIK YACOOB PASHA PAGES : 12 VOLUME : 09 ISSUE : 64 COST : 3\- KHAMMAM, TELANGANA

గురువారం 21 మే 2026 ఎడిటర్ : షేక్ యాకూబ్ పాషా పేజీలు : 12 సంపుటి : 09 సంచిక : 64 వెల : రూ.3/- ఖమ్మం, తెలంగాణ

CIRCULATED BY : ADILABAB,, A SIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULABMA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOODNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRICILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## చిగురుమామిడిలో "ఇన్‌చార్జ్"ల పాలన ఇంకెన్నాళ్లు....?

- కీలక శాఖల్లో ఖాళీలు..అస్తవ్యస్తంగా మండల పాలన
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత నియోజకవర్గంలోనే దుస్థితి
- రెవెన్యూలో "నాయబ్" లేరు.. రైతుల కష్టాలు తీరేదెన్నడు..?
- ముగ్గురు హెచ్‌ఎంల నిరాకరణతో ఎట్టకేలకు ఎంఈఓ నియామకం

5వ పేజిలో..

## నెట్ జీరో సిటీ తరహాలోనే

# ఫ్యూచర్ సిటీ

- అంతర్జాతీయ స్థాయిలో మౌలిక వసతుల కల్పన
- పరిశ్రమల శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



హైదరాబాద్,మే20 ఫ్యూచర్ సిటీల పరిశ్రమల ఏర్పాటు, ఇతర అభివృద్ధి పనులుకు సంబందించి పరిశ్రమల శాఖపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్‌సీహెచ్‌ఆర్‌డీలో సమీక్ష నిర్వహించారు. భారత్ ఫ్యూచర్ సిటీలో ల్యాండ్ అలాట్మెంట్, పరిశ్రమల ఏర్పాటుపై చర్చించారు. నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ డిజైన్స్ ఉండాలని సీఎం తెలిపారు. మౌలిక వసతుల కల్పన అంతర్జాతీయ స్థాయిలో ఉండాలని.. ఇందులో రాజీ పడొద్దని స్పష్టం చేశారు. అంతర్జాతీయ స్థాయి నగరాలను అధ్యయనం చేయాలని.. ట్రంక్ ఇన్‌ఫ్రాస్టక్చర్ అభివృద్ధి చేసిన తర్వాతే భూ కేటాయింపులు చేయాలని సూచించారు. అంతర్జాతీయ స్థాయి సంస్థలను ఫ్యూచర్ సిటీకి తీసుకురావాలని సీఎం అన్నారు.

ఫ్యూచర్ సిటీలో ప్రజా ప్రతినిధులు, సివిల్ సర్వీస్ అధికారులు, జర్నలిస్టులకు 500 ఎకరాలు కేటాయించాలని సీఎం తెలిపారు. కేంద్రం ప్రకటించిన హెల్త్ క్లస్టర్‌ను ఫ్యూచర్ సిటీకి వచ్చేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే ప్రధాని మోదీని కలిసి హెల్త్ క్లస్టర్ కేటాయించాలని విజ్ఞప్తి చేద్దామని ముఖ్యమంత్రి అన్నారు. జూన్‌లో ఫ్యూచర్ సిటీ ఇండ్రస్టియల్ పార్క్‌లో పరిశ్రమల ఏర్పాటుకు శంకుస్థాపన జరిగేలా చూడాలన్నారు. భూ కేటాయింపు జరిగిన వెంటనే పరిశ్రమలు నిర్మాణం మొదలు పెట్టేలా నిబంధన విధించాలని తెలిపారు. ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో పెట్టుబడుల ఆకర్షణకు

మిగతా 2వ పేజిలో..



## జనగణనలో కులగణనకు

# సుప్రీం ఓకే

- వ్యతిరేకిస్తూ వచ్చిన పిటిషన్లు తిరస్కరణ

న్యూఢిల్లీ,మే20: కులగణనపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. జనగణనలో కులాల లెక్కింపునకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం అనుమతి ఇచ్చింది. కులగణనను వ్యతిరేకిస్తూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ధర్మాసనం కొట్టివేసింది. ఈ మేరకు బుధవారం జస్టిస్ సూర్యకాంత్‌తో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించారు. సంక్షేమ పథకాల

మిగతా 2వ పేజిలో..

## నేటి నుంచి సరస్వతి

# అంత్యపుష్కరాలు

**ఏర్పాట్లు పూర్తి చేశామన్న మంత్రి సురేఖ**



వరంగల్,మే20 సరస్వతి అంత్య పుష్కరాలకు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలంగాణ దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ వెల్లడించారు. ఈ పుష్కరాలకు వచ్చే భక్తులకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చర్యలు తీసుకున్నామని వివరించారు. బుధవారం వరంగల్ లోని భద్రకాళి అమ్మవారి ఆలయంలో కంచి పీఠాధిపతి విజయేంద్రస్వామితో కలిసి కొండ సురేఖ ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దేవాలయం బయట మంత్రి కొండా సురేఖ విలేకర్లతో మాట్లాడుతూ.. ఈ అంత్య పుష్కరాలకు రూ. 200 కోట్లకు పైగా నిధులు రాష్ట్ర ప్రభుత్వం కేటాయించిందని వివరించారు. రోజుకు ఒక స్వామీజీ స్నానంతో ఈ పుష్కరాలు ప్రారంభమవుతాయని తెలిపారు. ఈ పుష్కరాలు జరిగే ఈ పది రోజులు.. 10 మంది పీఠాధిపతులు వస్తారని వివరించారు. కాళేశ్వరంలో జరిగే ఈ సరస్వతి పుష్కరాల్లో ప్రతి రోజు సాయంత్రం గోదావరి హారతి ఇస్తారని చెప్పారు. లాగే ఈ పుష్కరాల సందర్భంగా పెద్ద ఎత్తున సాంస్కృతిక

మిగతా 2వ పేజిలో..

## డ్రగ్స్ బాధితులకు డీ

# అడిక్షన్ సెంటర్లు

- సైబర్ క్రైమ్ నియంత్రణపై సమగ్ర నివేదిక
- ఫోరెన్సిక్, డేటా సెంటర్లను పెంచాలి
- ప్రభుత్వాదాయంపై గండికొట్టే వారిపై విజిలెన్స్
- పోలీస్ ఉన్నతాధికారులతో భేటీలో సిఎం రేవంత్



2వ పేజిలో..

## నేడు తమిళనాడు

# కేబినేట్ విస్తరణ

- విజయ్ మంత్రివర్గంలోకి ఇద్దరు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు
- 59 ఏళ్ల తరవాత తమిళనాట అధికారంలోకి కాంగ్రెస్



చెన్నై,మే20: దాదాపు 59 సంవత్సరాల సుదీర్ఘ విరామం తరువాత కాంగ్రెస్ పార్టీ తమిళనాడు మంత్రివర్గంలోకి అడుగుపెడుతోంది. ముఖ్యమంత్రి విజయ్ సారథ్యంలోని టీవీకే ప్రభుత్వం గురువారం నాడు మంత్రివర్గ విస్తరణ సిద్ధమవుతోంది. కాంగ్రెస్ ఎమ్మెల్యేలు రాజేష్ కుమార్, పి.విశ్వనాథన్ లు క్యాబినెట్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఈ విషయాన్ని కాంగ్రెస్ ప్రధాన

మిగతా 2వ పేజిలో..

# జిల్లాలకు కూడా ఐటి విస్తరణ

- 'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై దృష్టి
- హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటు
- డేటా సిటీ కోసం 1500 ఎకరాల భూ సేకరణ
- ఇన్వెస్ట్ తెలంగాణ పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు
- అధికారులతో సమీక్షలో సిఎం రేవంత్ సూచన

హైదరాబాద్,మే20 ఐటీ రంగాన్ని హైదరా బాద్‌కే పరిమితం కాకుండా జిల్లాలకు విస్తరించే దిశగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయాలు తీసుకుం టున్నారు. హైదరాబాద్ వెలుపల గ్లోబల్ కెపబిలిటీ సెంటర్స్ ఏర్పాటు చేసే సంస్థలకు ప్రత్యేక ప్రోత్సాహకాలు ఇవ్వాలని నిర్ణయించారు. నిజామాబాద్,కరీంనగర్, వరంగల్ హైవేల వెంట జీసీసీలు, ఐటీ సంస్థలు ఏర్పాటు అయ్యేలా కార్యాచరణ రూపొందించాలని సీఎం అధికారులను ఆదేశించారు. 'బియాండ్ హైదరాబాద్' ప్రాంతాల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. జిల్లాల్లో ఐటీ విస్తరణ ద్వారా యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలు కల్పించాలన్నదే తమ లక్ష్యమని పేర్కొన్నారు. అదేవిధంగా డేటాసెంటర్ల ఏర్పాటుకు

మిగతా 2వ పేజిలో..



## గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి

- బొగ్గు గ్యాసిఫికేషన్ దిశగా సింగరేణి ముందడుగు
- కేంద్ర సహకారం కోరిన డిప్యూటీ సీఎం భట్టి
- కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో భేటీ

2వ పేజిలో..

## జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం

**కోనేరులో పడి ముగ్గురు బాలల మృతి**

జగిత్యాల,మే20: జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. మేడిపల్లి మండలం కొండాపూర్‌లో ముగ్గురు చిన్నారులు ప్రమాదవశాత్తూ మృతిచెందారు. శివగంగా ఆలయ కోనేరులో పడి ప్రాణాలు కోల్పోయారు. మృతిచెందిన చిన్నారులను మన్వీత్ (11), మనస్వి (9), షార్విండ్ (7)గా గుర్తించారు. ఈరోజు (బుధవారం) మధ్యాహ్నం సమయంలో సరదాగా ఆడుకునేందుకు ఆలయం వద్దకు వెళ్లిన చిన్నారులు.. అనంతరం ఈత కొట్టేందుకు కోనేరులో దిగారు. అయితే ఈత రాకపోవడంతో నీటిలో మునిగిపోయారు. కాపాడాలంటూ కేకలు వేశారు. కొద్దిసేపటి తర్వాత ప్రమాదాన్ని గమనించిన స్థానికులు కోనేరులో నుంచి వారిని బయటకు తీశారు. ముగ్గురినీ హుటాహుటిన జగిత్యాల ప్రభుత్వ క్రిటికల్ కేర్ ఆస్పత్రికి తరలించారు. వారిని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతిచెందినట్లు నిర్ధారించారు. భారతి-భూషణం

మిగతా 2వ పేజిలో..

## జనగణనలో కులగణనకు

# సుప్రీం ఓకే

➢ మొదటి పేజి తరువాయి

అమలుకు కులగణన తప్పనిసరి అని స్పష్టం చేసింది. కుల గణన ప్రభుత్వ విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. ఈ అంశంలో కోర్టుల జోక్యం ఉండదని స్పష్టం చేసింది. జన గణన.. కుల ప్రాతిపదికన జరగాలా వద్దా అనేది విధానపరమైన నిర్ణయమని పేర్కొంది. వెనుకబడిన తరగతికి చెందిన వారు ఎంతమంది ఉన్నారో ప్రభుత్వం తెలుసుకోవాల్సి ఉందని ఈ ధర్మాసనం వ్యాఖ్యానించింది. నగణన నుంచి కులగణనను మినహాయించాలని కోరుతూ దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని ఈ సందర్భంగా ధర్మాసనం తిరస్కరించింది. ఈ అంశం ప్రభుత్వ విధాన పరిధిలోకి వస్తుందని వివరించింది. అందులో న్యాయస్థానాలు జోక్యం చేసుకోలేవని తెలిపింది. ఈ ప్రజా ప్రయోజన వ్యాజ్యాన్ని సీజేఐ సూర్యకాంత్, జస్టిస్ జయమల్యా బాగ్చీ, విపుల్ పంచోలీతో కూడిన ధర్మాసనం విచారించింది.

## నేటి నుంచి సరస్వతి

# అంత్యపుష్కరాలు

➢ మొదటి పేజి తరువాయి

కార్యక్రమాలు కూడా ఏర్పాటు చేశామని కొండా సురేఖ వివరించారు. ఈ పుష్కరాల సందర్భంగా భక్తులకు పెద్ద ఎత్తున సేవలందించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోని బాసర నుంచి ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని భద్రాచలం వరకు దేవాలయాలను అభివృద్ధి చేస్తామని తెలిపారు. గురువారం నుంచి జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలోని త్రివేణి సంగమం వద్ద సరస్వతి నది అంత్య పుష్కరాలు ప్రారంభం కానున్నాయి. మే 21 నుంచి జూన్ 1వ తేదీ వరకు మొత్తం 12 రోజుల పాటు ఈ అంత్య పుష్కరాలు జరుగనున్నాయి.

## డ్రగ్స్ బాధితులకు డీ అడిక్షన్ సెంటర్లు

హైదరాబాద్,మే20 డ్రగ్స్ బాధితుల కోసం ప్రత్యేక డి అడిక్షన్ సెంటర్లు ఏర్పాటు చేయాలని సిఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ఎంసీఆర్ హెచ్ ఆర్‌డి బోధి పెవిలియన్ లో పోలీస్ సీనియర్ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అయ్యారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రాష్ట్ర భద్రతా సలహాదారు శివధర్ రెడ్డి,డీజీపీ సీవీ ఆనంద్, సీఎంఓ ముఖ్య కార్యదర్శి శేషాద్రి ,అదనపు డీజీ లు,పోలీస్ కమిషనర్ లు,ఐజీ లు. సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిం మాట్లాడుతూ... డిపోర్టమెంట్ లో ఎస్ ఐ నుంచి నాన్ క్యాడర్ ఐపీఎస్ వరకు ప్రమోషన్ తరవాత 2 ఏళ్ల పాటు ఇతర విభాగాల్లో పని చేయాలన్నారు. దీనిపైన ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి,డీజీపీ అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలన్నారు. సైబర్ క్రైమ్ నియంత్రణ పైన అధ్యయనం చేసి సమగ్ర నివేదిక తయారు చేయాలని అన్నారు. ఫోరెన్సిక్ సెంటర్స్,డేటా సెంటర్లని పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు.
పోలీస్ ట్రైనింగ్ లోనే సైబర్ క్రైమ్ విభాగం లో పని చేయడం కోసం సెలక్షన్ జరగాలని సూచించారు. అన్ని విభాగాలు,ఉన్నతాధికారుల మధ్య సమన్వయం బాగా పెరగాలన్నారు. స్కిల్స్ యూనివర్సిటీ లో సైబర్ క్రైమ్ పైన పోలీస్ విభాగం కోసం ప్రత్యేక కోర్స్ ఏర్పాటు చేయాలన్నారు. విజిలెన్స్ విభాగంలో సాంకేతికతను పెంచాలి.. ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే వారి పైన విజిలెన్స్ దృష్టి పెట్టాలి.. డేటా అనా లిస్ ఆధారంగా ఆర్గనైజ్ క్రైమ్ పైన విజిలెన్స్ విభాగం దృష్టి సారించాలి.. విజిలెన్స్ కు మరిన్ని అధికారాలు ఇచ్చే అంశం పైన అధ్యయనం చేయాలని అన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత కాకుండా అగ్ని ప్రమాదాలు జరగకుండా ్గ÷ర్ డిపా÷-టం÷-మెంట్ చర్యలు తీసుకోవాలి.. మునిసిపల్ డిపార్టమెంట్ ,హైడ్రాతో సమన్వయం చేసుకొని ్గ÷ర్ డిపోర్టమెంట్ పైన జూన్ 15 లోగా సమగ్ర నివేదిక సిద్ధం చేయాలన్నారు. నాల ల మెయింటెన్స్ లో మెట్రో వాటర్ వర్క్స్ విభాగం తో సమన్వయం చేసుకోవాలి. మ్యాన్ హోల్స్ నిర్వహణ పైన పోలీస్, ట్రాఫిక్ పోలీస్,హైడ్రా,మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్ విభాగాలతో సమన్వయం చేసుకోవాలి
నగరంలో అడ్డగోలుగా ఫెక్సీ లు కడుతుంటే ఎందుకు చర్యలు తీసుకోవడం లేదన్నారు.పోలీస్ కమిషనర్ లు,జిహెచ్ ఎం సీ అధికారులు ఫెక్సీ లపైన కఠినంగా ఉండాలి.. నైట్ పెట్రోలింగ్ ను పెంచాలని అన్నారు.

## ఉపాధి హామీ పనులు వేగవంతం చేయండి

### ఎండల తీవ్రత దృష్ట్యా ఉదయమే పనులు ప్రారంభించాలి

### పంచాయతీరాజ్ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్

హైదరాబాద్,మే20:ఉపాధి హామీ పథకం కింద వేజ్ కంపోనెంట్, మెటీరియల్ కంపోనెంట్ పనులను వేగవంతం చేయాలని, అన్ని పనులను వెంటనే గ్రౌండింగ్ చేయాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ అధికారులను ఆదేశించారు. ఈ పథకం జూన్ 30 వరకు కొనసాగుతుందని, జూలై 1 నుంచి కొత్తగా వీబీజీ రామ్‌జీ పథకం అమల్లోకి రానుందని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుంచి పంచాయతీరాజ్ / గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్, సీఈఓ దివ్యతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లు, గ్రామీణాభివృద్ధి అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి నరేగా పనులు, చేయూత పెన్షన్ సర్వే పురోగతిని సమీక్షించారు. ప్రస్తుతం రోజుకు 15 లక్షల మంది కార్మికులు నరేగా పనుల్లో పాల్గొంటుండగా, వెంటనే ఆ సంఖ్యను 20 లక్షలకు పెంచాలని సూచించారు. ప్రతి రోజు పనుల కోసం ముందురోజే కార్మికుల సమీకరణ చేపట్టాలని, పనులు గ్రామ హాబిటేషన్ పరిధిలోనే ఉండేలా చూడాలని తెలిపారు. ఎండ తీవ్రతల దృష్ట్యా ఉదయం 5.30 గంటలకే పనులు ప్రారంభించి, ప్రధాన పనులను ఉదయం 10.30 గంటలలోపు పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రాబోయే 40 రోజుల పాటు ఎంపీడీవోలు పూర్తిగా నరేగా పనులపైనే దృష్టి సారించి పనులను వేగవంతంగా అమలు చేయాలని సూచించారు. అసైన్డ్ భూముల్లో కూడా ఫామ్‌పాండ్‌ల నిర్మాణ పనులను చేపట్టి రైతులకు ఉపయోగకరంగా మలచాలని పేర్కొన్నారు. ప్రతి రోజు ఉదయం వేళల్లో జిల్లా కలెక్టర్లు స్వయంగా ఉపాధి హామీ పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి పనుల పురోగతిని పర్యవేక్షించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రత్యేక కార్యాచరణలో భాగంగా గౌరవ ముఖ్యమంత్రి సుమారు 8 వేల మహిళా గ్రామ సంఘ భవనాలకు శంకుస్థాపనలు చేయనున్న నేపథ్యంలో రాబోయే 40 రోజుల్లో ఎక్కువ సంఖ్యలో భవన నిర్మాణ పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, గ్రామపంచాయతీ భవనాలు, పాఠశాలల ప్రహరీ గోడలు, మహిళా సంఘాల భవనాలు వంటి నిర్మాణాలను నరేగా కింద ప్రణాళిక చేయవచ్చని తెలిపారు. గ్రామాల్లో సీసీ డ్రెయిన్‌ల శుభ్రత పనులను నిరంతరం చేపట్టి పారిశుధ్యాన్ని మెరుగుపరచాలని, వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మహిళా సంఘాల బ్యాంకు లింకేజి రుణాల రికవరీపై దివ్య మాట్లాడుతూ ఎన్‌పీఏలను జీరోకి తీసుకురావడంలో జిల్లాలు ముందుండాలని తెలిపారు.

# నెట్ జీరో సిటీ తరహాలోనే ఫ్యూచర్ సిటీ

➢ మొదటి పేజి తరువాయి

ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఇన్వెస్ట్ తెలంగాణ కోసం ఆకర్షణీయమైన లోగో, వెబ్ సైట్ రూపొందించాలని వెల్లడించారు. ఇన్వెస్ట్ తెలంగాణ కోసం ప్రత్యేక కార్యాలయం ఏర్పాటు చేయాలన్నారు.రాష్ట్రంలో పెట్టుబడులు పెట్టే వారి కోసం ఎస్కార్ట్ ఆఫీసర్ వ్యవస్థను రూపొందించాలని సీఎం ఆదేశించారు. గ్రూప్ 1 స్థాయి అధికారిని ఎస్కార్ట్ ఆఫీసర్‌గా నియమించే అంశాన్ని పరిశీలించాలని తెలిపారు. తమిళనాడు, గుజరాత్ పారిశ్రామిక విధానాన్ని అధ్యయనం చేయాలన్నారు. బుల్లెట్ ట్రైన్ కోసం భూ సేకరణ ప్రారంభించాలని ఆదేశించారు. 1500 ఎకరాల్లో డేటా సిటీ ఏర్పాటు చేయాలని.. డేటా సిటీ నీటి అవసరాల కోసం ఎస్‌టీపీలను వినియోగించాలని సూచనలు చేశారు. జీసీసీలు, డేటా సెంటర్లు కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్ల సమీపంలో ఉన్న ప్రభుత్వ భూములు గుర్తించాలని ఆదేశించారు.

ద్వితీయ శ్రేణి నగరాలల్లో జీసీసీ ఏర్పాటు పైనా దృష్టి పెట్టేలా పాలసీ రూపకల్పన చేయాలన్నారు. మూడు నెలల్లో ప్రభుత్వ కార్యాలయాలు.. టీ ్గ÷బైర్‌కు కనెక్ట్ కావాల్సిందే అని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ఈ సమావేశానికి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, సీఎం ప్రత్యేక కార్యదర్శి అజిత్ రెడ్డి, తెలంగాణ ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్టక్చర్ కార్పొరేషన్ వైస్ చైర్మన్ శశాంక, పరిశ్రమల శాఖ కమిషనర్ నిఖిల్ చక్రవర్తి, ఐటీ శాఖ జాయింట్ సెక్రటరీ అనుదీప్ దురిశెట్టి, ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# సెప్టెంబర్ 12,13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం

న్యూఢిల్లీ,మే20: భారత్‌లో ఈ ఏడాది సెప్టెంబర్ 12,13 తేదీల్లో బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశం జరగను న్నది. దీనికి రష్యా అధ్యక్షుడు పుతిన్, చైనా అధినేత షీ జిన్‌పింగ్ హాజరుకా నున్నట్టు తెలుస్తోంది. న్యూఢిల్లీ వేదికగా జరగనున్న ఈ సమావేశా లకు పుతిన్ హాజరవుతారని దక్షిణాఫ్రి కాలోని రష్యా ఎంబసీ ధ్రువీకరించి నట్టు స్థానిక మీడియాలో కథనాలు వచ్చాయి. జిన్‌పింగ్ కూడా ఈ సమావేశాలకు హాజరయ్యే అవకాశాలు మెండుగా ఉన్నాయని తెలుస్తోంది. అయితే, చైనా అధికారికంగా ఇంకా ఎలాంటి ప్రకటనా విడుదల చేయలేదు. జిన్‌పింగ్ భారత పర్యటనపై ఇప్పటికే అంతర్జాతీయంగా ఆసక్తి నెలకొంది.2019లో జిన్‌పింగ్ భారత్‌లో పర్యటించారు. ఆ తరువాత 2020లో గాల్వాన్ లోయలో ఇరు దేశాల మధ్య తలెత్తిన ఘర్షణలు, 2022లో తవాంగ్ బోర్డర్ వద్ద ఉద్రికత్తల కారణంగా కొంతకాలం పాటు పరిస్థితులు గంభీరంగా మారాయి. ఆ తరువాత రష్యాలో కజాన్ వేదికగా జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో మోదీ, జిన్‌పింగ్‌లు సమావేశమయ్యారు. భౌగోళిక రాజకీయాలు, ఇరాన్ యుద్ధం విషయంలో బ్రిక్స్ కూటమిలో భేదాభిప్రాయాలు నెలకొన్నాయన్న వార్తల నడుమ తాజా సమవేశాలకు రష్యా, చైనా అధినేతలు హాజరుకానున్నారు. ఇటీవల జరిగిన బ్రిక్స్ విదేశాంగ శాఖ మంత్రులు, ప్రతినిధుల సమావేశంలో భేదాభిప్రాయాల కారణంగా దేశాల సంయుక్త ప్రకటన ఏదీ వెలువడలేదు.

## నేడు తమిళనాడు కేబినేట్ విస్తరణ

➢ మొదటి పేజి తరువాయి

కార్యదర్శి కేసీ వేణుగోపాల్ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలియజేశారు. 'ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే ఆమోదంతో పార్టీ ఎమ్మెల్యేలు అడ్వకేట్ రాజేష్ కుమార్, పి.విశ్వనాథ్‌లు విజయ్ సారథ్యంలోని తమిళనాడు క్యాబినెట్‌లో మంత్రులుగా గురువారం ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇది

మాకు ఒక చారిత్రక సందర్భం. 59 ఏళ్ల సుదీర్ఘ విరామం తరువాత కాంగ్రెస్ పార్టీ తమిళనాడు క్యాబినెట్‌లో చేరుతోంది. ప్రభుత్వంలో చేరుతున్న మా ఎమ్మెల్యేలు ఇద్దరికీ అభినందనలు. తమిళనాడు ప్రజల ఆశలు, ఆకాంక్షలను నెరవేర్చి, లోక్‌సభలో విపక్ష నేత రాహుల్ గాంధీ నిర్దేశిరచిన సంక్షేమ, ప్రజానుకూల ప్రభుత్వ విజన్‌ను సాకారం చేస్తారని ఆశిస్తున్నాం' అని ఆ పోస్టులో కేసీ వేణుగోపాల్ పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ దశాబ్దాలుగా ద్రవిడ పార్టీలకు జూనియర్ భాగస్వామిగా ఉంటూ వచ్చింది. సుదీర్ఘ కాలంగా డీఎంకేతో పొత్తు సాగించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వంలో భాగస్వామ్యం కాకుండా పరోక్షంగా మద్దతు కొనసాగిస్తూ వచ్చింది. ఇటీవల ఎన్నికల అనంతర రాజకీయ పరిణామాల నేపథ్యంలో డీఎంకే పార్టీతో పొత్తుకు ఉద్వాసన చెప్పి విజయ్ టీవీకే ప్రభుత్వం ఏర్పాటు కోసం ఆ పార్టీతో జతకట్టింది.తమిళనాడులోని 234 అసెంబ్లీ స్థానాలకు గాను టీవీకే 118 స్థానాల్లో గెలిచి ఏకైక పెద్ద పార్టీగా నిలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు 10 సీట్లు తగ్గడంతో పొత్తులకు తెరతీసింది. కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం, ఐయూఎంల్, వీసీకేలు విజయ్‌కు మద్దతు ప్రకటించడంతో విజయ్ ముఖ్యమంత్రిగా మే 10న ప్రమాణ స్వీకారం చేశారు. ఆయనతో పాటు మరో తొమ్మిది మంది క్యాబినెట్‌లో చేరారు.

## సిఎం రేవంత్‌ను కలిసిన ట్రైనీ ఐఎఎస్‌లు

హైదరాబాద్,మే20 ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని 2025 బ్యాచ్ ట్రైనీ ఐఏఎస్ అధికారులు కలుసుకున్నారు. ఎంసీఆర్ హెచ్‌ఆర్‌డి బోధి పెవిలియన్‌లో వీరు మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ మావేశంలో సంస్థ వైస్ చైర్మన్ శాంతి కుమారి,కోర్స్ డైరెక్టర్ కందుకూరి ఉషారాణిలు కూడా పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లాలో తీవ్ర విషాదం

దంపతుల పిల్లలు మన్విత్, మనస్వి కాగా.. భార్గవి-శేఖర్ కుమారుడు షార్వింద్. చిన్నారుల మృతితో బాధిత కుటుంబ సభ్యులు, బంధువులు తీవ్ర శోకసంద్రంలో మునిగిపోయారు. మరోవైపు గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

## శంషాబాద్‌లో భారీగా గంజాయి పట్టివేత

హైదరాబాద్,మే20: శంషాబాద్‌లోని రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయంలో హైగ్రేడ్ గంజాయి భారీగా పట్టుపడింది. బ్యాంకాక్ నుంచి హైదరాబాద్‌కు వచ్చిన ఇద్దరు ప్రయాణికుల వద్ద గంజాయిని డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్(డీఆర్ఐ) అధికారులు గుర్తించారు. నిందితులు విమానం దిగిన వెంటనే డీఆర్ఐ అధికారులకు అనుమానాస్పదంగా కనిపించారు. దీంతో వారిని నిలువరించి లగేజీ తనిఖీ చేయగా గంజాయి బయటపడింది. నిందితులు అత్యంత చాకచక్యంగా వాటర్ బాటిల్స్, స్నాక్ టిన్స్, ఫుడ్ బాక్సుల్లో హైగ్రేడ్ గంజాయిని ప్యాక్ చేసి స్మగ్లింగ్‌కు ప్రయత్నించారు. మొత్తం 8.705 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నట్లు డీఆర్ఐ అధికారులు తెలిపారు. అంతర్జాతీయ మార్కెట్‌లో దీని విలువ సుమారు రూ.3.05 కోట్ల వరకు ఉంటుందని అంచనా వేశారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసిన డీఆర్ఐ అధికారులు.. ఇద్దరు నిందితులను ఎన్‌డీపీఎస్ చట్టం కింద అరెస్ట్ చేశారు. ఈ స్మగ్లింగ్ వెనుక ఉన్న డ్రగ్స్ నెట్‌వర్క్, ఇతర సంబంధాలపైనా మరింత లోతుగా దర్యాప్తు కొనసాగిస్తున్నట్లు వెల్లడించారు. శంషాబాద్ విమానాశ్రయంలో ఇటీవల గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదార్థాలు, బంగారం వంటి విలువైన వస్తువులు తరలిస్తూ స్మగ్లర్లు భారీగా పట్టుబడుతున్నారు.

# జిల్లాలకు కూడా ఐటి విస్తరణ

➢ మొదటి పేజి తరువాయి

కంపెనీలకు ఇన్సెంటివ్స్ ఇవ్వాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయించారు. హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో కొత్త డేటా సెంటర్ల ఏర్పాటుకు అనువైన ప్రదేశాలను పరిశీలించాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఫ్యూచర్ సిటీ అభివృద్ధిపై కూడా సీఎం ప్రత్యేకంగా సమీక్ష నిర్వహించారు. ఫ్యూచర్ సిటీలో నెట్-జీరో విధానాలు అమలు చేయాలని, ప్రపంచ స్థాయి ఏఐ సదుపాయాలతో 'ఏఐ సిటీ'ని అభివృద్ధి చేయాలని సూచించారు. ఐటీ , డిజిటల్ ఇన్‌ఫ్రాస్టక్చర్‌లో సరికొత్త ఎత్తుకు తీసుకెళ్లేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పీడ్ పెంచారు. ఎంసీఆర్ హెచ్ ఆర్ డీ లో జరిగిన పరిశ్రమలు, ఐటీ శాఖల రివ్యూ మీటింగ్‌లో రాష్ట్రంలో డిజిటల్ నెట్‌వర్క్, ఐటీ రంగాన్ని ద్వితీయ శ్రేణి నగరాలకు విస్తరించడంపై సీఎం కీలక నిర్ణయాలు తీసుకున్నారు. భవిష్యత్తు అవసరాలను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రంలో ఏకంగా 1500 ఎకరాల భారీ విస్తీర్ణంలో ఒక సరికొత్త 'డేటా సిటీ'ని ఏర్పాటు చేయబోతున్నట్లు సీఎం ప్రకటన చేశారు. ఈ ప్రతిష్టాత్మక డేటా సిటీ నిర్వహణకు భారీగా నీటి అవసరాలు ఉంటాయని, అందుకోసం ప్యూర్ వాటర్ కాకుండా ఎస్ టీ పీ ల ద్వారా రీసైకిల్ చేసిన నీటిని వినియోగించేలా ఎ÷-లాన్ చేయాలని అధికారులకు సీఎం సూచనలు ఇచ్చారు. అలాగే గ్లోబల్ క్యాపబిలిటీ సెంటర్స్, పెద్ద పెద్ద డేటా సెంటర్ల ఏర్పాటు కోసం కరీంనగర్, వరంగల్, విజయవాడ రోడ్ల సమీపంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూములను వెంటనే గుర్తించాలని ఆదేశించారు. కేవలం హైదరాబాద్‌లోనే కాకుండా ద్వితీయ శ్రేణి నగరాలలో కూడా ఈ జీసీసీల ఏర్పాటుపై ప్రత్యేకంగా ఫోకస్ పెట్టేలా సరికొత్త ఐటీ అండ్ ఇండస్ట్రియల్ పాలసీని తీసుకురావాలన్నారు. రాష్ట్రంలో ప్రతిష్టాత్మకంగా రాబోయే బుల్లెట్ ట్రైన్ ప్రాజెక్ట్ కోసం భూ సేకరణ పనులను తక్షణమే ప్రారంభించాలని సీఎం అధికారులను ఆదేశించారు. వీటితో పాటు రాష్ట్ర ప్రభుత్వ డిజిటల్ నెట్‌వర్క్ ప్రాజెక్ట్ అయిన టీ-ఫైబర్ పై సీఎం రేవంత్ రెడ్డి డెడ్‌లైన్ విధించారు. రాబోయే మూడు నెలల్లోగా రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు తప్పనిసరిగా నెట్‌వర్క్‌కు కనెక్ట్ కావాల్సిందేనని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన హెల్త్ క్లస్టర్ ను కూడా మన ఫ్యూచర్ సిటీకే వచ్చేలా చూడాలని, అవసరమైతే దీని కోసం తాను స్వయంగా ప్రధాని మోడీని కలిసి రిక్వెస్ట్ చేస్తానని సీఎం అధికారులతో పేర్కొన్నారు. అలాగే హెల్త్ సిటీ పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. హెల్త్ సిటీ ప్రాజెక్టుకు కేంద్రప్రభుత్వ సహకారం

కోసం చర్చలు జరపాలని సీఎం సూచించారు. కంపెనీలు భూమిపూజలకు సిద్ధంగా ఉండేలా అవసరమైన ఏర్పాట్లు చేయాలని తెలిపారు. యువతకు నైపుణ్యాభివృద్ధి కల్పించే దిశగా యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీతో కంపెనీలు ఎంఓయూలు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు. భారీ పెట్టుబడులను ఆకర్షించేందుకు 'ఇన్వెస్ట్ తెలంగాణ' పేరుతో ప్రత్యేక ఏజెన్సీ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. పెట్టుబడిదారులకు ఒకే వేదికపై అన్ని అనుమతులు అందించే విధానాన్ని తీసుకురావాలని సీఎం ఆదేశించారు. ఇతర రాష్ట్రాల్లో అమలవుతున్న ఉత్తమ పారిశ్రామిక విధానాలను అధ్యయనం చేసి తెలంగాణలో అమలు చేయాలని అధికారులకు సూచించారు. అలాగే వచ్చే మూడు నెలల్లో అన్ని ప్రభుత్వ కార్యాలయాలకు టీ-ఫైబర్ కనెక్టివిటీ కల్పించాలని ఆదేశించారు. టీ-ఫైబర్ ప్రాజెక్టుకు ఇప్పటికే రూ.54 కోట్లు విడుదలైనట్లు అధికారులు వెల్లడించారు.

# గ్యాసిఫికేషన్ ప్రాజెక్టులపై సింగరేణి ఆసక్తి

న్యూఢిల్లీ,మే 20 బొగ్గు గ్యాసిఫికేషన్ ద్వారా బొగ్గు వనరులకు అదనపు విలువ కల్పించడంతో పాటు, ఇంధన భద్రత, పారిశ్రామిక వినియోగాలు, ఉపాధి అవకాశాలు మరింత పెరుగుతాయని డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. ఇందుకు అవసరమైన సాంకేతిక మార్గదర్శకత్వం, విధానపరమైన సహకారం, కేంద్ర పథకాల అనుసంధానంలో బొగ్గు మంత్రిత్వ శాఖ సహకారం అందించాలని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డిని ఆయన కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క బుధవారం న్యూఢిల్లీలో కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డితో సమావేశమయ్యారు . ఈ సమావేశంలో సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ భవిష్యత్ ప్రణాళికలు, బొగ్గు గ్యాసిఫికేషన్ అవకాశాలు, కొత్త బొగ్గు బ్లాకుల కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ మైనింగ్ లీజ్ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి మాట్లాడుతూ, బొగ్గును కేవలం సంప్రదాయ విద్యుత్ ఉత్పత్తికే పరిమితం చేయకుండా, భవిష్యత్ పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా విలువ ఆధారితంగా వినియోగించాల్సిన అవసరం ఉందని తెలిపారు.

దేశవ్యాప్తంగా బొగ్గు గ్యాసిఫికేషన్‌కు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తున్న నేపథ్యంలో, సింగరేణి కూడా ఆ దిశగా ముందడుగు వేయడానికి సిద్ధంగా ఉందని కేంద్ర మంత్రికి వివరించారు. కోల్ ఇండియా చేపడుతున్న గ్యాసిఫికేషన్ కార్యక్రమాల తరహాలోనే, సింగరేణి కూడా తన బొగ్గు వనరులను ఆధునిక సాంకేతికతతో మరింత సమర్థవంతంగా వినియోగించే అవకాశాలను పరిశీలిస్తోందని ఉప ముఖ్యమంత్రి తెలిపారు. సింగరేణి దక్షిణ భారతదేశ బొగ్గు సరఫరా, విద్యుత్ రంగ అవసరాల తీర్చడంలో కీలక పాత్ర పోషిస్తున్న సంస్థ అని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకొని సింగరేణికి కొత్త బొగ్గు వనరుల సమీకరణ అత్యవసరమని తెలిపారు. గోదావరి వ్యాలీ కోల్ ఫీల్డ్స్ పరిధిలోని కొయ్యగూడెం బ్లాక్?ఎఎఎ తెలంగాణ విద్యుత్ అవసరాలకు కీలకమని కేంద్ర మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో ఈ బ్లాక్ వేలంలో కేటాయించబడినప్పటికీ నాలుగేళ్లు గడిచినా కార్యకలాపాలు ప్రారంభం కాలేదని తెలిపారు. ఈ నేపథ్యంలో కొయ్యగూడెం బ్లాక్ ఎఎఎను సింగరేణికి కేటాయించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. తాడిచెర్ల కోల్ బ్లాక్ ఎఎ అంశంపైనా సమావేశంలో చర్చ జరిగింది. ఈ బ్లాక్‌కు సంబంధించి సింగరేణి ఇప్పటికే ప్రీ-మైనింగ్ కార్యకలాపాలు, అన్వేషణ పనులు చేపట్టిందని, మైనింగ్ లీజ్ పక్రియను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందని ఉప ముఖ్యమంత్రి వివరించారు. తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ అభివృద్ధి సింగరేణి భవిష్యత్ అవసరాలకు, తెలంగాణ విద్యుత్ భద్రతకు కీలకమని చెప్పారు. తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎకు ఓఓఆఖీ చట్టం, 1957లోని సెక్షన్ 5 కింద ముందస్తు అనుమతి మంజూరు చేసి, మైనింగ్ లీజ్ పక్రియను వేగవంతం చేయాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డిని కోరారు. అంశాలపై కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి సానుకూలంగా స్పందించారు. సింగరేణి బొగ్గు గ్యాసిఫికేషన్ ప్రణాళికలు, కొయ్యగూడెం బ్లాక్ ఎఎఎ కేటాయింపు, తాడిచెర్ల కోల్ బ్లాక్?ఎఎ మైనింగ్ లీజ్ అంశాలపై సంబంధిత కేంద్ర, రాష్ట్ర అధికారులు, సింగరేణి ప్రతినిధులతో త్వరలో సంయుక్త సమావేశం ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి సందీప్ కుమార్ సుల్తానియా, ప్రణాళిక శాఖ కార్యదర్శి డా. గౌరవ్ ఉప్పల్, సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ సీఎండీ డా. జ్యోతి బుద్ధ ప్రకాష్, డైరెక్టర్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేషన్ గౌతమ్ పొట్రు, డైరెక్టర్ ప్రాజెక్ట్స్ శ్రీ కె. వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# బైక్ లను దొంగలిస్తున్న దొంగ అరెస్ట్

- 4 మోటార్ సైకిళ్లు స్వాధీనం.
- మందమర్రి సి.ఐ పర్స రమేష్ వెల్లడి.

మంచిర్యాల జిల్లా/?మందమర్రి/ మే 20/ అక్షరం న్యూస్ –:

మందమర్రి పట్టణంలో వరుస ద్విచక్ర వాహనాల దొంగతనాలకు పాల్పడుతున్న నేరస్థుడిని బుధవారం అరెస్ట్ చేసినట్లు మందమర్రి సిఐ పర్స రమేష్ తెలిపారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శాంతినగర్‌కు చెందిన గటాడి లక్ష్మీనారాయణ (48) ఒక పెట్రోల్ పంపులో వర్కర్‌గా పనిచేస్తున్నాడు. ఈ క్రమంలోనే సులభంగా డబ్బు సంపాదించాలనే దురాశతో దొంగతనాల బాట పట్టాడు. పెట్రోల్ బంకుకు వచ్చే వాహనాలను గమనిస్తూ, పట్టణంలో ఎక్కడైనా ఒంటరిగా, తాళం వేయకుండా లేదా నిర్లక్ష్యంగా పార్క్ చేసి ఉన్న బైక్‌లను లక్ష్యంగా చేసుకునేవాడు. ఎవరూ లేని సమయం చూసి మాస్టర్ కీ లేదా ఇతర పద్ధతుల్లో లాక్ తీసి బైకులను దొంగిలించి పరారయ్యేవాడన్నారు.

### వాహన తనిఖీల్లో దొరికిన నిందితుడు

గత కొంతకాలంగా మందమర్రి పోలీస్ స్టేషన్ పరిధిలో వరుసగా బైకులు మాయమవుతుండటంతో బాధితుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసులు నమోదు చేశామన్నారు. ఉన్నతాధికారుల ఆదేశాలతో స్థానిక పోలీసులు ప్రత్యేక నిఘా పెట్టామని బుధవారం నమ్మదగిన సమాచారం రావడంతో పట్టణంలో ముమ్మర తనిఖీలు చేపట్టామన్నారు. ఈ క్రమంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న లక్ష్మీనారాయణను అదుపులోకి తీసుకుని తమదైన శైలిలో విచారించగా అసలు దొంగతనాలు వెలుగులోకి వచ్చాయన్నారు.



మందమర్రి పరిధిలో తానే ఈ దొంగతనాలకు పాల్పడినట్లు నిందితుడు ఒప్పుకున్నాడని, అతనిచ్చిన సమాచారం మేరకు పోలీసులు నాలుగు వేర్వేరు కేసులకు (సిఆర్.చీశీ: 99, 100, 110, 112 / 2026) సంబంధించిన 4 బైకులను రికవరీ చేశామన్నారు. వరుస దొంగతనాల కేసులను సకాలంలో ఛేదించి, నిందితుడిని చాకచక్యంగా పట్టుకున్న మందమర్రి ఎస్.ఐ గోపతి నరేష్ ను, సిబ్బంది రాకేష్, మహేష్, చైతన్య లను ప్రత్యేకంగా ఆయన అభినందించారు. నిందితుడిని కోర్టులో హాజరుపరిచి రిమాండ్‌కు తరలించినట్లు పోలీసులు పేర్కొన్నారు. వాహనదారులు తమ ద్విచక్ర వాహనాలను ఎక్కడపడితే అక్కడ కాకుండా సురక్షితమైన ప్రదేశాలలో లేదా సీసీ కెమెరాల నిఘా ఉన్న చోట పార్క్ చేయాలన్నారు. కేవలం హ్యాండిల్ లాక్ మాత్రమే కాకుండా, విధిగా అదనపు లాకులు (డబుల్ లాక్) వేసుకోవడం ద్వారా ఇలాంటి దొంగతనాలను అరికట్టవచ్చు" అని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

## గోదావరిఖనిలో అర్జీ-1 తోటమాలి కాంట్రాక్టు కార్మికుల ధర్నా

- రెగ్యులర్‌గా పని కల్పించాలని డిమాండ్



జ్యోతి నగర్ ఎన్టిపిసి, మే 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్:

అర్జీ–1 తోటమాలి కాంట్రాక్టు కార్మికులకు రెగ్యులర్‌గా పని కల్పించాలని డిమాండ్ చేస్తూ సింగరేణి కాలరీస్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో బుధవారం ఆర్జీ–1 జీఎం కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. అనంతరం డీజీఎం ఫారెస్ట్ భానోత్ కర్ణకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ వెంకన్న మాట్లాడుతూ, సింగరేణి యాజమాన్యం మరియు అధికారుల మధ్య సమన్వయం లోపం కారణంగా టెండర్ ప్రక్రియలో స్పష్టత లేకపోవడంతో కొంతమంది కాంట్రాక్టర్లు కోర్టును ఆశ్రయించారని తెలిపారు. దీంతో టెండర్ ప్రక్రియ నిలిచిపోయి, కోర్టు తీర్పు వచ్చే వరకు కార్మికులకు పూర్తి స్థాయిలో ఉపాధి లేకుండా పోయిందన్నారు. అధికారులు రోజు విడిచి రోజు డ్యూటీలకు అనుమతిస్తూ కార్మికులను అనిశ్చితిలోకి నెట్టారని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో తోటమాలి కాంట్రాక్టు కార్మికులకు నిరంతర ఉపాధి కల్పించాలని డిమాండ్ చేస్తూ ధర్నా చేపట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బి అశోక్, ఐఎఫ్టీయూ జిల్లా అధ్యక్షులు ఈ నరేష్, రాష్ట్ర నాయకులు ఐ రాజేశం, డి బుచ్చమ్మ, ఎం దుర్గయ్య, ఐలయ్య, మల్లికార్జున్, శంకర్, కవిత, మంజుల, రాజేశ్వరి, లక్ష్మి, ఆర్ లక్ష్మి, స్వరూప, పి వినోద, రమ తదితరులు పాల్గొన్నారు

## భవన నిర్మాణ కార్మికులకు నెలకు రూ.9 వేల పెన్షన్ ఇవ్వాలి: టి యు సి ఐ




పెద్దపెల్లి జిల్లా గోదావరిఖనిలోని ఓల్డ్ అశోక టాకీస్ లేబర్ అడ్డా వద్ద బుధవారం టి యు సి ఐ అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం ఆధ్వర్యంలో గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులకు కరపత్రాలు పంచి గోడపత్రికను విడుదల చేశారు. ఈసంపల్లి రాజేందర్, ఆడెపు శంకర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ప్రయోజనాలు పూర్తిస్థాయిలో అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అనేక మంది కార్మికులకు బిఓసి కార్డులు లేకపోవడం, కార్డులు ఉన్నవారు రెన్యువల్ చేయించుకోలేకపోవడం, క్లెయిమ్స్ సక్రమంగా అందకపోవడం వల్ల తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఎండ, వాన, చలిని లెక్కచేయకుండా కష్టపడి పనిచేసే నిర్మాణ కార్మికులకు 60 ఏళ్లు దాటిన తర్వాత జీవన భద్రత లేకుండా పోతుందని పేర్కొన్నారు. 60 ఏళ్లు పైబడిన ప్రతి భవన నిర్మాణ కార్మికుడికి నెలకు కనీసం రూ.9 వేల పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే డెలివరీ, మ్యారేజ్ గిఫ్ట్, సహజ మరణం వంటి సంక్షేమ పథకాల పరిహారాలను పెంచాలని కోరారు. డిమాండ్ల సాధన కోసం ఈనెల 25న హైదరాబాద్‌లో నిర్వహించే ధర్నాకు జిల్లాలోని నిర్మాణ కార్మికులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో తోకల రమేష్, ఇనగాల రాజేశ్వర్, కలువల రాజమల్లు, యాదగిరి, రాజయ్య, నాని, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

## నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడడమే సుందరయ్యకు నిజమైన నివాళి



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

పుచలపల్లి సుందరయ్య 41 వ వర్ధంతి సభ బుధవారం ఎన్టీపీసీ సిఐటియు ఆఫీసు లో దండ రాఘవరెడ్డి అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా హాజరైన సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎరవెల్లి ముత్యం రావు ముందుగా సుందరయ్య, చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్ళు అర్పించడం జరిగింది. సుందరయ్య బాల్యం నుండి చని పోయేవరకు, నిరంతరం ప్రజా సమస్యల పరిస్కారం కోసం పోరాడిన వ్యక్తి. స్వాతంత్రద్యం లో చురుకుగా పాల్గొన్నాడు. తెలంగాణ రైతాంగా సాయుదా పోరాట నికి నాయకత్వం వహించారు. స్వాతంత్రనంతరం పార్లమెంట్ లో కమ్యూనిస్ట్ పార్టీ ప్రతి పక్ష నాయకుడుగా పనిచేసాడు. పార్లమెంట్ కు సైకిల్ పై వెళ్ళి ఆదర్శ కమ్యూనిస్ట్ గా పేరొందినాడు. తన స్వగ్రామం నుండే దోపిడీ, అంటరాని తనానికి వ్యతిరేకంగా, పోరాడాడు, ప్రజలే తన పిల్లలని భావించి పిల్లలు కలగకుండ కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేయించు కున్నారు. దోపిడీ రాజ్యాన్ని కూలదోసి, కార్మికుల రాజ్యం స్థాపించడమే లక్షంగా పనిచేసారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం పొదుపు పేరుతో ప్రజల నోళ్లు కుట్టేస్తున్నారు. అమెరికా సామ్రాజ్య వాద యాద్దోన్మాద చర్యలను, నిలుపుదల చేసి దేశంలో ధరలు పెరగకుండ నియంత్రించాలని డిమాండ్ చేసారు. పాలకులు అనుసరిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలు చేతన్య యుతంగా పోరాడడమే మనము సుందరయ్య గారికిచ్చే నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం. రామాచారి, గీట్ల లక్ష్మారెడ్డి, దండ రాఘవ రెడ్డి, పి నాగలక్ష్మి, తోట రవీందర్, కె. రాజయ్య, ఎం కనకయ్య, విజయ్,అక్క పాక శంకర్ లక్ష్మన్,ఉప్పులేటి సరళ, అమృత, రాధ, పద్మ, కార్తీక్ పాల్గొన్నారు.

## ఆర్ఎఫ్‌సీఎల్‌లో శ్రమ దోపిడీ, అక్రమ టెండర్ల స్కామ్ బహిర్గతం చేస్తాం

- **తప్పుడు సమాచారం ఇచ్చిన అధికారులపై చర్యలు తీసుకునే వరకు తగ్గేది లేదు : మహేందర్ గౌడ్**

జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్,

ఆర్ఎఫ్‌సీఎల్ యూరియా తయారు చేసే ఎరువుల కర్మాగారంలో కార్మికుల శ్రమ దోపిడీతో పాటు భారీ స్థాయిలో అక్రమాలు జరుగుతున్నాయని ఎన్‌హెచ్‌ఆర్‌సీ నేషనల్ హ్యూమన్ రైట్స్ అండ్ జస్టిస్ మూవ్‌మెంట్ పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు మహేందర్ గౌడ్ ఆరోపించారు. కంపెనీ ప్రారంభమైన నాటి నుంచి ఉద్యోగాల పేరిట నిరుపేదలను నమ్మించి మోసం చేస్తున్నారని, ప్రస్తుతం సరిపడా కార్మికులు లేకపోయినా తక్కువ మంది కార్మికులతోనే అధిక పనిభారం మోపుతున్నారని పేర్కొన్నారు. కార్మికుల సమస్యలపై మేనేజ్‌మెంట్ ఎలాంటి స్పందన చూపడం లేదని విమర్శించారు. కంపెనీలోని డ్రమ్ములు, స్క్రాప్, పాత మెటీరియల్, ఎలక్ట్రానిక్ మోటార్లు, గ్యాస్ కట్టర్స్, కంట్రోల్ వాల్వ్, పైపులు, కేబుల్స్, నట్‌బోల్ట్స్ వంటి వస్తువులను



ఎలాంటి అధికారిక టెండర్లు పిలవకుండా అక్రమ టెండర్ల ద్వారా ఎగుమతి చేస్తున్నారని, ఈ వ్యవహారంలో అన్ని విభాగాల అధికారుల సహకారం ఉందని ఆరోపించారు. వీటికి సంబంధించిన ఎలాంటి టెండర్ వివరాలు ఆన్‌లైన్‌లో అందుబాటులో లేకపోవడం అనుమానాలకు తావిస్తోందన్నారు. స్టోర్స్, పర్చేస్, ఎలక్ట్రికల్, మెకానికల్, ఇన్‌స్ట్రుమెంటేషన్, హెచ్‌ఆర్, సివిల్, సేఫ్టీ అండ్ ఫైర్, ఫైనాన్స్ విభాగాల అండదండలతో ఈ భారీ స్కామ్ కొనసాగుతోందని పేర్కొన్నారు. గత మూడు సంవత్సరాలుగా ఆర్‌టీఐ ద్వారా సమాచారం కోరుతున్నప్పటికీ సంబంధిత అధికారులు కావాలనే తప్పుడు సమాచారం ఇస్తూ అసలు విషయాలను దాటవేస్తున్నారని, అక్రమాలను కప్పిపుచ్చేందుకే ఇలా చేస్తున్నారని ఆరోపించారు. అయితే ప్రతి అంశానికి సంబంధించిన పూర్తి ఆధారాలు తన వద్ద ఉన్నాయని స్పష్టం చేశారు. ఈ అక్రమాలపై అన్ని ఆధారాలను సేకరించి త్వరలోనే ఢిల్లీ విజిలెన్స్ విభాగానికి ఫిర్యాదు చేసి పూర్తి స్థాయి విచారణ జరిపిస్తామని, ఆర్ఎఫ్‌సీఎల్‌లో జరుగుతున్న అవినీతిని బహిర్గతం చేస్తామని తెలిపారు. తప్పుడు సమాచారం ఇచ్చి నిజాలను దాచిపెట్టిన అధికారులపై కఠిన చర్యలు తీసుకునే వరకు వెనక్కి తగ్గేది లేదని, చివరి వరకు పోరాడి బాధ్యులపై చట్టపరమైన చర్యలు తీసుకునేలా చేస్తానని మహేందర్ గౌడ్ పత్రికా ప్రకటనలో హెచ్చరించారు.

## పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరల పెరుగుదల పై సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తో నిరసన..

- **పెంచిన పెట్రోల్ డీజిల్ ధరలను వెంటనే తగ్గించాలి. ఈ నరేష్ సిపిఐ (ఎం ఎల్) న్యూ డెమోక్రసీ జిల్లా నాయకులు**




జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 20 పెద్దపల్లి జిల్లా అక్షర న్యూస్

మోడీ ప్రభుత్వం పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచడాన్నీ నిరసిస్తూ బుధవారం గోదావరిఖని పైలాన్ చౌరస్తా వద్ద సి పి ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్లే కార్డ్స్ తో నిరసన చేపట్టారు. ఈ నిరసన కార్యక్రమంలో లిసిపిఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ. జిల్లా నాయకులు ఈ నరేష్.లి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఐదు రాష్ట్రాల ఎన్నికల సమయంలో పెట్రోల్, డీజిల్ రేట్లు పెంచబోమన్న ప్రభుత్వం ఎందుకు విరుద్ధంగా ఐదు రోజుల్లోనే రెండు సార్లు పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెంచడం వలన ప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ విధానాల కారణంగా పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు పెరగడం వలన నిత్యావసర వస్తువులు ధరలు అమాంతం పెరిగిపోతూ సామాన్య ప్రజలపై మోయలేని భారం పడుతుందని పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను వెంటనే తగ్గించాలని కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమాలు చేస్తారని ఎందుకు కేంద్ర ప్రభుత్వాన్ని బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ఈ నిరసన కార్యక్రమంలో ఐ ఎఫ్ టీ యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఏ వెంకన్న,సి పి ఐ (ఎం ఎల్) న్యూడెమోక్రసీ. జిల్లా నాయకులు బి అశోక్, జీ మల్లేశం, ఐ రాజేశం, పి ఓ డబ్ల్యు నాయకురాలు డి బుచ్చమ్మ, ప్రజా సంఘాల లింగయ్య, దుర్గయ్య, ఐలయ్య, మల్లికార్జున్, ప్రేమ్ కుమార్, కవిత, ఆర్ లక్ష్మి, పి సుగుణ, ఎం రమ, వినోద, మంజుల. లతోపాటు 50 మంది పార్టీ ప్రజాసంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## రామగుండంలో పోలీసుల ఆకస్మిక తనిఖీలు

- **డాగ్ స్క్వాడ్‌తో కలిసి ప్రత్యేక చెకింగ్ నిర్వహించిన పోలీసులు**



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం పట్టణంలో శాంతిభద్రతల పరిరక్షణ,నేరాల నియంత్రణలో భాగంగా బుధవారం రామగుండం సీఐ కృష్ణ ఆధ్వర్యంలో స్థానిక పోలీస్ స్టేషన్ సిబ్బంది,డాగ్ స్క్వాడ్ బృందం కలిసి ప్రత్యేక ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలు రామగుండం మజీద్ టర్నింగ్ ప్రాంతం, స్మోకింగ్ జోన్లు,పాన్ షాపులు, ప్రజలు ఎక్కువగా గుమిగూడే ప్రాంతాల్లో చేపట్టారు. అనుమానాస్పదంగా తిరుగుతున్న వ్యక్తులను పరిశీలించడంతో పాటు అక్కడి పరిస్థితులను పోలీసులు తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా పోలీసులు స్థానిక ప్రజలతో మాట్లాడి ఈ చెకింగ్ నిర్వహించడానికి గల కారణాలను వివరించారు. ప్రజల భద్రత కోసం, నేరాలను ముందుగానే అరికట్టేందుకు ఇలాంటి తనిఖీలు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపించినా,ఏవైనా అసాంఘిక కార్యకలాపాలు గమనించినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని, శాంతిభద్రతల పరిరక్షణలో ప్రజలు పోలీసులకు సహకరించాలని కోరారు. రామగుండం ప్రాంతంలో ప్రజలు ప్రశాంతంగా జీవించేందుకు, నేరాలకు అవకాశం లేకుండా చేయడమే ఈ ప్రత్యేక తనిఖీల ప్రధాన ఉద్దేశ్యమని సీఐ తెలిపారు. ఈ కార్యక్రమంలో అంతర్గాం ఎస్సై వెంకట్,నార్కోటిక్ టీం,డాగ్ స్క్వాడ్ సిబ్బంది మరియు స్థానిక సిబ్బంది పాల్గొన్నారు.



## ఎన్టిపిసి దీప్తి మహిళా సమితి ఆధ్వర్యంలో స్వచ్ఛతా కార్యక్రమం



జ్యోతి నగర్ ఎన్టిపిసి, మే 20:

పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్ పరిశుభ్రత మరియు సమాజ సంక్షేమంపై తమ నిబద్ధతను చాటుతూ దీప్తి మహిళా సమితి (డీఎంఎస్), రామగుండం టౌన్‌షిప్‌లో స్వచ్ఛతా కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించింది. పరిశుభ్రమైన వాతావరణం కోసం ప్రతి ఒక్కరూ సామూహిక బాధ్యతతో ముందుకు రావాలనే సందేశాన్ని ఈ కార్యక్రమం ద్వారా సమితి సభ్యులు అందించారు.ఈ స్వచ్ఛతా కార్యక్రమాన్ని బుధవారం దీప్తి మహిళా సమితి అధ్యక్షురాలు శ్రీమతి రాఖీ సామంత ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పరిశుభ్రతను కేవలం ఒకరోజు కార్యక్రమంగా కాకుండా ప్రతిరోజూ పాటించాల్సిన అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. స్వచ్ఛ భారత్ లక్ష్య సాధనలో మహిళల పాత్ర ఎంతో కీలకమని ఆమె పేర్కొన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న దీప్తి మహిళా సమితి సభ్యులు టౌన్‌షిప్‌లోని ముఖ్య ప్రాంతాల్లో శుభ్రతా కార్యక్రమాలు చేపట్టి, చెత్తను సరైన విధంగా పారవేయడం, వ్యక్తిగత పరిశుభ్రత పాటించడం వంటి అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.సభ్యులంతా ఉత్సాహంగా పాల్గొని జట్టుగా పనిచేయడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. పరిశుభ్రమైన మరియు స్థిరమైన టౌన్‌షిప్ నిర్మాణానికి ఎన్టీపీసీ రామగుండం కట్టుబాటును ఇలాంటి కార్యక్రమాలు మరింత బలోపేతం చేస్తున్నాయని నిర్వాహకులు తెలిపారు.

## ఆన్‌లైన్ నకిలీ మందులతో ప్రాణాలకే ముప్పు అధ్యక్షుడు :-రవీంద్ర చారి

మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మే21

(అక్షరం న్యూస్ ) మహబూబాబాద్ జిల్లా కొత్తగూడ మండలంకార్పొరేట్ శక్తులు, ఆన్‌లైన్ కంపెనీలు మెడికల్ మాఫియా.గా మారి, డిస్కౌంట్ల పేరుతో నకిలీ మందులను అంటగడుతూ ప్రజల ప్రాణాలతో ఆడుకుంటున్నాయి" అని కొత్తగూడ మండల మెడికల్ అసోసియేషన్ అధ్యక్షులు కట్టుకోజు రవీంద్ర చారి ఆవేదన వ్యక్తం చేశారు. దేశవ్యాప్త బంద్‌లో భాగంగా బుధవారం మండలంలో మెడికల్ షాపులను స్వచ్ఛందంగా మూసివేశారు.?ఈ సందర్భంగా రవీంద్ర చారి మాట్లాడుతూ... నాడు కరోనా మహమ్మారి సమయంలో ప్రాణాలకు తెగించి, ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉంటూ ఎంతో మంది ప్రాణాలు కాపాడింది మీ స్థానిక మెడికల్ షాపు వాళ్లే. అర్ధరాత్రి వేళ ప్రాణం మీదికి వస్తే కనురెప్ప వేయకుండా మందులిచ్చి ఆదుకునేది మేమే. దయచేసి ఆన్‌లైన్ జోలికి వెళ్ళకండి, అక్కడ మందులు తెచ్చుకోకండి. ఆ నకిలీ మందులతో మీ ఆరోగ్యాలు పాడుచేసుకోవద్దు. ఆన్‌లైన్ మాయ వల్ల స్థానిక వ్యాపారులు వీధిన పడే పరిస్థితి వస్తోంది. వేలాది కుటుంబాలను రోడ్డున పడేయకుండా స్థానిక వ్యాపారులను కాపాడుకోండి" అని కన్నీటి పర్యంతమయ్యారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి వెంకట్ నారాయణ చారి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## దివ్యాంగులకు త్రి చక్ర వాహనాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ దివ్యాంగుల సహకార సంస్థ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన ఉచిత మోటరైజ్డ్ ట్రై సైకిళ్ల పంపిణీ కార్యక్రమంలో రామగుండం శాసన సభ్యులు మక్కాన్సింగ్ 20 మంది లబ్ధిదారులకు వాహనాలను అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దివ్యాంగులు సమాజంలో ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం పలు సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందన్నారు. ఉచిత వాహనాల పంపిణీ ద్వారా దివ్యాంగులకు ఉపాధి అవకాశాలు మెరుగుపడి, వారి స్వావలంబనకు ఇది ఎంతో ఉపయోగపడుతుందన్నారు.ప్రతి కుటుంబం ఆర్థికంగా బలోపేతం కావాలన్న లక్ష్యంతో ప్రభుత్వం సంక్షేమంతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను కూడా సమన్వయంతో ముందుకు తీసుకెళ్తోందని తెలిపారు. దివ్యాంగుల అవసరాలను గుర్తించి వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించే దిశగా నిరంతరం కృషి కొనసాగుతుందని పేర్కొన్నారు.వాహనాలు అందుకున్న లబ్ధిదారులు ఎమ్మెల్యేకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మేయర్ మహంకాళి స్వామి, డిప్యూటీ మేయర్ పాత పెల్లి ఎల్లయ్య, బొంతల రాజేష్ పాల్గొన కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు మరియు ఇతరులు పాల్గొన్నారు.



## రామగుండం నియోజకవర్గం సమగ్ర అభివృద్ధికి అధికారులతో ఎమ్మెల్యే సమీక్ష



జ్యోతి నగర్ ఎన్టిపిసి మే 20 పెద్దపల్లి జిల్లా అక్షరం న్యూస్

రామగుండం నియోజకవర్గం సమగ్ర అభివృద్ధి, ప్రజా సమస్యల పరిష్కారం మరియు మౌలిక వసతుల మెరుగుదల లక్ష్యంగా రామగుండం నియోజకవర్గం శాసనసభ్యులు ఎం ఎస్ రాజ్ ఠాకూర్ సింగరేణి, మున్సిపల్, పంచాయతీ రాజ్ మరియు ఇతర ఉన్నత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో నియోజకవర్గ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనులు, తాగునీటి సరఫరా, రోడ్ల నిర్మాణం, పారిశుధ్యం, డ్రైనేజీ వ్యవస్థ, విద్యుత్ మరియు ప్రజలకు అవసరమైన ప్రాథమిక సౌకర్యాలపై అధికారులతో విస్తృతంగా చర్చించారు.ప్రజలకు ఇబ్బందులు కలగకుండా సమస్యలను వేగంగా పరిష్కరించాలని, అభివృద్ధి పనుల్లో నాణ్యతతో పాటు పారదర్శకత ఉండాలని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ గారు అధికారులను ఆదేశించారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని, ప్రతి శాఖ సమన్వయంతో పనిచేసి రామగుండం నియోజకవర్గాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని సూచించారు.

## మీడియా అండ్ కమ్యూనికేషన్ కన్వీనర్‌గా చిప్పకుర్తి శశిధర్



మంచిర్యాల జిల్లా /మందమర్రి/ మే 20/ అక్షరం న్యూస్ -:

కాంగ్రెస్ పార్టీ మీడియా అండ్ కమ్యూనికేషన్ కన్వీనర్‌గా మందమర్రి పట్టణానికి చెందిన చిప్పకుర్తి శశిధర్ ను నియమిస్తున్నట్లు డిసిసి ప్రెసిడెంట్ పిన్నింటి రఘునాథరెడ్డి ప్రకటిస్తూ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా చిప్పకుర్తి శశిధర్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి బాధ్యత అప్పగించిన రాష్ట్ర మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి , ఎంపీ గడ్డం వంశీకృష్ణ , మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పిన్నింటి రఘునాథ్ రెడ్డి, మందమర్రి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంద తిరుమల్ రెడ్డి లకు కృతజ్ఞతలు తెలిపారు. రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం పనిచేస్తానన్నారు. అలాగే ప్రతిపక్ష పార్టీల తప్పుడు ఆరోపణలను ప్రజల ముందుంచి ఎండగడుతూ, పార్టీ నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ముందుకు సాగుతానని తెలిపారు.

## కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ప్రవేశాలకు దరఖాస్తుల స్వీకరణ..


హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/మే 20అక్షరం న్యూస్-:




హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో 2026--27 విద్యా సంవత్సరానికి సంబంధించి 6వ తరగతి నుంచి ఇంటర్మీడియట్ వరకు ప్రవేశాల కోసం దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు స్పెషల్ ఆఫీసర్ పి. జ్యోతి తెలిపారు.ఇంటర్మీడియట్‌లో ఎంపీసీ, బైపీసీ గ్రూపులు అందుబాటులో ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. విద్యార్థినులకు ఉచిత విద్యతో పాటు పాలిటెక్నిక్, ఈఏపీసెట్ ప్రవేశ పరీక్షలకు ప్రత్యేక కోచింగ్ అందించనున్నట్లు తెలిపారు.ప్రతిభ కలిగిన విద్యార్థినులకు ఐఐటీ, నీట్ కోచింగ్ కూడా ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు.

అర్హత కలిగిన బాలికలు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని ఆమె కోరారు.పూర్తి వివరాల కోసం 8247281455, 8317505361 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

## మృతుల కుటుంబాలకు ఎమ్మెల్యే కడియం పరామర్శ..



జనగామ జిల్లా/రఘునాథపల్లి/(అక్షరం న్యూస్) మే 20:

మండలంలోని గిద్దెబండ తండాకు చెందిన మృతుల కుటుంబాలను ఎమ్మెల్యే కడియంశ్రీహరి బుధవారం పరామర్శించారు. గిద్దెబండ తండా గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లకావత్ సీతారాం మృతి చెందగా, ఆయన పార్థివ దేహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరీ పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. అలాగే ఇదే గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుడు ధరావత్ భీమా మృతి చెందగా అతని పార్థివ దేహానికి పూలమాల వేసి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కార్యక్రమంలో జిల్లా గ్రం థాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, సర్పంచ్ కాంతమ్మ, కోళ్ల రవి, గడ్డమీది కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం ఖిల్లాలో ఘనంగా హెరిటేజ్ వాక్ నిర్వహణ...

- జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి
- ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా పర్యాటక ఉత్సవాలు..
- ఖిల్లా చారిత్రక ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పన..
- పర్యాటక అభివృద్ధికి హెరిటేజ్ కార్యక్రమాలు దోహదం చేస్తాయి..
- జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో హెరిటేజ్ వాక్ విజయవంతం..




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 20 (అక్షరం న్యూస్)

ఖమ్మం ఖిల్లాలో హెరిటేజ్ వాక్ కార్యక్రమం ఘనంగా నిర్వహించామని జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి తెలిపారు.జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా బుధవారం ఖమ్మం ఖిల్లాలో నిర్వహించిన హెరిటేజ్ వాక్ కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి పాల్గోన్నారు. జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి తుంబురు సునీల్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మే 18 నుండి మే 23 వరకు రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న పర్యాటక ఉత్సవాల నేపథ్యంలో ఖమ్మం ఖిల్లా నుండి జాఫర్ బావి వరకు హెరిటేజ్ వాక్ నిర్వహించామని తెలిపారు.ఖమ్మం ఖిల్లా మెట్లు వద్ద ప్రారంభమైన ఈ హెరిటేజ్ వాక్ ఖిల్లా పైభాగం వరకు కొనసాగి అనంతరం జాఫర్ బావి వరకు నిర్వహించా మనీ, విజయవంతంగా హెరిటేజ్ వాక్ పూర్తయిందనీ,కార్యక్రమంలో అనేక మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని సహకారం అందించారని తెలిపారు.ఈ కార్యక్రమం ద్వారా ఖమ్మం ఖిల్లా చారిత్రక ప్రాముఖ్యతతో పాటు జిల్లాలోని పర్యాటక అభివృద్ధి అవకాశాలపై విద్యార్థులకు, యువతకు అవగాహన కల్పించామని తెలిపారు.పర్యాటక రంగ అభివృద్ధికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు. జిల్లా పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న పర్యాటక ఉత్సవాలకు ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ నరేష్ నాయక్, టూరిజం శాఖ సిబ్బంది జె. చంద్రశేఖర్ ఆజాద్, హెరిటేజ్ విభాగం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## జర్నలిస్టుల సమస్యలపై జాప్యం తగదు..

- సమస్యలను ఇకనైనా పరిష్కరించండి..
- రాష్ట్ర ప్రభుత్వానికి టీడబ్ల్యూజేఎఫ్ అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్..
- రాష్ట్ర కేబినెట్ లో చర్చించి సానుకూల నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి..




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 20 (అక్షరం న్యూస్)

దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న జర్నలిస్టుల సమస్యలను ఈనెల 23న జరిగే రాష్ట్ర కేబినెట్ సమావేశంలో చర్చించి పరిష్కరించాలని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్షుడు మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గడిచిన రెండేళ్ళలో దాదాపు ముప్పై సార్లు మంత్రివర్గ సమావేశాలు జరిగాయని, కానీ ఇంతవరకు ఏ ఒక్క మంత్రివర్గ సమావేశంలో జర్నలిస్టుల సమస్యలపై చర్చ జరపలేదని అన్నారు. కనీసం రేపు జరగబోయే మంత్రివర్గ సమావేశంలోనైనా జర్నలిస్టు ప్రధాన సమస్యలపై చర్చించి సమస్యలను పరిష్కరించాలని ఆయన ముఖ్యమంత్రిని కోరారు. ప్రభుత్వం ఏర్పడి రెండేళ్ళయినా.. ఇంతవరకు కొత్త అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియ పూర్తికాలేదని, జీవో 252 జారీ చేసిన గత నాలుగు మాసాల్లో మూడు సవరణలు ఆరు అభ్యంతాలు, కోర్టు కేసులతో అక్రెడిటేషన్ కార్డుల ప్రక్రియ నత్తనడకలా సాగుతుందని అన్నారు.జర్నలిస్టుల ఇళ్ళస్థలాల సమస్య పరిష్కారం కాలేదని అన్నారు. హెల్త్ కార్డులు లేక అనేకమంది జర్నలిస్టులు ఆరోగ్య సమస్యలతో ప్రైవేట్, కార్పోరేట్ ఆసుపత్రుల్లో వైద్యం లబించక ప్రాణాలు కోల్పోతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. చిన్న, మధ్య తరహా పత్రికలకు గత రెండేళ్లుగా ప్రభుత్వం జారీచేసిన అడ్వర్టైజ్మెంట్స్ బిల్లులు ఇవ్వలేదని, బిల్లుల బకాయిలు చెల్లించకపోగా, అడ్వర్టైజ్మెంట్స్ ఇవ్వడం కూడా ఆపేసారని ఆయన ధ్వజమెత్తారు. రెండేళ్లుగా బిల్లులు రాక అనేక చిన్న, మధ్య తరహా పత్రికలు ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటున్నాయని, చాలా పత్రికలు మూతపడే పరిస్థితి ఏర్పడిందని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత గత ప్రభుత్వం తొమ్మిదిన్నరేళ్ళు జర్నలిస్టుల జీవితాలతో చెలగాటం ఆడిందని.. చిన్న, మధ్య తరహాపత్రికలను అణిచివేసిందని, ఈ ప్రభుత్వం కూడా అదే పద్దతిలో వ్యవహరిస్తున్నదని మామిడి సోమయ్య విమర్శించారు. జర్నలిస్టుల సంక్షేమానికి కొత్త మీడియా పాలసీ చేస్తామని, అర్హులైన జర్నలిస్టులందరికీ ఇళ్ళస్థలాలిస్తామని, అక్రెడిటేషన్ కార్డులు, ఆరోగ్య భీమా పథకం కార్డులు ఇస్తామని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రెండేళ్లుగా ఏదీ అమలు చేయలేదని అన్నారు. జర్నలిస్టుల పట్ల ప్రభుత్వం వివక్ష చూపకుండా సానుకూలంగా సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు. రాష్ట్ర రాజధానిలో ఎటువంటి వివక్ష, వివాదం లేకుండా, సాంకేతికపరమైన సమస్యలు ఎదురుకాకుండా అర్హులైన జర్నలిస్టులందరికి త్వరితగతిన ఇళ్ళస్థలాలు6 కేటాయించాలని ఆయన కోరారు.

## చేయూత పెన్షన్ లైవ్ నెస్ అథెంటికేషన్‌ను పారదర్శకంగా నిర్వహించాలి...

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- ప్రతి గ్రామంలో ఉపాధి హామీ క్రింద కనీసం 20 పనులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ చేయాలి..
- మెటీరియల్ కాంపోనెంట్ నిధులను వచ్చే 40 రోజుల్లో పూర్తిగా వినియోగించాలి..
- దివ్యాంగుల సదరం కేంద్రాల్లో ఆధునిక సౌకర్యాలు కల్పించాలి..
- పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరేట్ నుండి పాల్గొన్న జిల్లా కలెక్టర్




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 20(అక్షరం న్యూస్)

చేయూత పెన్షనర్ల లైవ్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలనీ జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుంచి పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి దానకిషోర్ ఉపాధి హామీ పనులు, చేయూత ఫించన్ సర్వే, జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలుపై నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఖమ్మం కలెక్టరేట్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజతో కలిసి పాల్గొన్నారు. అనంతరం జిల్లా అధికారులతో కలెక్టర్ దివాకర టిఎస్ సమీక్ష నిర్వహిస్తూ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి ఇచ్చిన సూచనలను క్షేత్ర స్థాయిలో సమర్థవంతంగా అమలు చేయాలని ఆదేశించారు. ఉపాధి హామీ క్రింద కింద వేజ్, మెటీరియల్ కాంపోనెంట్ పనులను వేగవంతం చేసి, ప్రతి గ్రామ పంచాయతీలో కనీసం 20 పనులను గుర్తించి వెంటనే గ్రౌండింగ్ చేయాలని సూచించారు. రోజువారీ కార్మికులసమీకరణ పెంచి, పనులను ఉదయం వేళల్లోనే పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాబోయే 40 రోజుల్లో మెటీరియల్ కాంపోనెంట్ నిధులను పూర్తి స్థాయిలో వినియోగించాలని, వాటర్ హార్వెస్టింగ్ పనుల వివరాలను సంబంధిత పోర్టల్‌లో వెంటనే అప్‌లోడ్ చేయాలని అధికారులను ఆదేశించారు.గ్రామపంచాయతీ భవనాలు, వీఓ భవనాల నిర్మాణాల పురోగతిపై పూర్తి వివరాలతో నివేదికలను ఎంపీడీవోలు అత్యవసరంగా సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ఎన్ని భవనాలు మంజూరయ్యాయి, ఎన్ని పనులు ప్రారంభమయ్యాయి, ఎన్ని పూర్తయ్యాయి, ప్రస్తుతం ఏ దశలో ఉన్నాయనే వివరాలను నివేదికలో పొందుపరచాలని సూచించారు.మండలాల్లో నమోదైన జాబ్‌కార్డు కార్మికుల్లో కనీసం 25 శాతం మందిని వచ్చే 40 రోజుల పాటు క్షేత్రస్థాయిలో పనుల్లో పాల్గొనేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. జూన్ చివరి నాటికి మెటీరియల్ కాంపొనెంట్ క్రింద ఎంత మేర నిధులు బుక్ చేయగలమనే అంశంపై ఈఈలు పూర్తి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేసి వెంటనే అమలు ప్రారంభించాలని ఆదేశించారు. అంగన్‌వాడీ భవనాలు, పాఠశాల ప్రహరీ గోడలు, వీఓ భవనాలు, గ్రామపంచాయతీ భవనాలు వంటి శాశ్వత ఆస్తుల సృష్టిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు ఇసుక కొరత సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చేయూత పెన్షన్ లబ్ధిదారుల లైవ్ నెస్ అథెంటికేషన్ ను పారదర్శకంగా నిర్వహించాలని, నగదు రూపంలో పెన్షన్ పంపిణీపై నిరంతర పర్యవేక్షణ ఉండాలని తెలిపారు. దివ్యాంగుల సదరం కేంద్రాల్లో అవసరమైన సౌండ్ ప్రూఫ్ పరికరాలు, ఆధునిక వైద్య పరికరాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాతీయ కుటుంబ ప్రయోజన పథకం అమలులో అర్హులైన ప్రతి కుటుంబానికి లబ్ధి చేకూరేలా చూడాలని అధికారులను సూచించారు.ఈ సమావేశంలో డిఆర్డిఓ శ్రీరామ్, మున్సిపల్ కమీషనర్లు, ఎంపీడీవోలు, ఏపీఓలు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిసిన వైరా ఎమ్మెల్యే మాలోతూ రాందాస్ నాయక్..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 20 వైరా (అక్షరం న్యూస్)

బుధవారం ఖమ్మం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ ని మర్యాదపూర్వకంగా వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్ కలిసి పలు అభివృద్ధి పనుల కోసం ప్రతిపాదనలు అందజేశారు. వైరా నియోజకవర్గం లోని రైతులకు సంబంధించిన సమస్యలను పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని కోరుతూ ఎమ్మెల్యే కలెక్టర్ తో చర్చించారు. మున్సిపాలిటీ అంశాలను కూడా ఆయన దృష్టికి తీసుకువచ్చారు.ఈ విషయాలను కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైరా మున్సిపల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్, జిల్లా కాంగ్రెస్ అధికార ప్రతినిధి పమ్మి. అశోక్, స్నానాల లక్ష్మీపురం ఉపసర్పంచ్ మల్లు రామకృష్ణ, మూడు సురేష్, చీమలపాడు సర్పంచ్ బాబు సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# చిగురుమామిడిలో "ఇన్‌చార్జ్"ల పాలన ఇంకెన్నాళ్లు....?

- కీలక శాఖల్లో ఖాళీలు..అస్తవ్యస్తంగా మండల పాలన
- రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ సొంత నియోజకవర్గంలోనే దుస్థితి
- రెవెన్యూలో "నాయబ్" లేరు.. రైతుల కష్టాలు తీరేదెన్నడు..?
- ముగ్గురు హెచ్‌ఎంల నిరాకరణతో ఎట్టకేలకు ఎంఈఓ నియామకం




చిగురుమామిడి/మే 20, అక్షరం న్యూస్ రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న హుస్నాబాద్ నియోజకవర్గంలోని చిగురుమామిడి మండలంలో పాలన 'ఇన్‌చార్జ్'ల భుజస్కంధాలపైనే నడుస్తోంది. మండలంలో కీలకమైన శాఖలన్నీ పూర్తిస్థాయి అధికారుల లేమితో కొట్టుమిట్టాడుతు న్నాయి. బాధ్యతలు చేపట్టడానికి సీనియర్ అధికారులు విముఖత చూపుతుండటం, ఉన్న అధికారులు సెలవులపై వెళ్లడంతో సామాన్య ప్రజలకు సేవలు అందక అగచాట్లు పడుతున్నారు.మండల యంత్రాంగంలో అత్యంత కీలకమైన రెవెన్యూ శాఖ ప్రస్తుతం దిక్కులేనిదిగా మారింది. గతంలో ఇక్కడ పనిచేసిన డిప్యూటీ తాసిల్దార్ స్వరూపరాణి పదోన్నతిపై వెళ్లడంతో గత రెండు నెలలుగా ఆ పోస్టు ఖాళీగా ఉంది. కొత్త అధికారి రాకపోవడంతో భూ సంబంధిత సమస్యలు, ధ్రువీకరణ పత్రాల కోసం వచ్చే రైతులు, విద్యార్థులు కార్యాలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. రైతుల ఇబ్బందులు వర్ణనాతీతంగా ఉన్నాయి.?చిగురుమామిడి మండల విద్యాశాఖలో గడిచిన కొన్నేళ్లుగా ఇన్‌చార్జ్ పాలనే కొనసాగుతోంది. మూడు నెలల క్రితం వరకు సుందరగిరి జెడ్పీ పాఠశాల హెచ్‌ఎం పావని ఇన్‌చార్జ్ ఎంఈఓగా ఉండగా, ఆమె వ్యక్తిగత కారణాలతో విదేశాలకు వెళ్లారు.తదుపరి బాధ్యతలు చేపట్టాలని ముల్కనూర్ హెచ్‌ఎం శోభారాణి, రేకొండ హెచ్‌ఎం విజయలక్ష్మి, రామంచ హెచ్‌ఎం దామోదర్‌లను కోరగా వారు సుముఖత వ్యక్తం చేయలేదు. దీంతో సీనియార్టీలో నాలుగో స్థానంలో ఉన్న ఇందుర్తి జెడ్పీ స్కూల్ హెచ్‌ఎం జయప్రద బాధ్యతలు చేపట్టారు.గతంలో యూరియా నిల్వల విషయంలో నిర్లక్ష్యం వహించినందుకు అప్పటి కలెక్టర్ పమేల సత్పతి మండల వ్యవసాయ అధికారి మల్లేశంను సస్పెండ్ చేశారు. అప్పటి నుండి తాటిపల్లి పూర్ణచందర్ ఇన్‌చార్జ్‌గా కొనసాగుతున్నారు. అటు ఐకేపీ ఏపీఎం మండల రజిత సుదీర్ఘ సెలవులో ఉండటంతో గన్నేరువరం ఏపీఎం శ్రీనివాస్ అదనపు బాధ్యతలు మోస్తున్నారు. గ్రామీణ ఉపాధి హామీ పథకంలో ఏపీఓ రాజయ్య బదిలీపై వెళ్లగా,చాలా కాలంగా ఈసీ రాజు కే ఆ బాధ్యతలు అప్పగించారు. మండలం వైద్య అధికారి సందీప్ రెడ్డి ముది మాణిక్యం వైద్య అధికారి ఉండగా, అతనికి మండల ఇన్ చార్జి వైద్యాధికారిగా బాధ్యతలు చేపట్టారు. ఎంపీ ఓ బండా రాజశేఖర్ డిప్యూటేషన్ పై హుజురాబాద్ కి వెళ్ళగా, ఇన్ చార్జి ఎంపీఓగా కిరణ్ కొనసాగుతున్నారు. అంతేకాదు ఎంపీడీవో విజయ్ కుమార్ డిప్యూటేషన్ పై చిగురు మామిడి కి రావడం జరిగింది. ఎంపిడివో కూడా ఇన్ చార్జి అధికారి గానే కొనసాగుతున్నారు.మండలంలోని కీలక శాఖలన్నీ ఇన్‌చార్జ్‌ల చేతిలో ఉండటంతో నిర్ణయాల అమలులో జాప్యం జరుగుతోందని మండల ప్రజలు వాపోతున్నారు. ఇప్పటికైనా మంత్రి పొన్నం ప్రభాకర్ మరియు జిల్లా ఉన్నతాధికారులు స్పందించి, చిగురుమామిడి మండలానికి పూర్తిస్థాయి అధికారులను నియమించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రకృతి పరిరక్షణకు కలం, గళం కదలాలి..

- ది ఎర్త్ సెంటర్‌లో పర్యావరణ రచయితల సమ్మేళనం..
- వాతావరణ మార్పులపై సమాజాన్ని చైతన్యపరచాలని కవులు, కళాకారులకు పిలుపు.
- ప్రకృతిని కాపాడితేనే భవిష్యత్తు సురక్షితం..
- సృజనాత్మకతతో పర్యావరణ చైతన్యం వ్యాప్తి చేయాలని గోరేటి వెంకన్న, జయరాజు, లీలా లక్ష్మారెడ్డి పిలుపు..



కడ్తాల్ మే 20 (అక్షరం న్యూస్ ):

సమాజ మార్పు, ప్రకృతి పరిరక్షణ దిశలో పౌరుల్ని చైతన్యపరిచేలా కవులు, రచయితలు, గాయకులు, కళాకారులు పర్యావరణ అంశాల్ని తమ ఇతివృత్తం చేసుకోవాలని పలువురు వక్తలు పిలుపునిచ్చారు. ప్రకృతి విధ్వంసాన్ని నిలువరించేందుకు దీన్ని ఉద్యమ స్ఫూర్తితో చేపట్టాలని ఆధునిక వాగ్గేయకారుడు గోరటి వెంకన్న, సహజకవి జయరాజ్ తదితరులు కవులు, కళాకారులను కోరారు.

కడ్తాల్ మండలం అన్మాస్‌పల్లిలోని ది ఎర్త్ సెంటర్ వేదికగా సీజీఆర్ పర్యావరణ సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రెండు రోజుల పర్యావరణ రచయితల సమ్మేళనం ఆలోచనాత్మక సందేశాలతో, ప్రకృతి పరిరక్షణ పట్ల సామాజిక బాధ్యతను గుర్తు చేస్తూ బుధవారం ఘనంగా ప్రారంభమైంది. రోజురోజుకూ తీవ్రతరం అవుతున్న వాతావరణ మార్పులు, పెరుగుతున్న ఉష్ణోగ్రతలు, అడవుల నరికి వేయడం, నీటి వనరుల క్షీణత, మానవ ఆరోగ్యంపై పర్యావరణ ప్రభావం వంటి అంశాలపై ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు కవులు, రచయితలు, కళాకారులు ముందుకు రావాల్సిన అవసరం ఉందని వక్తలు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ప్రముఖ వాగ్గేయకారుడు, ఎమ్మెల్సీ గోరేటి వెంకన్న మాట్లాడుతూ భారతీయ సంస్కృతి ప్రకృతిని ఆరాధించే గొప్ప సంప్రదాయంతో నిలిచిందన్నారు. కానీ ఆధునిక జీవన విధానంలో మనిషి ప్రకృతికి దూరమవుతున్నాడని ఆవేదన వ్యక్తం చేశారు. "పరిమితత్వం, ప్రశాంతత్వం, సహజత్వం" అనే విలువలతో జీవించగలిగితేనే సమాజం సుస్థిర అభివృద్ధి వైపు నడుస్తుందని పేర్కొన్నారు. నేటి తరానికి ప్రకృతి విలువలను తెలియజేయడం కవులు, రచయితలు, కళాకారుల బాధ్యతగా మారిందన్నారు. తమ కలం, గానం, కళారూపాల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు.

ప్రముఖ కవి, గాయకుడు జయరాజు మాట్లాడుతూ పర్యావరణం ఆరోగ్యంగా ఉంటేనే మానవ ఆరోగ్యం భద్రంగా ఉంటుందని అన్నారు. చెట్లు, నీరు, గాలి కలుషితమైతే మనిషి జీవితం కూడా సంక్షోభంలో పడుతుందని హెచ్చరించారు. ప్రతి వ్యక్తి పర్యావరణ అనుకూల జీవనశైలిని అలవాటు చేసుకోవాలని, చిన్న చిన్న మార్పుల ద్వారా పెద్ద మార్పు సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రకృతి పరిరక్షణను ఉద్యమంలా తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు.

మాజీ ఎమ్మెల్సీ యాదవరెడ్డి మాట్లాడుతూ ప్రపంచంలోని పలు దేశాల్లో చెట్లను దేవతలుగా భావించి పూజించే సంప్రదాయాలు ఉన్నాయని తెలిపారు. ప్రకృతిని కేవలం వనరుగా కాకుండా జీవనాధారంగా చూడాలని సూచించారు. భారతదేశంలో కూడా పర్యావరణ పరిరక్షణకు సంబంధించిన సంప్రదాయాలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు.

మాజీ సమాచార కమిషనర్ దిలీప్ రెడ్డి మాట్లాడుతూ కవిత్వం, సాహిత్యం సమాజాన్ని మేల్కొలిపే శక్తివంతమైన ఆయుధాలని పేర్కొన్నారు. ఒక మంచి కవిత, ఒక చైతన్య గీతం సమాజంలో ఆలోచన రేకెత్తించి మార్పుకు దారితీస్తుందని చెప్పారు. రచయితలు సామాజిక బాధ్యతతో ముందుకు రావాలని సూచించారు.

కౌన్సిల్ ఫర్ గ్రీన్ రేవల్యూషన్ అధ్యక్షురాలు లీలా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ సిక్కిం వంటి రాష్ట్రాలు హరిత విప్లవానికి ఆదర్శంగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. ప్రకృతి పరిరక్షణలో అక్కడి ప్రజల భాగస్వామ్యం దేశానికి మార్గదర్శకమని చెప్పారు. అలాంటి ప్రాంతాలకు విద్యార్థులను తీసుకెళ్లి ప్రత్యక్ష అవగాహన కల్పిస్తే భవిష్యత్తులో పర్యావరణ పరిరక్షణపై మరింత బాధ్యత పెరుగుతుందని తెలిపారు. సీజీఆర్ సంస్థ గత 16 సంవత్సరాలుగా నిర్వహిస్తున్న పర్యావరణ ఉద్యమంలో కవులు, కళాకారులు, గాయకులు అందించినసహకారం అభినందనీయమన్నారు. ఈ సమ్మేళనం మరో పర్యావరణ ఉద్యమానికి నాంది కావాలని ఆకాంక్షించారు.

సీజీఆర్ సంస్థ చైర్మన్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఈ రెండు రోజుల సమ్మేళనంలో పాల్గొంటున్న కవులు, రచయితలు, కళాకారులు వినూత్నమైన కళారూపాలు, చైతన్య రచనలు రూపొందించాలని కోరారు. వాటి ద్వారా పాఠశాలలు, కళాశాలలు, గ్రామీణ ప్రాంతాల్లో పర్యావరణ చైతన్యం మరింత పెరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సమాజాన్ని ప్రకృతి వైపు మళ్లించే బాధ్యత ప్రతి ఒక్కరిదని అన్నారు.ఈ కార్యక్రమంలో వందేమాతరం రవీందర్ రావు, కార్యక్రమ సమన్వయకర్త యానాల వెంకటరెడ్డి, డాక్టర్ జగన్, ఎస్‌కే లెనిన్ బాబు, ప్రముఖ పర్యావరణ శాస్త్రవేత్త డాక్టర్ సాయి భాస్కర్ రెడ్డి, డాక్టర్ ఉమామహేశ్వర్ రెడ్డి,సుస్థిర పుడమి పత్రిక సంపాదకులు రమేష్ రావు, శంషాబాద్ ఏసిపి నాగభూషణంతో పాటు సీజీఆర్ సంస్థ ప్రతినిధులు నాగేష్, రజనీకాంత్, శంకరయ్య, మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## భీమదేవరపల్లి మండలంలో ఔషధ దుకాణాల స్వచ్ఛంద బంద్..

హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/మే 20/అక్షరం న్యూస్

హనుమకొండ జిల్లాభీమదేవరపల్లి మండలంలో బుధవారం ఔషధ దుకాణాలు స్వచ్ఛందంగా బంద్ నిర్వహించాయి. ఆల్ ఇండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఇచ్చిన 24 గంటల దేశవ్యాప్త బంద్ పిలుపుకు మద్దతుగా మండలంలోని మెడికల్ షాపులను మూసివేసినట్లు భీమదేవరపల్లి మండల కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ అసోసియేషన్ సభ్యులు తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న కెమిస్టులు ప్రస్తుతం అనేక సమస్యలను ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ఆన్‌లైన్ ఫార్మసీల ప్రభావం, మారుతున్న ప్రభుత్వ నిబంధనలు, పెరుగుతున్న వ్యాపార పోటీ కారణంగా చిన్న వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు పేర్కొన్నారు.

చిన్న కెమిస్టుల హక్కులను పరిరక్షించడంవారి సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం లక్ష్యంగా ఈ బంద్ చేపట్టినట్లు తెలిపారు. బంద్‌కు మండలంలోని ఔషధ వ్యాపారులు సంఘీభావం ప్రకటించి దుకాణాలను మూసివేశారు.ఈ కార్యక్రమంలో బొజ్జపూరి మురళి, మామిడాల రవీందర్, ఉడుత శ్రీనాథ్, వనరాజు, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# పోలీసు శాఖలో ఎస్సై రహీం సేవలు మరువలేనివి ..

- పదవీ విరమణ సన్మాన కార్యక్రమంలో
- కామేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 20 (అక్షరం న్యూస్)

పోలీస్ శాఖలో మచ్చ లేకుండా, ఉన్నతాధికారులతో, ఎలాంటి విభేదాలు లేకుండా, రాజకీయ నాయకులను కూడా సమన్వయం చేసుకుంటూ, సమాజసేవే పరమావధిగా భావించి పోలీస్ శాఖలో ఒక ప్రత్యేకమైన ముద్ర వేసుకున్న మంచి వ్యక్తి ఎస్సై రహీం సేవలు మరువలేనివని కామేపల్లి మండలానికి చెందిన జిల్లా కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. బుధవారం నాడు కామేపల్లి మండలం పండితాపురం గ్రామంలోని డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లిబాబు యాదవ్ ఇంటి వద్ద కాంగ్రెస్ నాయకులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా కార్యదర్శి షేక్ పతే మహమ్మద్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు, ఏపూరి మహేందర్, టి పి సి సి మెంబర్ పుచ్చకాయల వీరభద్రం తదితర నాయకులఆధ్వర్యంలో ఎస్సై రహీం – జరీనా బేగం దంపతుల పదవి విరమణ సన్మాన మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సక్రమంగా విధి నిర్వహణను కొనసాగిస్తూ దాదాపు 40 సంవత్సరముల పాటు మచ్చలేకుండా ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి ఉదార స్వభావులుగా పేరు తెచ్చుకున్న రహీం గారు జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లో పని చేశారని, 1986లో పేరూరు వద్ద గోదావరి వరదలలో కొట్టుకుపోతున్న వ్యక్తిని కాపాడటం, నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలలో గాలింపు చర్యల్లో భాగంగా అడవిలో తిరగటం, ఆపదలో ఉన్నవారికి సహాయం చేయడంలో అత్యంత చొరవ చూపడం,2015 నుండి ఇంటిలిజెన్సీ వ్యవస్థలో పనిచేసే ఎన్నికలు మరియు ముఖ్యమైన సందర్భాలలో ప్రత్యేక గుర్తింపు పొంది బాధ్యతలు నిర్వహించారని పేర్కొన్నారు. తదనంతరం సన్మాన గ్రహీత రహీం గారు మాట్లాడుతూ ఈరోజు మీరంతా నాపై చూపిన వాత్సల్యము ప్రేమ, సన్మాన సత్కారములు జీవితంలో వెలకట్టలేనివని, పోలీసు శాఖలో నేను చేసిన సేవలకు నాకు లభించిన ఈ అదృష్టాన్ని ఎన్నటికీ మరువలేని కృతజ్ఞత భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు తోటకూరి శివయ్య, కొమ్మనేపల్లి గ్రామ సర్పంచ్ ధరావత్ అనురాధ, ఉప సర్పంచ్ మేకల మల్లికార్జునరావు, మాజీ ఉపసర్పంచ్ ధరావతలాలు నాయక్, కొమ్మినేని శ్రీనివాసరావు,రాయల లక్ష్మయ్య,ఇల్లందు ఏం ఎం సి డైరెక్టర్ గుగులోతు గబ్రు నాయక్, గట్టి కొప్పుల నారాయణరెడ్డి దామోదర్ రెడ్డి, ఇమ్మడి రామనాథం, కాట్రాల వీరబాబు, హట్కర్ శంకర్,బానోత్ రాందాస్– సునీత, రాయల ఉపేందర్, భూక్యా కిషన్, పాటిబండ్ల ప్రసాద్, గుగులోత్ రవి, బండి ఉపేందర్, బాధవత్ నాగరాజు, ఎస్ కే రబ్బానీ పాషా, శీలం పుల్లయ్య, చల్ల మల్లయ్య ఉప్పుగండ్ల భద్ర రావు, అయితనబోయిన విఠల్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాప్రభుత్వంలోనే పేదలకు లబ్ది..

- అర్హులైన ఆడబిడ్డలందరికీ ఇందిరమ్మ ఇళ్ళు ..
- టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 20 (అక్షరం న్యూస్)



కొత్తగూడెం: అర్హులైన ఆడబిడ్డలందరికి ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరుగుతుందని టీపీసీసీ జనరల్ సెక్రటరీ నాగా సీతారాములు అన్నారు. బుధవారం లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని హమాలీ కాలనీ గ్రామంలో దేవి – గబ్బర్ సింగ్ దంపతులు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా అందించిన డబ్బులతో నిర్మించిన ఇందిరమ్మ ఇంటిని లబ్ధిదారు కుటుంబ సభ్యులతో కలిసి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతు తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న పథకాలలో ఒకటి ఇందిరమ్మ ఇండ్లు అని, అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలం ఉన్నవారికి ఇందిరమ్మ ఇండ్ల ద్వారా రూ.5 లక్షలు ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఇండ్లు లేని నిరుపేదలు , అర్హులైన ప్రతి ఒక్కరూ పథకం ఉపయోగించుకోవాలని అన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరిగిందన్నారు. గత పది సంవత్సరాల నుంచి నిరుపేదలకు ఇవ్వకుండా బిఆర్ఎస్ నేతలు మోసం చేశారన్నారు. మరికొన్ని రోజుల్లో సీఎం రేవంత్ రెడ్డి, గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అర్హులైన మరింత మందికి ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ పట్టణ అధ్యక్షులు జయప్రకాష్, ఓబీసీ జిల్లా సెక్రటరీ బొబ్బాల వెంకట్ యాదవ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దయ్యాల సమ్మయ్య,కోంపెల్లి వీరయ్య,రావు కిరణ్,బోడా రమేష్ నాయక్,అక్బర్ యువజన కాంగ్రెస్ నాయకులు సాయిచంద్ మరియు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# సరైన ప్రణాళిక, ముందస్తు జాగ్రత్తలతో

## వరద విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చు......

- జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్
- లోతట్టు ప్రాంతాల ప్రజలను
- ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించాలి..
- వరద సహాయక శిబిరాల్లో అన్ని మౌళిక సదుపాయాలు కల్పించాలి..
- మ్యాన్‌హోల్స్ మూసివేత, ప్రమాదకర ప్రాంతాల గుర్తింపుకు ప్రాధాన్యత..
- వరద విపత్తుల సన్నద్ధతపై సమీక్షించిన జిల్లా కలెక్టర్..



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 20 (అక్షరం న్యూస్)

సరైన ప్రణాళిక, ముందస్తు జాగ్రత్తలతో వరద విపత్తులను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులను ఆదేశించారు.బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో నిర్వహించిన వరద విపత్తుల సన్నద్ధత సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ పాల్గొని అధికారులతో ఖమ్మం, ఎదులాపురం మున్సిపాలిటీలు, సంబంధిత అధికారులతో సమగ్రంగా చర్చించారు.ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ మాట్లాడుతూలి గత అనుభవాలను పరిశీలిస్తే ఖమ్మం, ఎదులాపురం ప్రాంతాలు వరదల ప్రభావానికి అధికంగా ప్రభావానికి గురవుతున్నాయని తెలిపారు. నీటి మట్టం 16 అడుగులకు చేరుకుంటే మొదటి దశ హెచ్చరిక, 19 అడుగులకు రెండవ దశ హెచ్చరిక, 24 అడుగులకు చివరి దశ హెచ్చరికలు జారీ చేయాలని అధికారులను ఆదేశించారు.లోతట్టు, ముంపు ప్రాంతాల ప్రజలను ముందుగానే సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు సమగ్ర ప్రణాళిక సిద్ధం చేయాలని సూచించారు. ప్రజలు సహకరించకపోయినా ప్రాణనష్టం జరగకుండా అవసరమైన పరిస్థితుల్లో తప్పనిసరిగా ఎవాక్యుయేషన్ చేపట్టాలని స్పష్టం చేశారు.లోతట్టు ప్రాంతాల ప్రజలను మానసికంగా ముందుగానే సిద్ధం చేయాలని, సహాయక శిబిరాలకు అవసరమైన వస్తువులు సిద్ధంగా ఉంచాలని ఆదేశించారు. పడవలు, లైఫ్ జాకెట్లు, టార్చ్ లైట్లు, జిప్ కవర్లు తదితర సామగ్రిని సిద్ధంగా ఉంచడంతో పాటు మంచి ఈతగాళ్లను గుర్తించి అప్రమత్తంగా ఉంచాలని తెలిపారు.పునరావాస కేంద్రాలను ముందుగానే గుర్తించాలని, అవి ముంపు ప్రాంతాలకు సమీపంలో ఉండేలా చూడాలని సూచించారు. వరదల సమయంలో ఎగువ, దిగువ ప్రాంతాల నీటి మట్టాలను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.వరదల సమయంలో ఇళ్ల కూలిపోవడం, చెట్లు, విద్యుత్ స్తంభాలు కూలిపోవడం వల్లే అధికప్రాణనష్టం సంభవిస్తుందని పేర్కొంటూ అలాంటి ప్రమాదాలను పూర్తిగా నివారించేలా ముందస్తు ప్రణాళికతో పనిచేయాలని అధికారులకు సూచించారు.ప్రతి సహాయక శిబిరంలో ఆహారం, పారిశుధ్యం, త్రాగునీరు, విద్యుత్ తదితర మౌళిక సదుపాయాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.మున్సిపల్ ప్రాంతాల్లో మ్యాన్‌హోల్స్‌ను పూర్తిస్థాయిలో పరిశీలించి మూసివేయాలని తెలిపారు.లి అభివృద్ధి పనుల కోసం తవ్విన ప్రదేశాలను స్పష్టంగా గుర్తించేలా డీమార్కేషన్ చేయాలని సూచించారు.వరదల సమయంలో క్షేత్రస్థాయి సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి సమర్థవంతంగా పనిచేసేలా చూడాలని తెలిపారు. వరద ప్రవాహ మార్గాలు, ముంపు ప్రాంతాలపై పూర్తి నివేదిక సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు.వరదల సమయంలో పారిశుధ్య నిర్వహణ అత్యంత సమర్థవంతంగా ఉండాలని, వాతావరణ అంచనాల ప్రకారం ముందస్తు అప్రమత్తతతో వ్యవహరించాలని సూచించారు. సరైన ప్రణాళిక జాగ్రత్తలతో వరదలను సమర్థవంతంగా ఎదుర్కోవచ్చని జిల్లా కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో ఖమ్మం మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, ఎదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మహిళ హత్య కేసును చేధించిన పోలీసులు...

- నిందితుడు అరెస్ట్
- మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన వైరా ఏసీపీ సారంగపాణి..




ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 20 (అక్షరం న్యూస్)

మధిర రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని కృష్ణాపురం గ్రామం నక్షత్ర ఓపెన్ వెంచర్ ప్రాంతంలో మే 15 న జరిగిన మహిళ హత్య కేసును మధిర రూరల్ పోలీసులు ఛేదించి నిందితుడిని అరెస్ట్ చేసినట్లు వైరా ఏసీపీ సారంగపాణి తెలిపారు. కేసు వివరాల ప్రకారం... మే 16 న గోపిశెట్టి సాయిరామ్ ఏ సాయి అనే వ్యక్తి తన అక్క గోపిశెట్టి కల్పన (28), నివాసం మేడూరు గ్రామం, గంపలగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా, కనిపించడం లేదని... కల్పన ప్రైవేట్ ఫైనాన్స్ సంస్థలో ఉద్యోగం చేస్తూ ప్రతిరోజు లాగే మే 15 న ఉదయం మేడూరు నుండి మధిరకు విధులకు వెళ్తున్నానని ఇంటి నుండి బయలుదేరిన ఆమె ఆ రోజు కార్యాలయానికి హాజరు కాలేదని సహోద్యోగి ద్వారా కుటుంబ సభ్యులకు సమాచారం అందిందని, అదే రోజు యార్లగడ్డ చెన్నారావు అనే వ్యక్తి 'మీ అక్క నా దగ్గర ఉంది, మాట్లాడుకోవాలి' అంటూ ఫోన్ సందేశం పంపినట్లు ఫిర్యాదుదారు తెలిపారు. అనంతరం సెల్ ఫోన్ సిగ్నల్ ఆధారంగా గాలింపు చేపట్టగా, కృష్ణాపురం గ్రామ శివారులోని నక్షత్ర ఓపెన్ వెంచర్ ప్రాంతంలో కల్పన మృతదేహం లభ్యమైందని తెలిపారు. ఆమె మెడ, నోటి చుట్టూ చున్నీ బిగించి హత్య చేసినట్లు గుర్తించారు. మధిర రూరల్ పోలీసు స్టేషన్ లో ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారని పేర్కొన్నారు. దర్యాప్తులో భాగంగా సాక్షులను విచారించగా, నిందితుడు యార్లగడ్డ అంకుశరావు ఏ చెన్నారావు (30), కనుమూరు గ్రామం, గంపలగూడెం మండలం, ఎన్టీఆర్ జిల్లా వాసి, మృతురాలితో సన్నిహిత సంబంధం కొనసాగించినట్లు వెల్లడైందన్నారు. వ్యక్తిగత సంబంధాల విషయంలో ఇద్దరి మధ్య తరచూ వివాదాలు జరుగుతున్నట్లు విచారణలో తేలిందన్నారు. కేసు నమోదు అనంతరం నిందితుడు కోసం (3) ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి మరియు సాంకేతిక పరిజ్ఞానం ఉపయోగించి నిందితుడుని అదుపులోకి తీసుకోడం జరిగిందని తెలిపారు.

15.05.2026 న నిందితుడు మృతురాలిని తన ద్విచక్ర వాహనంపై కృష్ణాపురం సమీపంలోని ఏకాంత ప్రాంతానికి తీసుకెళ్లాడు. అక్కడ ఇద్దరి మధ్య జరిగిన వాగ్వాదంలో, తమ సంబంధం గురించి తన భార్యకు చెబుతానని మృతురాలు హెచ్చరించడంతో, కోపోద్రిక్తుడైన నిందితుడు చున్నీతో ఆమె మెడ బిగించి హత్య చేసినట్లు విచారణలో ఒప్పుకున్నాడు.20.05.2026 తేదీన అంబరుపేట వెంచర్ ప్రాంతంలో నిందితుడిని పోలీసులు అదుపులోకి తీసుకుని, అతని వద్ద నుండి మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకొని అరెస్ట్ చేసి, అనంతరం నిందితుడిని న్యాయస్థానం ఎదుట హాజరుపరచనున్నట్లు తెలిపారు.

వ్యక్తిగత సంబంధాల పేరుతో మోసపోయే పరిస్థితులు పెరుగుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, పరిచయాలు, వ్యక్తిగత సంబంధాల విషయంలో జాగ్రత్తగా వ్యవహరించాలన్నారు. బెదిరింపులు, వేధింపులు లేదా అనుమానాస్పద ప్రవర్తన గమనించిన వెంటనే కుటుంబ సభ్యులు లేదా పోలీసులకు సమాచారం ఇవ్వాలని, ఏకాంత ప్రాంతాలకు వెళ్లడం, వ్యక్తిగత విషయాలపై వివాదాలు తీవ్రరూపం దాల్చే పరిస్థితులను నివారించాలని ఏసీపీ విజ్ఞప్తి చేశారు. మీడియా సమావేశంలో సర్కిల్ ఇన్స్పెక్టర్ డి. మధు, మధిర రూరల్ ఎస్ఐ బి. లక్ష్మీ భార్గవి పాల్గొన్నారు.

# నూతనకల్ గ్రామంలోటీబీ ముక్త భారత్ అభియాన్ 2.0 కార్యక్రమం..

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 20/ తల్లాడ (అక్షరం న్యూస్)

తల్లాడ మండల పరిధిలోని నూతనకల్లు గ్రామపంచాయతీలో ప్రధానమంత్రి టీబీ ముక్త భారత్ అభియాన్ 2.0 కార్యక్రమాన్ని బుధవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ ప్రత్యూష ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మరియు జిల్లా క్షయ నిర్మూలన అధికారి డాక్టర్ సుబ్బారావు ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం చేపట్టారు. సర్పంచ్ తేలపుట్ట శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ, తెలంగాణను క్షయ రహిత రాష్ట్రంగా తీర్చిదిద్దేందుకు వైద్య సిబ్బంది చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. ప్రభుత్వం అందిస్తున్న వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.టీబీ సూపర్వైజర్ వై. సురేష్ మాట్లాడుతూ, గ్రామాల్లో నిర్వహిస్తున్న క్షయ నిర్ధారణ శిబిరాలు, పోర్టబుల్ (హ్యాండ్హెల్డ్) ఎక్స్‌రే సేవల గురించి ప్రజలకు వివరించారు. క్షయ వ్యాధిపై అపోహలు వీడి అవగాహన పెంపొందించుకోవాలని కోరారు.




రెండు వారాలకు పైగా దగ్గు, జ్వరం, బరువు తగ్గడం, రాత్రిపూట చెమటలు పడటం, అలసట, మెడ లేదా చంకల్లో గడ్డలు, దగ్గుతో రక్తం రావడం, ఛాతినొప్పి వంటి లక్షణాలు ఉంటే వెంటనే సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. క్యాంపుకు వచ్చిన ప్రజలకు హ్యాండ్హెల్డ్ ఎక్స్‌రేలు నిర్వహించి, కఫం (కళ్లె) నమూనాలు సేకరించారు.

క్షయ వ్యాధికి సంబంధించిన పరీక్షలు, మందులు ప్రభుత్వం ఉచితంగా అందిస్తున్నదని, సరైన సమయంలో చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందని వైద్య సిబ్బంది తెలిపారు. టీబీ నిర్మూలనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పీహెచ్ఎన్ పద్మ, హెచ్‌వీ ఝాన్సీ, ఆశ కార్యకర్తలు కుమారి, రేణుక, శిల్ప తదితరులు పాల్గొన్నారు.

## చిలుకు స్వామి దంపతులను సన్మానించిన ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత.




యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట / మే 20 : అక్షరం న్యూస్ – : బుధవారం రోజు ఆలేరు మండలం, కొల్లూరులో, శారాజిపేట గ్రామావాసికి రాష్ట్ర ప్రభుత్వంచే శ్రమశక్తి అవార్డు గ్రహీత డాక్టర్ చిలుకు స్వామి కి బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన కార్యక్రమంలో పాల్గొని కార్యక్రమాన్ని ఉద్దేశించి ప్రసంగించిన అనంతరం చిలుకు స్వామి దంపతులను సన్మానించిన మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే, బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీమతి గొంగిడి సునిత, మాజీ డిసిసిబి చైర్మన్, టెస్కాబ్ మాజీ వైస్ చైర్మన్ శ్రీ గొంగిడి మహేందర్ రెడ్డి మరియు బిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు..

## ప్రజా ఆరోగ్యం పరిరక్షణకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలి

- ఔషధ రంగంపై కార్పొరేట్ శక్తుల ఆధిపత్యాన్ని అడ్డుకుందాం.
- మందుల షాపుల యజమానుల న్యాయమైన పోరాటానికి పూర్తి మద్దతు.
- సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.



భద్రాద్రి కొత్తగూడెం / కొత్తగూడెం / మే 20 / అక్షరం న్యూస్ –: ఫార్మసీ రక్షణ కోసం, ప్రజా ఆరోగ్యం పరిరక్షణ కోసం దేశవ్యాపితంగా చేపట్టిన మెడికల్ షాపుల బందులో భాగంగా కొత్తగూడెం కెమిస్ట్స్ అండ్ డ్రగ్గిస్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక గణేష్ టెంపుల్ ఏరియాలో నిరసన శిబిరం ఏర్పాటు చేశారు. ఈ నిరసన శిబిరాన్ని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సందర్శించి, బంద్‌కు తమ పూర్తి సంఘీభావాన్ని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాల వల్లే నేడు మెడికల్ షాపుల యజమానులు రోడ్లపైకి వచ్చి పోరాడాల్సిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆన్‌లైన్ ఫార్మసీల వల్ల స్థానిక వ్యాపారుల జీవనోపాధి దెబ్బతినడమే కాకుండా, నకిలీ మందుల సరఫరా పెరిగి ప్రజారోగ్యం తీవ్ర ప్రమాదంలో పడే అవకాశం ఉందని ఆయన హెచ్చరించారు. కార్పొరేట్ శక్తులకు లబ్ధి చేకూర్చేలా ఉన్న చట్టాలను తక్షణమే ఉపసంహరించుకోవాలని, ఫార్మసీ రంగాన్ని, చిన్న వ్యాపారులను కాపాడుకోవడానికి దేశవ్యాప్తంగా సాగుతున్న ఈ పోరాటం ఎంతో న్యాయమైనదని ఆయన పేర్కొన్నారు. ఇప్పటికైనా పాలకులు స్పందించి మెడికల్ అసోసియేషన్ డిమాండ్లను పరిష్కరించాలని, లేనిపక్షంలో సిపిఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు చేపడతామని డిమాండ్ చేశారు.

## రైతులు పంట మార్పిడి తగ్గిస్తే చీడపీడల సమస్య తగ్గి అధిక దిగుబడులు పొందవచ్చు వ్యవసాయ శాస్త్రవేత్త సతీష్ చంద్ర

ఓదెల/ పెద్దపల్లి మే20(అక్షరం న్యూస్)

ఓదెల మండలంలోని పోత్క పల్లి గ్రామ రైతు వేదికలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న 99 రోజుల కార్యచరణ ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం ఆధ్వర్యంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అనే కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా వ్యవసాయ పరిశోధన స్థానం కూనారం వ్యవసాయ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ బి సతీష్ చంద్ర పాల్గొన్నారు ఈ సందర్భంగా రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆధునిక సాగు పద్ధతులపై ప్రతి రైతుకు అవగాహన ఉండాలని రైతులు యూరియా మరియు రసాయన ఎరువులు వాడకాన్ని తగ్గించి పంట మార్పిడి పద్ధతిని పాటించినట్లయితే చీడపీడల సమస్య తగ్గి అధిక దిగుబడులు పొందవచ్చు అని పేర్కొన్నారు మార్కెట్లో అధిక గిరాకీ ఉన్న వరి రకాలను సాగు చేయడం ద్వారా అధిక లాభాలు గడించవచ్చని రైతులకు తెలిపారు ఈ నేపథ్యంలో వ్యవసాయ శాస్త్రవేత్త డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ రైతులు అవసరం మేరకే రసాయన మందులు వాడడం ద్వారా వివిధ పంటల్లో ఖర్చులను కొంతవరకు తగ్గించుకోవచ్చని అదేవిధంగా ఎక్కువ రసాయనాలను పిచికారి చేయడం ద్వారా నేల నీరు గాలి కాలుష్యాన్ని గురి అవుతుందని గవర్నర్ ప్రతి రైతు సరైన సమయంలో సరైన మోతాదులో పిచికారి చేసుకోవడం వల్ల చీడపీడలను అరికట్టవచ్చని అన్నారు అదేవిధంగా ముఖ్యంగా సమగ్ర సస్యరక్షణ యజమాన్యం పద్ధతులను మరియు సాగునీటి ఆదా చేసుకునే వివిధ పంటలకు సాగు చేసుకోవచ్చని తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ అంబాల సారమ్మ కొమురయ్య తో పాటు వ్యవసాయ విస్తీర్ణ అధికారి మౌనిక తో పాటు రైతులు పాల్గొన్నారు



# నూతన కాంగ్రెస్ పార్టీ కమిటీ అధ్యక్షుల నియామక పత్రాలను అందజేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య.



యాదాద్రి భువనగిరి జిల్లా / యాదగిరిగుట్ట / మే 20 / అక్షరం న్యూస్ –:


యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు నియోజకవర్గంలోని మండలాలు, పట్టణాలకు సంబంధించిన నూతన పార్టీ కమిటీ అధ్యక్షుల నియామక పత్రాలను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆలేరు నియోజకవర్గ పరిధిలోని ఎనిమిది మండలాలకు కొత్త మండల పార్టీ అధ్యక్షులు, పట్టణ అధ్యక్షులను నియమించి వారికి అధికారిక నియామక పత్రాలను అందించారు. అలాగే ఆలేరు పట్టణానికి చెందిన సముద్రాల సత్యనారాయణను జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడిగా నియమిస్తూ నియామక పత్రాన్ని అందజేశారు. నూతనంగా నియమితులైన వారిలో బొమ్మలరామారం మండల అధ్యక్షునిగా చీర సత్యనారాయణ, తుర్కపల్లి మండల అధ్యక్షునిగా "దిరావత్ శంకర్ నాయక్", రాజపేట మండల అధ్యక్షునిగా బూడిద పెంటయ్య, యాదగిరిగుట్ట మండల అధ్యక్షునిగా "మంగ సత్యనారాయణ", యాదగిరిగుట్ట పట్టణ అధ్యక్షునిగా ముఖ్యర్ల మల్లేష్ యాదవ్, ఆలేరు మండల అధ్యక్షునిగా గంధమల్ల అశోక్, మోటకొండూరు మండల అధ్యక్షునిగా గంగాపురం మల్లేష్, గుండాల మండల అధ్యక్షునిగా ఇమ్మిడి దశరథ గుప్తా, ఆత్మకూరు మండల అధ్యక్షునిగా కందడి అనంతరెడ్డి, ఆలేరు పట్టణ అధ్యక్షునిగా కట్టేగొమ్ముల సాగర్ రెడ్డిలను నియమించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మాట్లాడుతూ, పార్టీ బలోపేతం లక్ష్యంగా నూతనంగా నియమితులైన మండల, పట్టణ కమిటీలు సమిష్టి భావంతో పనిచేయాలని సూచించారు. గ్రామ స్థాయి నుండి బూత్ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేస్తూ, ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా నాయకులు పనిచేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి ఇంటికీ చేరవేసే బాధ్యత పార్టీ నాయకులు మరియు కార్యకర్తలపై ఉందన్నారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి, వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి పరిష్కార మార్గాలు చూపడంలో కమిటీ సభ్యులు చురుకైన పాత్ర పోషించాలని సూచించారు. పార్టీ కోసం కష్టపడి పనిచేసే ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు లభిస్తుందని పేర్కొన్నారు. నూతన బాధ్యతలు చేపట్టిన నాయకులు పార్టీ ఆశయాలకు అనుగుణంగా నిబద్ధతతో పనిచేసి, ఆలేరు నియోజకవర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయాలని ఆకాంక్షించారు. అలాగే నూతన కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.

# చందిప్ప మరకత శివలింగ ఆలయ కమిటీకి చివరి నోటీసులు జారీ








Rc. No. D/2173/2026 Date:- 25.04.2026

Sub:- Endowments Department - Rangareddy District - Sri Markatha Shivalinga, Chandappa (V), Shankarpally (M) - Notice for submission of accounts of the subject temple - Reg.

Ref:- Lr.No.Nil, Dt.13.04.2026 of the Self Style Committee of subject temple.

&&&&&

Attention of the Executive Authority of the subject temple is invited to the reference cited and he is directed to submit records and accounts of the subject temple to this office by 05.05.2026 failing which further necessary action will be initiated as per rules and departmental person will be appointed without issuing any further notice.

Sd/-A.Chandrashekar
Assistant Commissioner

//f.b.o//
Superintendent

To,
1. The Executive Authority of the subject temple (Through Sl.No.2)
2. The Inspector, Endowments Department, West Division.

### ఆర్.నరేష్ కుమార్ పిర్యాదుతో ఎండోన్మెంట్ శాఖ సీరియస్....

రంగారెడ్డి జిల్లా / శంకర్పల్లి / :మే 20 / అక్షరం న్యూస్ : శంకర్ పల్లి మండల పరిధి చందిప్ప గ్రామం లోని మరకత శివలింగ ఆలయ కమిటి సభ్యులకు, 5 సంవత్సరాల ఆలయ ఆర్థిక లావాదేవీల రికార్డులను దేవాదాయ ధర్మాదాయ శాఖ సంబందిత అధికారులకు అందించాలని రెండవ సారి చివరి నోటీసు ను గత నెల 25న జారీ చేయడం జరిగినది. చివరి తేదీగా ఈ నెల 5వ తేదీని ఖరారు చేస్తూ నోటీసులను హైదరాబాదు లోని రంగారెడ్డి జిల్లా దేవాదాయ శాఖ సహాయ కమిషనర్ చంద్రశేఖర్ ఇచ్చారు. మరకత శివలింగ నామకరణ భక్తుడు, ఆలయ పునః నిర్మాణ శ్రీకారకుడు, కోటి దీపోత్సవం భక్తి టీవీ ధర్మకర్త అవార్డు గ్రహీత ఆర్.నరేష్ కుమార్ 10-6-2005 తేదీన పిర్యాదు ఇచ్చిన సంగతి భక్తులకు, ప్రజలకు తెలిసిన విషయమే. ఈ నెల 5-5-2026 లోపు ఆలయ ఖతాలను అందించలని చంద్రశేఖర్ ఆదేశించారు, అలా చేయడం విఫలమైతే నిబంధనల ప్రకారం తదుపరి అవసరమైన శాఖాపరమైన చర్యలు ప్రారంభించబడతాయని, ఎటువంటి తదుపరి నోటీసులు జారీ చేయకుండానే శాఖాపరమైన వ్యక్తి ఆలయంలో నియమించబడతారని హెచ్చరించారు. అధికారులు ఇచ్చినా గడువు ముగిసి 15రోజలు అయ్యింది కాబట్టి వెంటనే దేవాతాయ శాఖ అధికారులు చట్టప్రకారం రికవరీ చర్యలు చేపట్టాలని భక్తులు, ప్రజలు, నరేష్ కుమార్ డిమాండ్ చేస్తున్నారు.

# ఏడాదికి ఒక్కసారే వికసించే వింత పుష్పం కనువిందు చేస్తున్న ఫుట్‌బాల్ లిల్లీ

ఓదెల/ పెద్దపల్లి మే20(అక్షరం న్యూస్ )

ప్రకృతిలో ఎన్నో వింతలు, విశేషాలు. కొన్ని మొక్కలు నిత్యం పూలు పూస్తే, మరికొన్ని మాత్రం ఏడాదికి ఒక్కసారి మాత్రమే వికసించి తమ ప్రత్యేకతను చాటుకుంటాయి. అచ్చం అలాంటి అరుదైన పుష్పమే స్కాడోక్సస్ మల్టీఫ్లోరస్. దీనిని సాధారణంగా ఫుట్‌బాల్ లిల్లీ లేదా బ్లడ్ లిల్లీ అని పిలుస్తుంటారు. ఇది కేవలం మే నెలలో మాత్రమే ఒకేసారి పూస్తది గ్రామంలో అందరిని కనువిందు చేస్తుంది వివరాల్లోకి వెళ్తే ఓదెల మండలంలో ని పెద్ద కొమిర గ్రామానికి చెందిన పత్రికా రిపోర్టర్‌పని సుదర్శన్ మాధవిల పూల గార్డెన్‌లో ఈ పుష్పాలు వికసించి అందరినీ అబ్బురపరుస్తున్నాయి. ఏడాదికి ఒక్కసారే వికసించే వింత పుష్పం. పూలవనంలో కనువిందు చేస్తున్న ఫుట్‌బాల్ లిల్లీ నువ్వు మా ఇంటిలో వికసించడం ఎంతో ఆనందంగా ఉందనిభూగోళంపై జీవించే ప్రతి జీవికి ఏదో ఒక ప్రత్యేకత కలిగి ఉంటుంది. అలాగే ఏడాది లో కేవలం ఒకే సారి పూసే అరుదైన మొక్క ఒకటి. ఆ మొక్క పుష్పాలు కేవలం మే నెలలోనే వికసించి అందరినీ ఆకట్టుకుంటాయి. పెద్దపెల్లి జిల్లా ఓదెల మండలంలోని పెద్ద కొమిర గ్రామానికి చెందిన మండల ఓ పత్రిక రిపోర్టర్ పని సుదర్శన్ మాధవి. ముదిరాజ్ దంపతుల పూల గార్డెన్ లో ఈ



అరుదైన దృశ్యం దర్శనమిచ్చింది. సంవత్సరంలో కేవలం మే మాసంలో ఒక్కసారి మాత్రమే పూసే స్కాడోక్సస్ మల్టీఫ్లోరస్ పుట్బాల్ లిల్లీ వికసించింది. ఈ మొక్క వృక్షరాజ్యంలోని అమరిల్లిడేసి కుటుంబానికి చెందిది. ఈ దుంపకాండ మొక్క శాస్త్రీయ నామం స్కాడోక్సస్ మల్టీఫ్లోరస్ కాగా భారత దేశంలో ఈ మొక్కను పుట్బాల్ లిల్లీ, బ్లడ్ లిల్లీ అనే పేర్లతో పిలుస్తుంటారు. బ్రిటిష్ కాలం నాటి నుండి ఈ మొక్క ఉనికి దేశంలో ఉంది.

ఆసక్తి తో పదేళ్ల క్రితం ఈ మొక్క దుంపను తెచ్చి కుండీలో నాటారు సుదర్శన్ ప్రతి ఏటా మే నెలలో ఒక్క పువ్వు మాత్రమే వచ్చాయని సంతోషం వ్యక్తం చేశారు. జూన్ నెల వరకు ఈ పుష్పాలు ఉంటాయని ఆ తరువాత అవి రాలి పోతాయి. ఆ తర్వాత వచ్చిన ఆకులు జనవరి వరకు మాత్రమే ఉండి ఎండిపోతాయి. కేవలం దుంప మాత్రమే మట్టిలో దాగి ఉండి మే నెలలో మొగ్గలు తొడిగి పువ్వులు వస్తాయని, అందుకే మే పుష్పం అని పిలుస్తారని సుదర్శన్ చెప్పారు. ఒక్క సారి దుంప నేలలో పాతితే ఈ మొక్కకు మరణం ఉండకపోవడం విశేషం. ఇక సుదర్శన్ మాధవి ఇంట్లో ఫుట్ బాల్ లిల్లీ వికసించిన సమాచారం తెలుసుకొని గ్రామస్తులు చూసేందుకు క్యూ కట్టారు. అరుదైన పుష్పాన్ని చూసి అందరూ ముచ్చటపడుతున్నారు. ప్రకృతి ప్రసాదించిన ఈ అద్భుతమైన 'లిల్లీ' కనిపించి చేస్తాను ఇది మా ఇంట్లో పుయ్యడం ఎంతో ఆనందంగా ఉంది అని కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేశారు.

# డ్రగ్స్ వద్దు.. క్రీడలు ముద్దుడ్రగ్స్ వద్దు.. క్రీడలు ముద్దు





## సుల్తానాబాద్ సర్కిల్ ఇన్స్పెక్టర్ రంజిత్ రావు

ఓదెల/ పెద్దపల్లి మే20(అక్షరం న్యూస్)

యువతే లక్ష్యంగా తెలంగాణ పోలీస్ సరికొత్త కార్యచరణ డ్రగ్స్ వద్దు క్రీడలే ముద్దు అని సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు అన్నారు ఈ సందర్భంగా ఓదెల మండలంలోని కనపర్తి గ్రామంలో పోలీసుల ఆధ్వర్యంలో యువతకు సరికొత్త రూపంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సుల్తానాబాద్ సిఐ రంజి త్రవాదులయ్యారు ఈ సందర్భంగా రంజిత్ రావు మాట్లాడుతూతెలంగాణ రాష్ట్రాన్ని మత్తుపదార్థాల రహిత రాష్ట్రంగా మార్చడమే ధ్యేయంగా ముఖ్యమంత్రి మరియు డీజీపీ ఆదేశాల మేరకు రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా ఆధ్వర్యంలో సరికొత్త అవగాహన కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని నేటి యువత క్లిష్టమైన మత్తు పదార్థాల (డ్రగ్స్, గంజాయి) బారిన పడకుండా, యువత శారీరక, మానసిక శక్తిని క్రీడల వైపు మళ్లించడమే ఈ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. అని అన్నారు క్రీడా ప్రోత్సాహం: మత్తుకు బానిస అవ్వకుండా యువతకు ఆట స్థలాల ప్రాధాన్యతను పెంచడం జరుగుతుందని అన్నారు.. "డ్రగ్స్ అనేవి యువత కెరీర్‌ను, యువత కుటుంబాల ఆనందాన్ని పూర్తిగా నాశనం చేస్తాయి. యువత తాత్కాలిక ఆనందాల కోసం జీవితాలను పాడుచేసుకోవద్దు. క్రీడలు క్రమశిక్షణను, శారీరక దృఢత్వాన్ని ఇస్తాయి. స్పోర్ట్స్ కల్చర్‌ను అలవర్చుకోవడం ద్వారా డ్రగ్స్ మహమ్మారిని దూరం పెట్టవచ్చు" అని పిలుపునిచ్చారు. సమాజానికి మరియు తల్లిదండ్రులకు విజ్ఞప్తి:తల్లిదండ్రులు తమ పిల్లల రోజువారీ స్నేహితులు, అలవాట్లపై నిరంతరం నిఘా ఉంచాలి. మీ పరిసరాల్లో డ్రగ్స్ విక్రయాలు లేదా గంజాయి రవాణాకు సంబంధించిన ఎలాంటి సమాచారం ఉన్నా పోలీసులకు తెలియజేయవచ్చు. అన్నారుసమాచారం అందించాల్సిన నంబర్లు (రహస్యం ఉంచబడును): టోల్ ఫ్రీ నంబర్: 1908, డయల్ 100, డయల్ 112.

ఈగల్ ఫోర్స్ / ౧౯౩చీదీ కంట్రోల్ రూమ్: 8712671111ఈ అవగాహన సదస్సులో పోత్కపల్లి ఎస్ ఐ దీకొండ రమేష్, స్థానిక ప్రజాప్రతినిధులు, యువత, పాల్గొన్నారు

## 50% శాతం సబ్సిడీ పై జీలుగ విత్తనాలులిఅందుబాటులో ఉన్నాయి వ్యవసాయ అధికారి భాస్కర్



ఓదెల/ పెద్దపల్లి మే20(అక్షరం న్యూస్)

ఓదెల డీసీఎంఎస్ 1 2వ కేంద్రంలో 50% శాతం ప్రభుత్వ రాయితీ పై జీలుగ విత్తనాలు పంపిణీ కి అందుబాటులో ఉన్నాయి అని మండల వ్యవసాయ అధికారి భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఓదెల మండల కేంద్రం లో నీ డీసీఎం ఎస్ 1 కేంద్రం తీర్థాల శ్రీనివాస్ టి సి ఎం ఎస్ 2వ కేంద్రం అకినపెల్లి రమేష్ షాపులలో జీలుగ విత్తనాలు అందుబాటు లో ఉన్నాయి అని తెలిపారు. 30 కిలోల సంచి కి రైతు ధర రూ. 2452.50/- అని తెలిపారు. రైతులు పట్టాదారు పాస్ పుస్తకం , ఆధార్ కార్డు జిరాక్స్ ల తో సంబంధిత పై 2 డీసీ ఎం ఎస్ కేంద్రాల్లో సంప్రదించాలి అని తెలిపారు రైతులకు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని తెలియజేశారు

## రేకొండ లో చీకటిమయం



చిగురుమామిడి/ మే 20, అక్షరం న్యూస్

చిగురుమామిడి మండలం ,రేకొండ గ్రామంలో, గత 15 సంవత్సరాల నుండి, ప్రతి గురువారం ఉదయం , కూరగాయల మార్కెట్ జరుపుకునేవారు. 45 డిగ్రీల ఎండలు ఉండడంతో, ప్రతి బుధవారం సాయంత్రం కూరగాయల మార్కెట్ నిర్వహించబడునని సర్పంచ్ తెలియజేయడంతో, చిరు వ్యాపారస్తులు, సర్పంచ్ చెప్పిన విధంగానే సాయంత్రం మార్కెట్ వేయడంతో, సాయంత్రం మార్కెట్ అవసరం లేదని మరికొందరు,అంటే, ఓ వార్డు నెంబర్ భర్త ఏకంగా విద్యుత్ దీపాలను తీసివేయడంతో, చీకటి మయంగా మారిన రేకొండ గ్రామం, , మీరు మీరు కలిసి సమస్యను, లేవనెత్తుకొని, ప్రజలను చీకట్లో ఉంచడం ఏమిటని ప్రశ్నిస్తున్న రేకొండ గ్రామస్తులు, ఓట్లు వేసి గెలిపించింది ఇందుకేనా అని ముక్కున వేలు వేసుకుంటున్న గ్రామస్తులు.సాయంత్రం మార్కెట్ అవసరం లేకుంటే, తెల్లవారి గ్రామపంచాయతీలో గ్రామ సభ పెట్టి చర్చించుకోవాలని , ఇలా విద్యుత్తు తీసి వేయడం విడ్డూరంగా ఉన్నదని, ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వార్డ్ మెంబర్లకు ఎవరికి చెప్పకుండా సర్పంచ్ ఒక్కరే నిర్ణయం తీసుకోవడం సరి అయినది కాదనీ, వార్డ్ మెంబర్లు అనుకున్నట్లు సమాచారం. సర్పంచ్ అల్లెపు సంపత్ ను వివరణ కోరగా , ఎండలు ఎక్కువగా ఉండడంతో సాయంత్రం మార్కెట్ వేయాలని వ్యాపారస్తులకు తెలియజేశాననీ, ప్రజలు సాయంత్రం వేళలో సంతోషంగా కూరగాయలు కొనుగోలు చేసుకుని వెళుతుంటారని, నేను వార్డు సభ్యులందరికీ తెలియజేశానని, వార్డు సభ్యులను తెలుసుకొని , సాయంత్రం కూరగాయల మార్కెట్ వేయాలని చెప్పానని సర్పంచ్ తెలుపాడు. సాయంత్రం కూరగాయల మార్కెట్ ఎలా పెడతారని ఓ వార్డు సభ్యురాలి భర్త, సీట్ లైట్ ఫీజులు తీసివేశారని సర్పంచ్ తెలిపారు.

# కాసోజు వారి పెళ్లి సందడి లో పాల్గొన్న అతిరథ మహారథులు





## నవ దంపతులను ఆశీర్వదించిన అతిథులు

శేరిలింగంపల్లి క్రైమ్ ప్రతినిధి సైబరాబాద్ సీనియర్ క్రైమ్ జర్నలిస్ట్ కృష్ణమాచారి, (డిబేట్ అనాలిస్ట్) కూతురు వివాహం చందానగర్ జేవియన్ గార్డెన్లో మే 14న వేద పండితులు, సన్నాయి మేళాలతో కుటుంబ కుల పెద్దలు, రాజకీయ నాయకుల సందడితో అంగరంగ వైభవంగా వివాహ మహోత్సవం అనుకున్న సుముహూర్తానికి కళ్యాణం జరిగింది. వధూవరులు చి.ల.సౌ వినీత (అనుష), చిశ్రీశ్రీ వినయ్ తో మూడు ముళ్ళు, ఏడు అడుగులు తో వివాహం కనులవిందుగా జరిగింది. వివాహానికి అతిరథ మహారథులు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. స్వర్ణ కాంతులు వెదజల్లుతున్న తరుణంలో అహ్లాద వాతావరణం లో వివాహ వేడుక జరగడం ఎంతో సంతోషకరంగా ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ జైపాల్ , తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ అనుచరుడు మారబోయిన అనిల్ కుమార్ యాదవ్, రంగారెడ్డి జిల్లా ప్రెస్ అకాడమీ చైర్మన్ (డియూడబ్ల్యూజే) నాయకులు శేఖర్ సాగర, విట్టల్ రెడ్డి, అనిల్ కుమార్ ముదిరాజ్, రచయిత వక్తలు డాక్టర్ నారాయణరావు, రాజేందర్ నగర్ 10 టీవీ సీనియర్ జర్నలిస్ట్ కర్రల రాజు, మిత్రుడు సీనియర్ పాత్రికేయుడు శ్యామ్, పలువురు రాజకీయ నాయకులు, మహిళా సంఘాలు, కార్పొరేటర్లు ఎమ్మెల్యేలు ఎంపీలు పలువురు వివాహ వేదికలో పాలుపంచుకొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. కాసోజు వారి పెళ్లికి తరలివచ్చిన అతిరథ మహారథులు అహల్లాద వాతావరణం లో ఈ వివాహ వేడుకలో పాల్గొన్నందుకు జర్నలిస్టు కృష్ణమాచార్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ వివాహ వేడుకలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు కృష్ణమాచారి, తెలంగాణ రాష్ట్ర బిసి అధ్యక్షులు బేరి రామచందర్ యాదవ్, రాయుడు, శేరిలింగంపల్లి సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ చాంద్ పాషా, హోప్ ఫౌండేషన్ చైర్మన్ కొండ విజయ్ కుమార్, అంజయ్య నగర్ డివిజన్ కార్పొరేటర్ నాయకులు ఆంజనేయులు సాగర్, జిల్లా స్థాయి టిఆర్ఎస్ నాయకులు, రాష్ట్రస్థాయి కాంగ్రెస్ నాయకులు పలువురు పాల్గొని వివాహ వేదికలో పాల్గొన్నారు.



## బక్రీద్ సందర్బంగా ముస్లిం

- మత పెద్దలతో పోలీసుల సమావేశం ..
- తల్లాడ ఎస్ఐ ఎన్ వెంకటకృష్ణ



ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 20/ తల్లాడ (అక్షరం న్యూస్)

రానున్న బక్రీద్ పండుగను శాంతియుతంగా, మత సామరస్యంతో జరుపుకోవాలని తల్లాడ ఎస్సై ఎన్ వెంకటకృష్ణ అన్నారు. తల్లాడ పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలతో, మసీదు కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సై వెంకటకృష్ణ మాట్లాడుతూ.. శాంతిభద్రతల పరిరక్షణ, పండుగ రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సామరస్య వాతావరణం ఉండేలా చూడాలని పోలీసులు ముస్లిం పెద్దలను కోరారు. అక్రమ పశువుల రవాణాను అరికట్టడానికి చెక్‌పోస్టుల వద్ద 24 గంటల నిఘా ఏర్పాటు చేశామన్నారు. నిబంధనలకు లోబడి, సరైన ధృవీకరణ పత్రాలతో మాత్రమే జంతువులను తరలించాలని సూచించారు. గోవధ చేయవద్దని, కేవలం అనుమతించబడిన జంతువులను మాత్రమే బలి ఇవ్వాలని సూచించారు. అదేవిధంగా జంతు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో వాటిని తొలగించాలని శుభ్రత పాటించాలని కోరారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వార్తలు, వదంతులు వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలుతీసుకుంటామన్నారు. సమావేశంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ సందర్బంగా ముస్లిం మత పెద్దలతో పోలీసుల సమావేశం

ఖమ్మం స్టాఫ్ రిపోర్టర్ మే 20( అక్షరం న్యూస్)

రానున్న బక్రీద్ పండుగను శాంతియుతంగా,

మత సామరస్యంతో జరుపుకోవాలని

టౌన్ ఏసీపీ రమణమూర్తి అన్నారు.ఖమ్మం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో ముస్లిం మత పెద్దలతో, మసీదు కమిటీ సభ్యులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశాల్లో ఏసీపీ మాట్లాడుతూ..శాంతిభద్రతల పరిరక్షణ, పండుగ రోజుల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, సామరస్య వాతావరణం ఉండేలా చూడాలని పోలీసులు ముస్లిం పెద్దలను కోరారు. అక్రమ పశువుల రవాణాను అరికట్టడానికి చెక్‌పోస్టుల వద్ద 24 గంటల నిఘా ఏర్పాటు చేశామన్నారు. నిబంధనలకు లోబడి, సరైన ధృవీకరణ పత్రాలతో మాత్రమే జంతువులను తరలించాలని సూచించారు. గోవధ చేయవద్దని, కేవలం అనుమతించబడిన జంతువులను మాత్రమే బలి ఇవ్వాలని సూచించారు.




అదేవిదంగా జంతు వ్యర్థాలను బహిరంగ ప్రదేశాల్లో వేయకుండా, మున్సిపల్ అధికారుల సహకారంతో వాటిని తొలగించాలని, శుభ్రత పాటించాలని కోరారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే వార్తలు, వదంతులు వ్యాప్తి చేసేవారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.సమావేశంలో ఇన్స్పెక్టర్ కరుణాకర్,మోహన్ బాబు, బాలకృష్ణ, ఎస్సై లు పాల్గొన్నారు.

## వెల్ది మోడల్ స్కూల్లో నూతన ఇంటర్ గ్రూపు 'ఏసిఇ' ప్రారంభం



జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్ )మే 20: మండలంలోని వెల్దిమోడల్ స్కూల్ అండ్ జూనియర్ కాలేజీలో 2026-2027 విద్యా సంవత్సరం నుండి ఇంటర్మీడియట్లో సరికొత్త గ్రూపు 'ఏసిఇ' (అకౌంటెన్సీ,కామర్స్, ఎకనామిక్స్)ను ప్రవేశపెట్టినట్లు ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ బుధవారం మాట్లాడుతూ భవిష్యత్తులో ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో ఉద్యోగ అవకాశాలు సాధించడానికి ఏసిఇ గ్రూపు ఎంతగానో దోహదపడుతుందని అన్నారు. మండలంలో పదవ తరగతి ఉతీ ర్ణులైన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అర్హత, ఆసక్తి గల విద్యార్థులు ఈ నెల 25 లోపు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 9000283113 నెంబర్ను సంప్రదించాలని ప్రిన్సిపాల్ పాలకుర్తి శ్రీధర్ తెలిపారు

## రైతులందరికీ విజ్ఞప్తి పంట వ్యర్థాలను కాల్చకండి

**-చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్**



చొప్పదండి /కరీంనగర్, మే 20 (అక్షరం న్యూస్ )

పంట వ్యర్థాలను కాల్చడం వల్ల పొగ మరియు విషవాయులు గాలిలో కలిసి ఆక్సిడెంట్స్ అయ్యే ప్రమాదాలు ఉన్నాయని చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంట వ్యర్థాలను కాల్చడం వల్ల పర్యావరణానికి నెల ఆరోగ్యానికి తీవ్ర నష్టం కలుగుతుందని,నెలలోని ముఖ్యమైన సూక్ష్మ జీవులు పోషకాలు కాలిపోయి భూసారం త గ్గి పో తుం ద ని, ప్ర త్యా మ్నా య ం మార్గాలను,పంటవ్యర్థాలను రోటవేటర్తో కలియదున్ని డీకంపోజర్లు చల్లడం ద్వారా ఒక ఎకరాకి 300 రూపాయల ఖర్చుతో సేంద్రియ ఎరువు తయారు చేసుకోవచ్చని మహేష్ అన్నారు.

## సర్వాయి పాపన్న కోటను పరిశీలించిన అధికారులు, ప్రజా ప్రతినిధులు



జనగామ జిల్లా/రఘునాధపల్లి/( అక్షరం న్యూస్) మే 20 : ప్రజా పాలన-ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా చారిత్రక వారసత్వ సంపదగా పేరుగాంచిన మండలంలోని ఖిలాషాపూర్ సర్వాయి పాపన్న కోట నుండి బస్టాండు వరకు అధికారులతో పాటు ప్రజలు బుధవారం ఘనంగా హెరిటేజ్ వాక్ నిర్వహించారు. అనంతరం జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి రవీందర్ తదితరులు పాపన్న కోటకు సంబంధించిన పురాతన ఆనవాళ్లను సందర్శించి, కోట అభివృద్ధి. పరిరక్షణకు అవసరమైన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 350 సంవత్సరాల చరిత్ర కలిగిన పాపన్న నిర్మించిన కోట అణగారిన వర్గాల ఆత్మగౌరవా నికి ప్రతీకగా నిలుస్తుందని, పాపన్న చరిత్రను యువతకు తెలియజేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అన్నారు. కార్య క్రమంలో ఎంపిడివో గార్లపాటి శ్రీనివాసులు, ఎంపివో వెంకటేశ్వర్లు, సర్పంచ్ శాగ కవిత, పంచాయతీ కార్యదర్శి ఇల్లెందుల సురేందర్ తదితరులు పాల్గొన్నారు

## ఓటర్ల జాబితా సమగ్ర సవరణకు పార్టీ శ్రేణులు సహకరించాలి

- **ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలి.**
- **రెవెన్యూ అధికారులకు తక్షణమే బీఎల్ఏల వివరాలను అందించాలి.**
- **సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా.**



భద్రాద్రి కొత్తగూడెం/ కొత్తగూడెం/ మే 20/ అక్షరం న్యూస్ -: : ఓటర్ల జాబితా సమగ్ర సవరణ (ఎస్ఐఆర్)కు సిపిఐ మండల, పట్టణ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అధికార అధికారులకు సహకరించాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా సూచించారు. బుధవారం సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరిభవన్' నుంచి ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... నిష్పక్షపాతంగా ఓటర్ల జాబితా సిద్ధం చేసేందుకు సహకరించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. జూన్ 25 నుండి జూలై 24, 2026 వరకు ఇంటింటి సర్వే జరుగుతుందని, అనంతరం జులై 31న సేకరించిన వివరాల ఆధారంగా ముసాయిదా ఓటర్ల జాబితాను అధికారులు ప్రచురిస్తారని తెలిపారు. ఈ ముసాయిదా ఓటర్ల జాబితాపై జూలై 31 నుండి ఆగస్టు 30 వరకు అభ్యంతరాలను స్వీకరించి, నోటీసులు జారీ చేయడం జరుగుతుందన్నారు. ప్రక్రియ అంతా పూర్తయిన తర్వాత అక్టోబర్ 1న అధికారులు తుది జాబితాను విడుదల చేస్తారని వివరించారు. పార్టీ నాయకులు తక్షణమే రెవెన్యూ అధికారులకు పార్టీ నుంచి బాధ్యత వహించే బిఎల్ఏల వివరాలు అందించాలని కోరారు.

# కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యంను తక్షణం తరలించాలి

- **-బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి**
- **-తక్షణమే దాన్యమును కొనుగోలు చేయాలని తహసీల్దార్ కు వినతిపత్రం అందచేత**



చొప్పదండి /కరీంనగర్, మే 20 (అక్షరం న్యూస్ )


చొప్పదండి మండలంలోని ధాన్యం కొనుగోలు కేంద్రాలలో లక్షకు పైగా నింపిన బస్తాలు మరియు ధాన్యం పేరుకుపోయి, దాదాపు 50 శాతం ధాన్యం కేంద్రాల్లోనే ఉండిపోయిందని, ప్రభుత్వం తక్షణం స్పందించి ఈ ధాన్యాన్ని తరలించి రైతులను ఆదుకోవాలని బీజేపీ కిసాన్ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు సింగిరెడ్డి కృష్ణారెడ్డి డిమాండ్ చేశారు. భారతీయ జనతా పార్టీ చొప్పదండి, , రూరల్, టౌన్ బీజేపీ నాయకులు, ప్రజాప్రతినిధులు కలిసి స్థానిక తహశీల్దార్ నవీన్ కుమార్కు బుధవారం (లేదా ఈరోజు) ఒక వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సింగిరెడ్డి కృష్ణారెడ్డి మాట్లాడుతూ అధికార పార్టీ నాయకులు, ప్రభుత్వ అధికారులు ఇస్తున్న హామీలు కేవలం పత్రికా ప్రకటనలకే పరిమితమవుతున్నాయని క్షేత్రస్థాయిలో ధాన్యం తరలింపునకు ఎలాంటి చర్యలు కనిపించడం లేదని ఆరోపించారు. కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యంలో రోజుకు కనీసం 3 శాతం కూడా తరలించడం లేదని,ఇదే పరిస్థితి ఉంటే మరో నెల రోజులైనా ధాన్యం తరలింపు పూర్తి కాదు అని ఆవేదన వ్యక్తం చేసారు. ఈ నెల 25వ తేదీన నూతన వ్యవసాయ కార్తె (రోహిణి) వస్తున్నందున, ఆలోపే ధాన్యం పూర్తిగా తరలించాలని జిల్లా యంత్రాంగం ఆదేశించినా, క్షేత్రస్థాయిలో అది ఎక్కడా అమలు కావడం లేదన్నారు.

జిల్లా వ్యాప్తంగా రైస్ మిల్లర్లు ధాన్య దిగుమతి చేసుకోకపోవడంతో లారీ యజమానులు లారీలు పెట్టడానికి వెనకడుగు వేస్తున్నారు. ప్రభుత్వ సూచనలను మిల్లర్లు పాటించడం లేదు, సరికదా మిల్లర్ల సూచనలనే ప్రభుత్వమే పాటిస్తున్నట్టు కనిపిస్తోందని ఆరోపించారు. ప్రభుత్వం సకాలంలో గోనె సంచులు ఇవ్వకపోవడంతో, దేశాయిపేటలో రైతులే సొంతంగా సంచులు కొనుగోలు చేసుకోవాల్సిన దుస్థితి ఏర్పడిందని

అకాల వర్షాలు పడితే ధాన్యం రంగు మారి అటు రైతులు, ఇటు ప్రభుత్వం ఇద్దరూ నష్టపోయే ప్రమాదం ఉందనీ అయినా సరే అధికారుల్లో చలనం లేకపోవడం దారుణమని వాపోయారు. నాణ్యమైన ధాన్యాన్ని బి గ్రేడ్ లో కొంటుంటే జిల్లా కలెక్టర్ఎందుకు ప్రశ్నించడం లేదన్నారుకరీంనగర్ జిల్లా కలెక్టర్ యుద్ధప్రాతిపదికన మిల్లర్లు, అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యాన్ని తక్షణమే తరలించేలా చర్యలు చేపట్టాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో:బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తుల లక్ష్మీనారాయణ, జిల్లా కార్యదర్శి చేపూరి సత్యనారాయణ, గొల్ల గట్టయ్య

సింగిరెడ్డి భూమిరెడ్డి, ప్రధాన కార్యదర్శులు కొమ్ము రమేష్ ఎడ్ల సురేష్, చల్ల అనుష్, మాజీ ఉపసర్పంచ్లు విలసాగరం అంజయ్య, బైరగొని కిట్టు గౌడ్,సంఘ నరేష్ , కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు కళ్లెం మనిష్ రెడ్డి, పెంచికల రమాదేవి, జొంగోని తిరుపతి గౌడ్, దొంతి సారపు సంపత్, తాటికొండ కుమార్, మంచి కట్ల మల్లేష్, తాడూరి శివకృష్ణ, రాపల్లి శ్రీనివాస్, గుర్రం సమరసింహారెడ్డి, ఒడ్నాల శశిధర్, అమరగుండ తిరుపతి, నెల్లి అనిల్ ,ఊరెళ్ల తిరుపతి, ఒరుగుల తిరుపతి, బైకన్ రాజు బైర మల్లేష్, , కాలోజీ వెంకటరమణ, చుక్క శ్రీకాంత్ , కొత్తూరి అశోక్ అర్ధవెల్లి శ్రీనివాస్,, స్వర్గం కళ్యాణ్, భక్తుల నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# కొమ్ముల సుగుణ--వీరస్వామి జ్ఞాపకార్థం కొప్పూర్ గ్రామానికి ఫ్రీజర్ బాక్స్ విరాళం



హనుమకొండ జిల్లా/భీమదేవరపల్లి/మే 20/ అక్షరం న్యూస్-:

హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలం కొప్పూర్ గ్రామానికి చెందిన కొమ్ముల సుగుణ--వీరస్వామి జ్ఞాపకార్థం వారి కుమారులు ప్రదీప్, ప్రణయ్ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గ్రామానికి ఫ్రీజర్ బాక్స్ను బుధవారం విరాళంగా అందజేశారు.


ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ అత్యవసర పరిస్థితుల్లో గ్రామ ప్రజలకు ఉపయోగపడే విధంగా ఈ సేవా కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మృతదేహాలను భద్రపరిచే సదుపాయాల కొరతను దృష్టిలో ఉంచుకుని ఫ్రీజర్ బాక్స్ను అందించినట్లు పేర్కొన్నారు. సర్పంచ్ గద్ద కుమారస్వామి మాట్లాడుతూ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం సమాజానికి ఉపయోగపడే సేవ చేయడం అభినందనీయమన్నారు. యువత సేవా కార్యక్రమాల్లో ముందుండి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. అనంతరం దాతలను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మిరియాల రాణిరాజు, గ్రామ కార్యదర్శి రత్నకుమారి, మాజీ సర్పంచ్లు గద్ద రాజమణి సమ్మయ్య, కొయ్యడ జనార్ధన్, మాజీ ఉపసర్పంచ్ గద్ద సంపత్, కొమ్ముల రమేష్, గట్ల నర్సింగాపూర్ సర్పంచ్ అజయ్, మాజీ ఎంపిటిసి మండల సురేందర్, కొత్తకొండ నాగరాజు, ప్రజాప్రతినిధులు, గ్రామ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గమ్మ తల్లి ఆశీస్సులు ప్రజలందరికీ ఉండాలి



**స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి**

జనగామ జిల్లా/రఘునాథపల్లి/( అక్షరం న్యూస్)మే 20: దుర్గమ్మ తల్లి ఆశీస్సులు అందరికి ఉండాలని స్టేషన్ ఘనాపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని మండేలగూడెంలో నాలుగు రోజుల పాటు నిర్వహిస్తున్న దుర్గమ్మ తల్లి పండుగ తొమ్మిదవ వార్షికోత్సవ ఉత్సవాలలో భాగంగా మూడవ రోజు బుధవారం దుర్గమ్మ తల్లిని దర్శించుకుని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్వయంగా"జమిడి"క డప్పు వాయించి దుర్గమ్మ తల్లి ఆశీస్సులను పొందారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దుర్గమ్మ తల్లి ఉత్సవాలను అంగరంగ వైభవంగా నిర్వహించడం అభినందనీయమని నిర్వాహక కమిటీ సభ్యులను అబినందించారు. దుర్గమా త ఆశీస్సులతో ప్రజలలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని దుర్గమ్మ తల్లిని వేడుకున్నానని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, సర్పంచ్ డ్యాగల రాజశేఖర్, ఉప సర్పంచ్ బొనాసి కొంరయ్య. ఉత్సవ కమిటీ గౌరవ అధ్యక్షులు ఉత్తేపు సత్యనారయణ, గాదె సుదర్శనం తదితరులు పాల్గొన్నారు



# ట్రంప్ దూకుడుకు సెనెట్ కళ్లెం

**యుద్ధ అధికారాలను పరిమితం చేస్తూ తీర్మానం**

వాషింగ్టన్,మే20 అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ కళ్లెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది. ఫిబ్రవరి చివరిలో ఇజ్రాయెల్‌తో కలిసి ట్రంప్ ఇరాన్ పై యుద్ధానికి దిగారు. యుద్ధంపై ట్రంప్ అధికారాలను పరిమితం చేసేందుకు డెమోక్రట్లు అనేకసార్లు సెనెట్‌లో ఓటింగ్ నిర్వహించారు. అయితే, వారి తీర్మానాలకు తగినంత ఓటింగ్ లభించలేదు. డెమోక్రటిక్ సెనెటర్ టిమ్ కెయిన్ తాజాగా మరోసారి సెనెట్ ముందుకు తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. యుద్ధ ప్రకటన, సైనిక చర్యకు కాంగ్రెస్ నుంచి స్పష్టమైన ఆమోదం లభిస్తే తప్ప.. ఇరాన్ లోపల లేదా దానికి వ్యతిరేకంగా జరిగే ఘర్షణల్లో యూఎస్ దళాలు పాల్గొనకూడదని అందులో తెలిపారు. దీనికి 50 మంది అనుకూలంగా.. 47 మంది వ్యతిరేకంగా ఓట్లు వేశారు. ఈ తీర్మానం ఆమోదంలో నలుగురు రిపబ్లికన్ సభ్యులు కూడా మద్దతుగా ఓటు వేయడం గమనార్హం. కాగా.. ఈ బిల్లు ఆమోదానికి సంబంధించి త్వరలో తుది ఓటింగ్ జరగనుంది. ఇది చట్టంగా మారితే.. కాంగ్రెస్ అధికారికంగా సైనిక దాడి కొనసాగించడానికి అనుమతి ఇచ్చేవరకు ట్రంప్ ఇరాన్‌పై ఎలాంటి దాడులకు దిగకూడదు. ఓటింగ్ సందర్భంగా డెమోక్రటిక్ సెనెట్ చక్ షుమర్ మాట్లాడుతూ.. యుద్ధానికి సంబంధించిన నిర్ణయాలపై కాంగ్రెస్ తిరిగి పర్యవేక్షణ చేపట్టాలన్నారు. 'ఈ అధ్యక్షుడు నిండుగా తూటాలున్న తుపాకీతో ఆడుకుంటున్న చిన్నపిల్లాడిలా ఉన్నాడు' అని వ్యాఖ్యానించారు. అమెరికా- ఇరాన్ మధ్య శాంతి ఒప్పందానికి సంబంధించిన చర్చలు కొనసాగుతోన్న నేపథ్యంలో ఈ పరిణామం చోటుచేసుకోవడం ప్రాధాన్యం సంతరించుకుంది.

# టిడిపి మహానాడులో 19 తీర్మానాలు

- **తెలంగాణకు సంబంధించి రెండు తీర్మానాలు**
- **తీర్మానాల కమిటీ సభ్యుడు సోమిరెడ్డి వెల్లడి**

అమరావతి,మే20 రెండు రోజుల పాటు నిర్వహించే మహానాడులో మొత్తం 19 తీర్మానాలు ప్రవేశపెట్టాలని తీర్మానాల కమిటీ నిర్ణయించిందని సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు. వీటిలో తెలంగాణకు సంబంధించి రెండు తీర్మానాలు ఉంటాయన్నారు. తొలిసారిగా అండమాన్‌కు సంబంధించి ఒక తీర్మానం మహానాడులో ప్రవేశపెట్టనున్నట్లు పేర్కొన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో మహానాడు తీర్మానాల కమిటీ సమావేశం ముగిసింది. ఈ సమావేశానికి తీర్మానాల కమిటీ సభ్యుడు, ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి సహా పలువురు సభ్యులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కీలక నిర్ణయాలను తీసుకున్నట్లు సోమిరెడ్డి తెలిపారు. ఏపీ విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్.. టీడీపీ వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన తర్వాత తొలిసారి నిర్వహిస్తున్న మహానాడు కావడంతో పార్టీ శ్రేణులకు ప్రతిష్టాత్మకంగా మారిందని అన్నారు. ఈ మేరకు మిగతావి ఏపీకి సంబంధించిన తీర్మానాలు ఉంటాయన్నారు. ఈ సందర్భంగా మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి, వైసీపీ పార్టీపై విమర్శలు గుప్పించారు సోమిరెడ్డి. గత రెండేళ్లుగా ఏపీలో పౌరులందరూ స్వేచ్ఛగా జీవిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. విధ్వంసానికి మారుపేరుగా గొడ్డలి పార్టీ మారిందని సోమిరెడ్డి మండిపడ్డారు. రెండేళ్లుగా ఏపీ సాధించిన పెట్టుబడులు గతంలో ఎప్పుడూ రాలేదని కొనియాడారు. సీఎం చంద్రబాబు బ్రాండ్, లోకేశ్ కృషి, పవన్ తోడ్పాటు, కేంద్రం మద్దతుతో ఎన్నడూ లేని విధంగా పెట్టుబడులు సాధించామని పేర్కొన్నారు. నెల్లూరులో మహానాడు నిర్వహించలేకపోయామనే బాధ ఉన్నప్పటికీ.. పొదుపు చర్యల కోసం హైబ్రిడ్ విధానం తప్పలేదని ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి తెలిపారు.

# పాస్టర్ అభినయ్ దర్శన్‌పై దాడి పూర్తి కల్పితం

**8మందిపై కేసు నమోదు చేసినట్లు ఎస్పీ వెల్లడి**

పాడేరు,మే20 పాస్టర్ అభినయ్ దర్శన్‌పై దాడి పూర్తి కల్పితమని అల్లూరి సీతారామరాజు జిల్లా ఎస్పీ అమిత్ బర్దార్ తెలిపారు. కల్పిత దాడి ఘటనలో 8 మందిపై కేసులు నమోదు చేసినట్లు చెప్పారు. ఏ1 పాస్టర్ అభినయ్, ఏ2 బిల్లా కిరణ్, ఏ3 కె.బెన్హర్, ఏ4 భానుప్రసాద్, దాడికి సహకరించిన వసంతకుమార్, ప్రేమ్‌కుమార్, సత్యరాజు, ఇంద్రకుమార్‌పై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. మతవిద్వేషాలు రెచ్చగొట్టే ప్రయత్నం చేశారన్న అభియోగంపై కేసులు పెట్టినట్లు చెప్పారు. అభినయ్‌పై గతంలో వరకట్నం, యువతిని వేధించిన కేసులు ఉన్నాయని తెలిపారు.

# సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం

**విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు**

**నిర్మలా సీతారామన్‌ను కోరిన తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి**

న్యూఢిల్లీ,మే 20 విద్యారంగంలో భారీ పెట్టుబడులు, మూలధన వ్యయాలకు అదనపు ఆర్థిక సాయం అందించాలరి కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌ను తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న భట్టి బుధవారం నిర్మలా సీతారామన్‌తో భేటీ అయ్యారు. రాష్ట్రానికి ఆర్థిక సాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. సాస్కీ పథకం కింద రూ.5వేల కోట్ల ప్రత్యేక సాయం, విద్యారంగంలో పెట్టుబడులకు ఎఫ్ఆర్‌బీఎం మినహాయింపు ఇవ్వాలని కేంద్రమంత్రిని భట్టి విక్రమార్క కోరారు. 2025-26 ఆర్థిక సంవత్సరంలో రాష్ట్రానికి ఇప్పటికే రూ.4,208 కోట్లు మంజూరైన విషయాన్ని ప్రస్తావిస్తూ.. రాష్ట్రంలో కొనసాగుతున్న అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలకు మరింత ఆర్థిక మద్దతు అవసరమన్నారు. నూతనంగా ఏర్పడిన రాష్ట్రాలు వేగంగా అభివృద్ధి చెందుతున్నప్పటికీ.. 2014-2023 మధ్య ప్రత్యేక ప్రయోజన సంస్థల (ఎస్‌పీవీ) ద్వారా తీసుకున్న అప్పుల భారం, వాటి చెల్లింపుల కారణంగా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై ఒత్తిడి పెరిగిందంటూ కేంద్రం దృష్టికి తీసుకెళ్లారు. విద్య, వైద్యం, గ్రామీణ మౌలిక వసతులు, మానవ వనరుల అభివృద్ధి రంగాల్లో తెలంగాణ ప్రభుత్వం భారీ స్థాయిలో పెట్టుబడులు కొనసాగిస్తోందని నిర్మలా సీతారామన్ దృష్టికి భట్టి విక్రమార్క తీసుకెళ్లారు. 'యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్స్' ద్వారా రాష్ట్రంలోని విద్యార్థులకు ప్రపంచ స్థాయి విద్య అందించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. విద్యారంగ అభివృద్ధికి మొత్తం రూ.30,000 కోట్ల పెట్టుబడుల ప్రణాళిక రూపొందించిందని, దీనిలో రూ.21,000 కోట్లతో 105 యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్ల క్యాంపస్‌ల నిర్మాణం, మరో రూ.9,000 కోట్లతో ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, డిగ్రీ కళాశాలలు, సాంకేతిక విద్యాసంస్థలు, డిజిటల్ మౌలిక వసతుల అభివృద్ధి చేపడుతున్నట్లు భట్టి విక్రమార్క వివరించారు.

# ట్రంప్ అధికారాలకు కత్తెర



న్యూఢిల్లీ,మే20 ప్రపంచం అతలాకుతలం అవుతున్నా. .తనకేమీ పట్టనట్టు ట్రంప్ మహాశయుడు ఫిడేల్ వాయిస్తున్నాడు. యుద్ధం ..యుద్ధం అంటూ కలవరిస్తున్నారు. ఇరాన్‌పై దాడులు తప్పవని హెచ్చరిస్తున్నాడు. అయితే పశ్చిమాసియా యుద్ధానికి సంబంధించి తాజాగా తీవ్ర ఉత్కంఠ పరిణామాలు చకచకా చోటుచేసుకున్నాయి. ప్రస్తుతం తెరవెనక సాగుతున్న చర్చల్లో ఒప్పందం కుదరకుంటే... 2-3 రోజుల్లోనే.. లేదంటే వచ్చే వారం ఆరంభంలో తాము ఇరాన్‌పై దాడులతో విరుచుకుపడతామని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. దీంతో మరోమారు ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇప్పటికే అమెరికా సహా అన్ని దేశాలు ఆర్థిక సంక్షోభంలో చిక్కుకున్నా ట్రంప్ మాత్రం పట్టించుకోవడం లేదు. ఈ క్రమంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఇరాన్‌పై ఆయన దూకుడు ప్రవర్తనకు అమెరికా సెనెట్ కళ్ళెం వేసింది. అధ్యక్షుడి యుద్ధ అధికారాలను పరిమితం చేసే తీర్మానానికి తాజాగా ఆమోదం లభించింది. దీంతో అయినా ట్రంప్ దూకుడు ఆగతుందా అన్నది చూడాలి. ఇకపోతే ఇరాన్‌తో భారీస్థాయిలో చర్చలు జరుగుతున్నాయని, అవి సఫలమై.. మా దాడి ప్రణాళిక శాశ్వతంగా అటకెక్కుతుందని ఆశిస్తున్నా అంటూ ట్రంప్ తాజాగా వెల్లడించాక ఈ తీర్మనం వచ్చింది. టెహ్రాన్ చేతికి అణ్వాయుధాలు దక్కకుండా ఉండే ఒప్పందం మాకు ఆమోదయోగ్యమవుతుందని శ్వేతసౌధంలో విలేకర్లతో మాట్లాడుతూ ట్రంప్ పేర్కొన్నారు. ఒకవేళ ఒప్పందం కుదరకపోతే ఇరాన్‌పై భారీ స్థాయిలో వెంటనే దాడులు చేసేందుకు సన్నద్ధంగా ఉండాలని తమ అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. మంగళవారమే భారీ స్థాయిలో దాడులు జరపాలనుకున్నట్లు ట్రంప్ వెల్లడించారు. అయితే అరబ్ దేశాల నేతల విజ్ఞప్తి మేరకు చివరి నిమిషాల్లో ఆ ప్రణాళికను తాత్కాలికంగా పక్కనపెట్టానన్నారు. టెహ్రాన్‌తో చర్చలు సీరియస్‌గా సాగుతున్నాయని, అందరికీ ఆమోదయోగ్యమైన ఒప్పందం కుదిరే అవకాశాలు ఉండటం వల్లే దాడుల నిర్ణయాన్ని ప్రస్తుతానికి ఉపసంహరించుకున్నామని తెలిపారు. ఈ క్రమంలో ట్రంప్ వ్యవహార శైలి చూస్తుంటే ఆయన దేనికైనా తెగిస్తాడని అనుకోవాలి. ఇకపోతే ఇరాన్ కూడా గట్టిగానే సమాధానం ఇస్తోంది. అమెరికా-ఇజ్రాయెల్ మళ్లీ దాడులు చేస్తే.. తాము యుద్ధరంగంలో కొత్త సాధనాలతో, సరికొత్త విధానాల్లో విరుచుకుపడతామని ఇరాన్ హెచ్చరించింది. తమను దిగ్బంధించడం, ఓడించడం ఎవరికీ సాధ్యం కాదని పేర్కొంది. టెహ్రాన్‌లోని వాలియాస్ స్క్వేర్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ఆ దేశ సైన్యాధికారి బ్రిగేడియర్ జనరల్ మహమ్మద్ అక్రమీనియా ఈ వ్యాఖ్యలు చేశారు. తమ సాయుధ దళాలు గతంలో కంటే ఇప్పుడు మరింత బలంగా, సన్నద్ధంగా ఉన్నాయని ఇరాన్ పేర్కొంది. సైన్యం ట్రిగ్గర్‌పై వేలు పెట్టి సిద్ధంగా ఉందని హెచ్చరించింది. అమెరికా అధ్యక్షుడు ట్రంప్, ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహులను హతమారిస్తే.. 58 మిలియన్ డాలర్లు (దాదాపు రూ.560 కోట్లు) బహుమతిగా ఇస్తామని ఇరాన్ త్వరలోనే అధికారికంగా ప్రకటించే అవకాశాలు కనిపిస్తున్నాయి. ఈ మేరకు 'ఇస్లామిక్ రిపబ్లిక్ భద్రతా దళాల ప్రతిచర్య' పేరిట బిల్లును సిద్ధం చేస్తున్నట్లు ఇరాన్ నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ ఛైర్మన్ ఇబ్రహీమ్ అజీజ్ తెలిపారు. దీనిపై త్వరలోనే పార్లమెంటులో ఓటింగ్ నిర్వహిస్తామన్నారు. తమ దేశంలోని బరకాహ్ అణు విద్యుత్కేంద్రంపై ఇటీవల దాడి చేసిన డ్రోన్లు ఇరాక్ భూభాగం నుంచి దూసుకొచ్చాయని యూఏఈ రక్షణ శాఖ మంగళవారం వెల్లడించింది. ఇరాన్ మద్దతున్న షియా మిలీషియాలు వాటిని ప్రయోగించి ఉండొచ్చని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ ఇటీవల చేసిన దాడులు పర్యావరణానికి హానికరంగా మారి, జీవ వైవిధ్యాన్ని దెబ్బతీస్తున్నాయని ఆందోళన వ్యక్తమవుతోంది. ఇరాన్ ఆయిల్ రిఫైనరీపై జరిగిన ఓ దాడితో సముద్ర జలాల్లోకి చమురు చేరి.. అలల ద్వారా పర్షియన్ గల్ఫ్‌లోని శిద్వార్ దీవిపైకి కొట్టుకొచ్చింది. అది జనావాసాల్లేని దీవి. వన్యప్రాణులు చాలానే ఉన్నాయి. చమురు వ్యాప్తితో వాటి మనుగడకు సమస్యలు తలెత్తుతున్నాయి. ఇవన్నీ ఇప్పుడిప్పుడే బయటకు వస్తున్నాయి. అమెరికా దూకుడు తగ్గకుంటే ప్రపంచంలో ఆర్థిక, ఆహార సంక్షోభం తీవ్రం కానుంది. ఇప్పటికే గల్ఫ్ దేశాలు తీవ్ర ఇక్కట్లు ఎదుర్కొంటున్నాయి. ఇది మరింత తీవ్రం అయ్యే ప్రమాదం ఉంటి. ఖతార్ లాంటి దేశాల్లో ఆహార కొరత తీవ్రంగా ఉంది. వారి వ్యాపారాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. ఈ క్రమంలో శాంతి చర్చలకు ప్రపంచ దేశాలు ఒత్తిడి చేయాల్సిన అవసరం ఉంది.

# స్కూల్ బస్సులకు ఫిట్‌నెస్ తప్పనిసరి

**ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన రవాణాశాఖ**

హైదరాబాద్,మే20 రాష్ట్రంలో పాఠశాలలు, విద్యాసంస్థలు జూన్‌లో పునఃప్రారంభం కానున్న నేపథ్యంలో విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు రవాణా శాఖ అధికారులు వెల్లడించారు. విద్యార్థులను రవాణా చేసే అన్ని విద్యాసంస్థల బస్సులు , ఇతర వాహనాలు తప్పనిసరిగా ఫిట్‌నెస్ సర్టిఫికేట్ కలిగి ఉండాలని స్పష్టం చేశారు. ఫిట్‌నెస్ లేని వాహనాలు, అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించుకొని నడుపుతున్న వాహనాలు, భద్రతా ప్రమాణాలు పాటించని వాహనాలపై ప్రత్యేక తనిఖీలు నిర్వహించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. వాహనాలకు చెల్లుబాటు అయ్యే ఫిట్‌నెస్ సర్టిఫికేట్, పర్మిట్, ఇన్సూరెన్స్, కాలుష్య నియంత్రణ సర్టిఫికేట్ కచ్చితంగా ఉండాలని సూచించారు. వాహనాలలో అనుమతించిన సామర్థ్యానికి మించి విద్యార్థులను తరలిస్తే చర్యలు తీసుకుంటామన్నారు. డ్రైవర్లకుడ్రైవింగ్ లైసెన్స్ , అనుభవం , ఫస్ట్ ఎయిడ్ బాక్స్,్ర÷ర్ ఎక్సిటింగ్విషర్, ఎమ్జర్గ÷న్సీ ఎగ్జిట్ వంటి భద్రతా సౌకర్యాలు, విద్యార్థుల భద్రత కోసం అటెండర్‌ను నియమించాలన్నారు. ఫిట్‌నెస్ లేకుండా నడుస్తున్న వాహనాలు లేదా ఓవర్‌లోడ్ చేస్తున్న వాహనాలను వెంటనే సీజ్ చేస్తామన్నారు. అధిక సంఖ్యలో విద్యార్థులను ఎక్కించుకునే వాహనాలలో తమ పిల్లలను పంపవద్దని తల్లిదండ్రులకు రవాణా శాఖ సూచించింది.

# అత్తాపూర్ యువతి కిడ్నాప్ కేసు సుఖాంతం

**ఛేజ్ చేయడంతో పారిపోయిన దుండగులు**

హైదరాబాద్,మే20 అత్తాపూర్‌లో యువతి కిడ్నాప్ కథ సుఖాంతంగా ముగిసింది. ఎట్టకేలకు యువతిని పోలీసులు ట్రేస్ చేశారు. మలక్‌పేట్‌లోని తన ఇంట్లోనే యువతి సేఫ్‌గా ఉన్నట్లు తెలిపారు. ఫోన్ నంబర్ ఆధారంగా యువతిని పోలీసులు గుర్తించారు. అత్తాపూర్ జోయ్ ఆస్పత్రి వద్ద అర్ధరాత్రి యువతి కిడ్నాప్ అవడం సంచలనం సృష్టించింది. ఓ యువతిని కొందరు వ్యక్తులు థార్ కార్‌లో వచ్చి అందరూ చూస్తుండగానే బలవంతంగా కిడ్నాప్ చేశారు. విషయం తెలిసిన వెంటనే అప్రమత్తమైన పోలీసులు రంగంలోకి దిగారు. యువతిని కిడ్నాప్ చేసిన కారును ఛేజ్ చేశారు. అయితే కిడ్నాపర్లు పోలీసులకు చిక్కకుండా పారిపోయారు. కార్‌కు నంబర్ ప్లేట్ లేకపోవడంతో వివరాలు సేకరించడం పోలీసులకు కష్టంగా మారింది. జోయ్ హాస్పిటల్ హౌస్ కీపింగ్ సూపర్వైజర్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా పోలీసులు ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. యువతిని కొందరు వ్యక్తులు బలవంతంగా కారులో ఎక్కించుకుని తీసుకెళ్లారని ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే కిడ్నాప్‌కు ముందు యువతి ఆస్పత్రి పక్కనే ఉన్న రత్నదీప్ సూపర్ మార్కెట్‌కు వెళ్లి అక్కడ కొన్ని వస్తువులను కొనుగోలు చేసి.. ఫోన్ పే ద్వారా డబ్బులు చెల్లించినట్లు పోలీసులు గుర్తించారు. ఆ ఫోన్ నంబర్ ఆధారంగా.. మలక్‌పేటకు చెందిన యువతిగా నిర్ధారించారు. అక్కడకు వెళ్లి చూడగా.. యువతి తన ఇంట్లోనే సేఫ్‌గా ఉన్నట్లు పోలీసులు గుర్తించారు.

# మెడికల్ షాపుల బంద్ విజయవంతం

హైదరాబాద్,మే20 ఆన్‌లైన్ మందుల అమ్మకాల కోసం ప్రవేశపెట్టిన జీవో నంబర్ 817 ను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఆలిండియా ఆర్గనైజేషన్ ఆఫ్ కెమిస్ట్ అండ్ డ్రగ్గిస్ట్ ఇచ్చిన పిలుపు మేరకు దేశవ్యాప్తంగా మెడికల్ దుకాణం బంద్ విజయవంతమైంది. ఈ మేరకు మెడికల్ అసోసియేషన్ సభ్యులు అన్నారు. తెలుగు రాష్ట్రాల్లో మెడికల్ షాపులు బంద్ పాటిస్తూ కొద్దిసేపు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆన్‌లైన్ ద్వారా మందుల విక్రయాలు చేయడం అధికంగా డిస్కౌంట్ ఇవ్వడం ద్వారా నాసిరకమైన మందులు మార్కెట్లో చలామణి అవుతున్నాయని, దీని ద్వారా చిన్న మెడికల్ షాపుల పై తీవ్ర ప్రభావం చూపడంతో ఆర్థికంగా నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు ప్రభుత్వానికి విన్నవించినా పట్టించుకోకపోవడంతో దేశవ్యాప్తంగా మెడికల్ షాపుల బంద్ పాటిస్తున్నామన్నారు. వెంటనే ప్రభుత్వం స్పందించి 817 జీవోను వెంటనే రద్దు చేయాలని వారు డిమాండ్ చేశారు.

# ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దుర్వినియోగం

**ఆందోళన వ్యక్తం చేసిన డిప్యూటి స్పీకర్**

భీమవరం,మే20 ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసుల దుర్వినియోగంపై ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తనపై కొంతమంది ఇప్పటికే ఆరు తప్పుడు కేసులు పెట్టారని ఆరోపించారు. బుధవారం పశ్చిమగోదావరి జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడారు. 'దొంగ ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు పెట్టడం మానేయాలి' అంటూ వ్యాఖ్యానించారు. పాస్టర్ అభినయ్ దర్శన్‌పై కూడా రఘురామ తీవ్ర విమర్శలు చేశారు. 'పాస్టర్ అభినయ్ దర్శన్ మంచి నటుడు. దర్శకత్వం కూడా ఆయనే చేయాలని అనుకున్నాడు. అన్ని వేషాలు ఒకేసారి వేయాలని ప్రయత్నించాడు' అంటూ ఎద్దేవా చేశారు. తాను రెచ్చగొట్టడం వల్లే దాడులు జరుగుతున్నాయని ప్రచారం చేశారని, అలాంటి ఆరోపణలు తనపై రాకుండా పోలీసులు వెంటనే చర్యలు తీసుకున్నారని పేర్కొన్నారు. మత ప్రచారం పేరుతో అనేక నాటకాలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాజోలులో సరెళ్ల విజయ్ ప్రసాద్ దళిత క్రైస్తవ శాంతి ర్యాలీ నిర్వహించారని ప్రస్తావించారు. క్రైస్తవ మతంలోకి మారిన వారికి రిజర్వేషన్లు వర్తించవని సుప్రీంకోర్టు ఇప్పటికే స్పష్టం చేసిందని తెలిపారు. 'ఘర్ వాపసీ ద్వారా తిరిగి హిందూ మతంలోకి రావడానికి అవకాశం ఉంది' అని రఘురామ వ్యాఖ్యానించారు. ఈ అంశంపై సుప్రీంకోర్టులో రెండు పిటిషన్లు దాఖలు చేసినట్లు వెల్లడించారు. గుడి నిర్మాణం పూర్తి చేసే విషయంలో ఎలాంటి ఆలస్యం ఉండదని, చెత్త రాజకీయాలు చేయడం తన స్వభావం కాదని స్పష్టం చేశారు. ఇవాళ కాకపోతే రేపు పాస్టర్ ఆనంద్ సర్టిఫికెట్ రద్దు అవుతుందని అన్నారు. సుప్రీంకోర్టులో తామే గెలుస్తామని.. నిజాలు బయటకు రావడం ఖాయమని రఘురామకృష్ణరాజు ధీమా వ్యక్తం చేశారు.

# కువైట్‌లో చంద్రగిరి మహిళ ఇక్కట్లు

**మహిళను వెనక్కి రప్పించాని సిఎం ఆదేశం**

అమరావతి,మే20 కువైట్‌లో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఆంధ్రప్రదేశ్ మహిళకు రాష్ట్ర ప్రభుత్వం అండగా నిలిచింది. బాధితురాలిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని ఆంధప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయడు ఆదేశించారు. చంద్రగిరి మండలం తొండవాడ గ్రామానికి చెందిన భాగ్యవతి ఉపాధి కోసం ఫిబ్రవరిలో కువైట్‌కు వెళ్లగా, అక్కడ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఓ వీడియో విడుదల చేసింది. గృహ సహాయకురాలిగా పనిచేస్తున్న తనకు సంబంధిత ఏజెంట్లు సరైన ఉద్యోగ వీసా కల్పించలేదని ఆవేదన వ్యక్తం చేసింది. తాను శారీరక, మానసిక వేధింపులకు గురవుతున్నట్లు వీడియో ద్వారా తెలిపింది. స్వదేశానికి పంపాలంటే డబ్బులు చెల్లించాలని ఏజెంట్లు ఒత్తిడి చేస్తున్నారని పేర్కొంది. ఈ ఘటనపై వచ్చిన మీడియా కథనాలకు ముఖ్యమంత్రి కార్యాలయం వెంటనే స్పందించింది. బాధితురాలిని సురక్షితంగా స్వదేశానికి తీసుకురావాలని సీఎం చంద్రబాబు అధికారులను ఆదేశించారు. సీఎం సూచనలతో వెంటనే స్పందించిన ఏపీ ఎన్ఆర్టీ అధికారులు కువైట్‌లోని భారత రాయబార కార్యాలయంతో సంప్రదింపులు ప్రారంభించారు. భాగ్యవతి భద్రతకు ప్రాధాన్యం ఇస్తూ ఆమెను త్వరితగతిన స్వదేశానికి రప్పించే చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. అలాగే ఈ ఘటనలో సంబంధిత ఏజెంట్ల పాత్రపై విచారణ జరపాలని సీఎం ఆదేశించారు. అవసరమైతే న్యాయపరమైన చర్యలు కూడా తీసుకోవాలని అధికారులకు సీఎం చంద్రబాబు సూచించారు. ఇక తిరుపతి జిల్లా యంత్రాంగం బాధితురాలి

కుటుంబ సభ్యులతో నిరంతరం సంప్రదింపుల్లో ఉంది. చంద్రగిరి పోలీసులు కూడా కుటుంబానికి భరోసా కల్పిస్తూ, భాగ్యవతి సురక్షితంగా తిరిగి వచ్చే వరకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ ఘటన మరోసారి విదేశీ ఉద్యోగాల పేరుతో జరుగుతున్న మోసాలపై ఆందోళన వ్యక్తం చేస్తోంది. విదేశాలకు వెళ్లే ముందు అధికారిక అనుమతులు, వీసా వివరాలు పూర్తిగా పరిశీలించాలని అధికారులు సూచిస్తున్నారు.

# కోహ్లీని చూసి నేర్చుకోండి..




## ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్

ఇండియన్ ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ జరుగుతున్న సమయంలో క్రికెటర్లు సోషల్ మీడియా యాక్టివిటీస్ కంటే కూడా ఆన్-ఫీల్డ్ పర్ఫార్మెన్స్ కే ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలని ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్ స్పష్టం చేశారు. ఆటగాళ్లు రీల్స్ చేయడం, బిహైండ్ ది సీన్స్ కంటెంట్ తయారు చేయడంలో సమయాన్ని వృథా చేయకుండా క్రికెట్ పైనే పూర్తిగా దృష్టి పెట్టాలని ఆయన సూచించారు. ఆధునిక క్రీడల్లో సోషల్ మీడియా అనేది ఒక ముఖ్యమైన భాగంగా మారినప్పటికీ, ఐపీఎల్ లాంటి పెద్ద టోర్నమెంట్లలో అది ఆటగాళ్లకు ఒక డిస్ట్రాక్షన్‌గా మారకుండా చూసుకోవాల్సిన బాధ్యత వారిపైనే ఉందని ధుమాల్ నొక్కి చెప్పారు. ఈ మేరకు ఆయన ఆటగాళ్ల ప్రవర్తనపై కొన్ని కీలక మార్గదర్శకాలను పంచుకున్నారు. తాజాగా ఒక వార్తా సంస్థతో మాట్లాడిన ఐపీఎల్ చైర్మన్ అరుణ్ ధుమాల్, స్టార్ బ్యాటర్ విరాట్ కోహ్లీని ఈ సందర్భంగా ఒక పర్ఫెక్ట్ ఉదాహరణగా పేర్కొన్నారు. విరాట్ కోహ్లీకి ప్రపంచవ్యాప్తంగా సోషల్ మీడియాలో కోట్ల మంది ఫాలోవర్లు ఉన్నప్పటికీ, ఆయన మైదానంలో ఉన్నప్పుడు కేవలం ఆటపైనే వంద శాతం ఫోకస్ పెడతారని గుర్తు చేశారు. కోహ్లీ తన అద్భుతమైన ప్రదర్శనల ద్వారానే ఎప్పుడూ రిజల్ట్స్ సాధించాడని, సోషల్ మీడియా రీల్స్ ద్వారా కాదని ఆయన స్పష్టం చేశారు. క్రికెటర్లు రీల్స్ లాంటి వర్చువల్ విషయాల కంటే రియాలిటీ పైనే ఫోకస్ పెట్టాలని హితవు పలికారు. టోర్నమెంట్ జరుగుతున్నంత కాలం ఆటగాళ్లు ఇలాంటి రీల్స్ చేయడానికి దూరంగా ఉండటమే మంచిదని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రస్తుత ఐపీఎల్ 2026 సీజన్ లో క్రికెటర్ల సోషల్ మీడియా యాక్టివిటీస్ పై తీవ్రమైన చర్చ జరుగుతున్న నేపథ్యంలో చైర్మన్ చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఇటీవల పంజాబ్ కింగ్స్ బౌలర్ అర్ష్‌దీప్ సింగ్ తోటి ఆటగాళ్లతో చేసిన బిహైండ్ ది సీన్స్ వ్లాగింగ్ కంటెంట్ పై బీసీసీఐ ఆయనను హెచ్చరించినట్లు వార్తలు వచ్చాయి. హైదరాబాద్‌కు ప్రయాణిస్తున్న సమయంలో అర్ష్‌దీప్ తీసిన ఒక ట్రావెల్ వ్లాగ్ లో సహచర ఆటగాడు యుజ్వేంద్ర చాహల్ వేపింగ్ చేస్తూ కనిపించడం సోషల్ మీడియాలో వైరల్ అయింది. తీవ్ర వివాదానికి దారితీసిన ఆ క్లిప్‌ను ఆ తర్వాత ఒరిజినల్ వీడియో నుండి ఎడిట్ చేసి తొలగించారు. మరో ఘటనలో స్నాప్‌చాట్ లో పోస్ట్ చేసిన ఒక వీడియోలో తిలక్ వర్మను ఉద్దేశించి అర్ష్‌దీప్ చేసిన కొన్ని కామెంట్లు కూడా నెటిజన్ల నుండి తీవ్ర విమర్శలను ఎదుర్కొన్నాయి. వరుస సోషల్ మీడియా వివాదాలు ఐపీఎల్ సీజన్ లో ఆటగాళ్ల ఆన్‌లైన్ ప్రవర్తనపై మళ్లీ అందరి దృష్టి పడేలా చేశాయి. ఇలాంటి సంఘటనలను అరికట్టడానికి ఈ నెల ప్రారంభంలోనే బీసీసీఐ అన్ని 10 ఐపీఎల్ ఫ్రాంచైజీలకు కొత్త ఆపరేషనల్, సెక్యూరిటీ గైడ్‌లైన్స్‌ను పంపించింది. ఈ అడ్వైజరీలో ఆటగాళ్ల సోషల్ మీడియా ప్రవర్తన, యాంటీ కరప్షన్ ప్రోటోకాల్స్, హోటళ్లు అలాగే విమాన ప్రయాణాల్లో స్మోకింగ్ మరియు వేపింగ్ లపై ఉన్న నిషేధాల గురించి స్పష్టంగా పేర్కొన్నారు. టోర్నమెంట్ సమయంలో ఆటగాళ్ల క్రమశిక్షణను కాపాడటానికి ఫ్రాంచైజీలు కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని బోర్డు సూచించింది. ఇకనైనా ప్లేయర్స్ సోషల్ మీడియాను పక్కన పెట్టి కేవలం క్రికెట్ పైనే దృష్టి పెడతారని యాజమాన్యం భావిస్తోంది.


# కేకేఆర్ పోటీలోనే.. 4 వికెట్ల తేడాతో ముంబైపై గెలుపు

కోల్‌కతా : ఐపీఎల్ 19వ సీజన్‌లో ఇప్పటికే మూడు జట్లు ప్లేఆఫ్స్ చేరుకోగా.. నాలుగో బెర్తు కోసం కోల్‌కతా నైట్ రైడర్స్ (కేకేఆర్) బలంగా పోటీపడుతోంది. ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ఆకట్టుకున్న ఆ జట్టు ఈడెన్ గార్డెన్స్‌లో బుధవారం జరిగిన మ్యాచ్‌లో 4 వికెట్ల తేడాతో ముంబై ఇండియన్స్‌పై గెలిచి రేసులో నిలిచింది. 13 మ్యాచ్‌ల్లో 13 పాయింట్లతో ఆరో స్థానానికి చేరుకుంది. వర్షం అంతరాయం కలిగించిన ఈ పోరులో తొలుత ముంబై 20 ఓవర్లలో 147/8 స్కోరు చేసింది. కార్బిన్ బాష్ (18 బంతుల్లో 3 ఫోర్లు, 2 సిక్సర్లతో 32 నాటౌట్) టాప్ స్కోరర్. ఆరంభంలో ఆ టీమ్ టాపార్డర్ తేలిపోయింది. కామెరాన్ గ్రీన్ (2/23) దెబ్బకు ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ (6), నమన్ ధీర్(0)మూడో ఓవర్లోనే పెవిలియన్ బాట పట్టగా.. రెండు సిక్సర్లతో అలరించిన హిట్‌మ్యాన్ రోహిత్ శర్మ (15) ఎక్కువసేపు క్రీజులో ఉండలేకపోయాడు.



రోహిత్‌తో పాటు సూర్యకుమార్ (15)ను సౌరభ్ దూబే (2/34) వరుస ఓవర్లలో పెవిలియన్ చేర్చడంతో ముంబై 41/4తో కష్టాల్లో పడింది. ఈ దశలో వర్షంతో రావడంతో ఆట ఆగినా.. తిరిగి మొదలైన తర్వాత తిలక్ వర్మ (20), కెప్టెన్ హార్దిక్ పాండ్యా (26) వేగంగా ఆడలేకపోయారు. చివర్లో విల్ జాక్స్ (14), దీపక్ చహర్ (10)తో కలిసి బాష్ వేగంగా ఆడటంతో ముంబై ఆమాత్రం స్కోరు చేసింది. అనంతరం మనీశ్ పాండే (45), రోవ్‌మన్ పావెల్ (40) మెరపులతో కేకేఆర్ 18.5 ఓవర్లలో 148/6 స్కోరు చేసి గెలిచింది. కార్బిన్ బాష్ (3/30) మూడు వికెట్లు పడగొట్టాడు. ఓపెనర్ ఫిన్ అలెన్ (8), కామెరాన్ గ్రీన్ (4) నిరాశ పరిచినా.. రహానె(21), పావెల్‌తో కలిసి కీలక భాగస్వామ్యాలు జోడించిన పాండే కోల్‌కతా విజయం ఖాయం చేశాడు. 24న జరిగే తమ ఆఖరి పోరులో ఢిల్లీపై నెగ్గడంతో పాటు రాజస్థాన్, పంజాబ్ తమ ఆఖరి మ్యాచ్‌ల్లో ఓడితేనే కేకేఆర్ ప్లేఆఫ్స్ చేరుకుంటుంది.

# గిల్ వైఖరిపై రిషభ్ పంత్ సోదరి తీవ్ర అసంతృప్తి



టీమిండియా సీనియర్ ఆటగాళ్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్ వైదొలిగిన తర్వాత టెస్టు జట్టు భవిష్యత్తు నాయకుడిగా రిషభ్ పంత్‌ను భావించారు. ఇందులో భాగంగానే అతడికి వైస్ కెప్టెన్సీ బాధ్యతలు కూడా అప్పగించారు. అయితే, అఫ్ఘానిస్థాన్‌తో జరగబోయే ఏకైక టెస్ట్ మ్యాచ్ కోసం ప్రకటించిన జట్టులో పంత్ స్థానంలో కేఎల్ రాహుల్‌ను వైస్ కెప్టెన్‌గా బీసీసీఐ నియమించింది. కేవలం ఫామ్ లేమి వల్లే పంత్‌ను తొలగించారని భావిస్తున్న తరుణంలో, దీని వెనుక కెప్టెన్ శుభ్‌మన్ గిల్ రాజకీయాలు ఉన్నాయంటూ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ వైరల్ అయ్యింది. పంత్ భవిష్యత్తులో తనకు ఎక్కడ పోటీగా మారుతాడోనని, గిల్ కావాలనే వెనుకనుంచి చక్రం తిప్పి వయసు పైబడిన కేఎల్ రాహుల్‌ను వైస్ కెప్టెన్ స్థానంలో కూర్చోబెట్టాడనేది ఆ పోస్ట్ సారాంశం. సాధారణ అభిమానులు చేసే ఇలాంటి ఆరోపణలను అంతా కొట్టిపారేసేవారే, కానీ ఈ వివాదానికి రిషభ్ పంత్ సొంత సోదరి సాక్షి పంత్ తోడవడంతో కథ సరికొత్త మలుపు తిరిగింది. గిల్‌ను విమర్శిస్తూ ఇన్‌స్టాగ్రామ్‌లో వచ్చిన ఒక రీల్‌ను సాక్షి పంత్ లైక్ చేయడం సోషల్ మీడియాలో దావానలంలా వ్యాపించింది. పంత్ కుటుంబం కూడా గిల్ వైఖరిపై తీవ్ర అసంతృప్తితో ఉందనడానికి ఇదే నిదర్శనమని అభిమానులు భావిస్తున్నారు. అయితే ఈ రచ్చపై అటు పంత్ కానీ, ఇటు సాక్షి కానీ ఇప్పటివరకు ఎలాంటి అధికారిక వివరణ ఇవ్వలేదు. సాక్షి పంత్ చేసిన ఆ ఒక్క లైక్‌తో సోషల్ మీడియా వేదికగా పంత్, గిల్ అభిమానుల మధ్య పెద్ద యుద్ధమే నడుస్తోంది. టెస్ట్ క్రికెట్‌లో అద్భుతమైన రికార్డు ఉన్న పంత్‌ను వైస్ కెప్టెన్సీ నుంచి తొలగించడం ముమ్మాటికీ అన్యాయమని కొందరు వాదిస్తుంటే, గత కొంతకాలంగా ఇంగ్లాండ్ పర్యటన మినహా మిగిలిన సిరీస్‌లలో పంత్ ఘోరంగా విఫలమయ్యాడని, అందుకే సెలక్టర్లు సరైన నిర్ణయం తీసుకున్నారని మరికొందరు సమర్థిస్తున్నారు. మరోవైపు గిల్‌ను బద్నాం చేయడానికి కావాలనే ఇలాంటి కుట్రలు పన్నుతున్నారంటూ గిల్ అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వరల్డ్ టెస్ట్ ఛాంపియన్‌షిప్‌తో సంబంధం లేకపోయినప్పటికీ, జూన్ 6 నుంచి చండీగఢ్‌లోని ముల్లాన్‌పూర్ వేదికగా అఫ్ఘానిస్థాన్‌తో జరగనున్న ఏకైక టెస్ట్ మ్యాచ్ కోసం బీసీసీఐ పూర్తిస్థాయి బలమైన జట్టును ఎంపిక చేసింది. ఈ జట్టుకు శుభ్‌మన్ గిల్ కెప్టెన్‌గా వ్యవహరించనుండగా, దేశవాళీ క్రికెట్‌లో అదరగొట్టిన దేవదత్ పడిక్కల్‌తో పాటు హర్ష్ దూబే, గుర్నూర్ బ్రార్ వంటి కుర్రాళ్లకు తొలిసారి చోటు దక్కింది. జస్ప్రీత్ బుమ్రా, రవీంద్ర జడేజాలకు పనిభారం తగ్గించేందుకు విశ్రాంతి కల్పించారు. మైదానంలో ఆట కంటే కూడా ఇప్పుడు టీమిండియా డ్రెస్సింగ్ రూమ్ రాజకీయాలు, ఆటగాళ్ల మధ్య విభేదాలు బయటకు రావడం భారత క్రికెట్ ప్రేమికులను ఆందోళనకు గురిచేస్తోంది. కెప్టెన్సీ రేసు కోసం ఆటగాళ్ల మధ్య ఇలాంటి ప్రచ్ఛన్న యుద్ధాలు నడవడం జట్టు సమగ్రతను దెబ్బతీసే ప్రమాదం ఉంది. మరి ఈ వివాదంపై బీసీసీఐ పెద్దలు లేదా సదరు ఆటగాళ్లు స్పందించి చెక్ పెడతారేమో చూడాలి.

# ఒక్క స్థానం కోసం 5 జట్ల మధ్య భీకర పోరు




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 2026 ప్లే ఆఫ్స్ రేసు రసవత్తరంగా మారింది. లీగ్ దశ 24న ముగుస్తుంది. ఇప్పటి వరకు ఆర్సీబీ, గుజరాత్ టైటాన్స్, సన్ రైజర్స్ హైదరాబాద్ జట్లు ప్లే ఆఫ్స్‌కు అర్హత సాధించాయి. ప్లే ఆఫ్స్ చేరే నాలుగో జట్టు ఏదో తేలాల్సి ఉంది. మిగిలిన ఆ ఒక్క స్థానం కోసం ఏకంగా 5 జట్లు పోటీ పడుతున్నాయి. ప్లే ఆఫ్స్‌లో మిగిలి ఉన్న నాలుగో బెర్త్ కోసం రాజస్తాన్ రాయల్స్, పంజాబ్ కింగ్స్, చెన్నై సూపర్ కింగ్స్, కేకేఆర్, ఢిల్లీ క్యాపిటల్స్ మధ్య పోటీ నెలకొని ఉంది. లక్నోపై నెగ్గిన రాజస్తాన్ రాయల్స్ 14 పాయింట్లతో నాలుగో స్థానానికి చేరుకోగా.. పంజాబ్ కింగ్స్ 13 పాయింట్లతో ఐదో స్థానంలో ఉంది. ఇక చెన్నై సూపర్ కింగ్స్, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు చెరో 12 పాయింట్లతో ఉండగా.. కేకేఆర్ 11 పాయింట్లతో ఉంది.రాజస్తాన్, పంజాబ్, చెన్నై, ఢిల్లీ జట్లకు ఒక్కో మ్యాచ్ మిగిలి ఉండగా.. కేకేఆర్‌కు రెండు మ్యాచ్‌లు మిగిలి ఉన్నాయి. ప్లే ఆఫ్స్‌లో మిగిలి ఉన్న నాలుగో బెర్త్ ఈ ఐదు జట్లలో ఒకదానికి దక్కే ఛాన్స్ ఉంది. అధికారికంగా 5 జట్లు రేసులో ఉన్నా.. ప్రస్తుతం ఉన్న ఫామ్‌ను బట్టి చూస్తే ప్లే ఆఫ్స్ చేరే అవకాశాలు ఒక జట్టుకే ఎక్కువగా ఉన్నాయి.రాజస్థాన్ రాయల్స్ 14 పాయింట్లతో ప్రస్తుతం 4వ స్థానంలో ఉంది. ఒక మ్యాచ్ మిగిలి ఉంది. ముంబై ఇండియన్స్‌తో మే 24న పోరు ఉంది. ఇందులో నెగ్గితే ఇతర జట్ల ఫలితాలతో సంబంధం లేకుండా రాజస్తాన్ రాయల్స్ నేరుగా ప్లే ఆఫ్స్ చేరుతుంది. అయితే ముంబైని ఓడించడం అంత సులభం కాదు. ఇక 5వ స్థానంలో ఉన్న పంజాబ్ కింగ్స్ ప్రస్తుతం 13 పాయింట్లతో ఉన్నాయి. పంజాబ్ కింగ్స్ తన చివరి మ్యాచ్‌ను ఈ నెల 23న లక్నో సూపర్ జెయింట్స్‌తో ఆడనుంది. ఇందులో నెగ్గితే 15 పాయింట్లకు చేరుకుంటుంది. అప్పుడు చెన్నై, ఢిల్లీ క్యాపిటల్స్ జట్లు తమ చివరి మ్యాచ్‌ల్లో నెగ్గినా ప్లే ఆఫ్స్‌కు చేరవు. ఎందుకంటే చెన్నై, ఢిల్లీ జట్లు చివరి మ్యాచ్‌ల్లో నెగ్గితే 14 పాయింట్లకు చేరుకుంటాయి. కానీ, పంజాబ్ ఖాతాలో 15 పాయింట్లు ఉంటాయి.ఇక కేకేఆర్ ప్లే ఆఫ్స్ చేరాలంటే చివరి రెండు మ్యాచ్‌ల్లో తప్పక నెగ్గాల్సి ఉంది. ముంబైతో ఈ నెల 20న ఆడనుంది. అనంతరం 24న ఢిల్లీ క్యాపిటల్స్‌తో తలపడనుంది. ఈ రెండు మ్యాచ్‌ల్లో కేకేఆర్ నెగ్గాలి. ఒక్క దాంట్లో ఓడినా ప్లే ఆఫ్స్ నుంచి తప్పుకుంటుంది. గెలిచిన తర్వాత కూడా పంజాబ్ కింగ్స్, రాజస్థాన్ రాయల్స్ ఫలితాలపై ఆధారపడాల్సి ఉంటుంది.ప్రస్తుతం ఉన్న పరిస్థితులను చూస్తే.. పంజాబ్ కింగ్స్‌కు ప్లే ఆఫ్స్ చేరేందుకు ఎక్కువ అవకాశాలు ఉన్నాయి. ఎందుకంటే ఆ జట్టు లక్నోతో ఆడాల్సి ఉంది. ఇక రాజస్తాన్ రాయల్స్ ముంబైతో.. కేకేఆర్ ముంబై, ఢిల్లీ జట్లతో.. చెన్నై సూపర్ కింగ్స్ గుజరాత్ టైటాన్స్‌లతో ఆడాల్సి ఉంది. పంజాబ్ గెలిస్తే..చెన్నై, ఢిల్లీ జట్లు ఎలిమినేట్ అవుతాయి.

## వైభవ్ పలు రికార్డులు నమోదు





రాజస్థాన్ చిచ్చరపిడుగు వైభవ్ సూర్యవంశీ మరో సంచలన ఇన్నింగ్స్?తో ట్రెండింగ్?లోకి వచ్చాడు. తాజాగా లఖ్?నవూ సూపర్ జెయింట్స్?తో మ్యాచ్?లో 38 బంతుల్లోనే 93 పరుగులు బాది విజయంలో కీలక పాత్ర పోషించాడు. దీంతో అతడికి ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ క్రమంలోనే వైభవ్ పలు రికార్డులు నమోదు చేశాడు.అయితే ఐపీఎల్?లో తొలి సీజన్ నుంచి ఆడుతున్న విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మకు సైతం ఏ ఎడిషన్?లోనూ ఈ ఫీట్ సాధ్యం కాలేదు. ఈ స్టార్ క్రికెటర్లు తమతమ కెరీర్?లో ఐపీఎల్?లో సింగిల్ ఎడిషన్?లో 50 సిక్స్?లు బాదలేదు. కానీ, పట్టుమని పాతిక మ్యాచ్?లు కూడా ఆడని వైభవ్ తన కెరీర్?లో రెండో సీజన్?లోనే ఈ అరుదైన ఫీట్ సాధించాడు. ప్రస్తుత ఎడిషన్?లో వైభవ్ తాజా మ్యాచ్?తో 500 పరుగుల మార్క్ దాటేశాడు. ఇప్పటిదాకా 13 మ్యాచ్?ల్లో 579 పరుగులు చేసిన అతడు టాప్?లో కొనసాగుతున్నాడు. దీంతో ప్రపంచంలోని ఏ టీ20 లీగ్?లో అయినా 500ం పరుగుల మార్క్ టచ్ చేసిన అతిచిన్న వయసున్న క్రికెటర్?గా రికార్డ్ కొట్టాడు. ఇది ఐపీఎలే కాదు, వరల్డ్ రికార్డ్ కూడా. ప్రస్తుతం అతడి వయసు 15ఏళ్లు. ఈ సీజన్?లో వైభవ్ క్రీజులోవచ్చుడంటే చాలు ఫోర్లు, సిక్సులతో తొలి ఓవర్ నుంచే బాదడం షురూ చేస్తున్నాడు. దీంతో ఐపీఎల్ చరిత్రలో అత్యధిక స్ట్రైక్ రేట్?తో 500ం పరుగులు చేసిన రికార్డు కొట్టాడు. ప్రస్తుతం అతడి స్ట్రైక్ రేట్ 233గా ఉంది. ఇదివరకు ఈ రికార్డు కోల్?కతా నైట్?రైడర్స్ ఆండ్రీ రస్సెల్ 205 (2019 లో) స్ట్రైక్ రేట్? పేరిట ఉండేది. ఈ లిస్ట్?లో వరుసగా అభిషేక్ శర్మ 202, నికోలస్ పూరణ్ 196 (2025లో), ట్రావిస్ హెడ్ (2024లో) 192 స్ట్రైక్ రేట్?తో ఉన్నారు 13 మ్యాచ్?ల్లో వైభవ్ 579 పరుగులు చేశాడు. ఇందులో 50 ఫోర్లు, 53 సిక్స్?లు ఉండడం విశేషం. అంటే బౌండరీలతోనే వైభవ్? 518 రన్స్ సాధించడన్నమాట! ఈ సీజన్?లో అత్యధిక పరుగులు చేసిన బ్యాటర్?గా వైభవ్ టాప్?లో కొనసాగుతున్నాడు.

## తారక్‌కు అభినందనల వెల్లువ



మే20న ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా సోషల్ మీడియాలో సందడి నెలకొంది. ఇప్పటికే ఎన్నో రోజుల ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్ పెడుతూ.. ప్రశాంత్‌నీల్ 'డ్రాగన్' గ్లింప్స్‌తో ఫుల్ ట్రీట్ ఇచ్చారు. మరోవైపు ఎన్టీఆర్– త్రివిక్రమ్ కాంబోలో రానున్న 'గాడ్ ఆఫ్ వార్'గా ప్రచారంలో ఉన్న సినిమాకు సంబంధించి నాగవంశీ అప్‌డేట్ ఇచ్చారు. త్వరలోనే షూటింగ్ సెట్‌లో కలుద్దామంటూ ఆయన విషెస్ చెప్పారు. దీంతో ఈ సినిమా చిత్రీకరణ త్వరలోనే ప్రారంభం కానున్నట్లు తెలుస్తోంది. ఇక అభిమానులు, సెలబ్రిటీలు తారక్‌కు శుభాకాంక్షలు చెబుతూ ఫొటోలు పంచుకుంటున్నారు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్‌కి జన్మదిన శుభాకాంక్షలు. ఒక గొప్ప వారసత్వాన్ని నిలబెట్టుకోవడం అంత సులభం కాదు. కానీ మీరు దానిని ఎంతో గౌరవంతో, వినయంతో, అసాధారణమైన ప్రతిభతో ముందుకు తీసుకెళ్తున్నారు. మీ వ్యక్తిత్వం ఎంత గొప్పదో చెప్పడానికి అదే నిదర్శనం. 'డ్రాగన్' గ్లింప్స్ అద్భుతమైన మాస్ విందులా ఉంది. మీరు ఇలాగే కోట్ల మంది హృదయాల్లో ఉంటూ బాక్సాఫీస్‌ను ఒక నిజమైన బాద్‌షాగా ఏలాలని కోరుకుంటున్నాన అంటూ శ్రీను వైట్ల పోస్ట్ చేశారు. హ్యాపీ బర్త్‌డే డియర్ తారక్. హద్దులు దాటి కీర్తిని సొంతం చేసుకున్న ఓ శక్తి ఇప్పుడు మరో గొప్ప ప్రపంచంతో మీ ముందుకు వస్తోంది. డ్రాగన్ గ్లింప్స్ అదిరిపోయింది అంటూ గోపీచంద్ మలినేని శుభాకాంక్షలు తెలిపారు. నాకెంతో ఇష్టమైన వ్యక్తి. నేను అభిమానించే నా హీరో ఎన్టీఆర్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. లవ్ యూ కన్నా.. అంటూ నటి ఖుష్బూ విషెస్ చెప్పారు. హ్యాపీ బర్త్‌డే తారక్. నువ్వు ఆనందంగా ఉండాలని ఎన్నో మధురమైన జ్ఞాపకాలను సొంతం చేసుకోవాలని కోరుకుంటున్నా. డ్రాగన్ గ్లింప్స్ అద్భుతంగా ఉంది అంటూ నారా రోహిత్ ఆనందం పంచుకున్నారు. పవర్‌హౌస్, నా రావణ.. తారక్‌కు పుట్టినరోజు శుభాకాంక్షలు. మీరు మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటున్నాను. 'డ్రాగన్' గ్లింప్స్ చాలా బాగుంది. మీ డ్యాషింగ్ లుక్ నాకు బాగా నచ్చింది. కచ్చితంగా చాలా పెద్ద హిట్ అవుతుందని బాబీ శుభాకాంక్షలు తెలిపారు.

## డ్రాగన్‌లో ఎన్టీఆర్ పేరు..లూగర్




అగ్ర దర్శకుడు ప్రశాంత్ నీల్, యంగ్ టైగర్ ఎన్టీఆర్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ మూవీ 'డ్రాగన్' ఫస్ట్ గ్లింప్స్ ఎన్టీఆర్ పుట్టినరోజు సందర్భంగా విడుదలై సోషల్ మీడియాను షేక్ చేస్తోంది. ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. అయితే ఈ గ్లింప్స్‌లో అందరి దృష్టిని ఆకర్షించిన ప్రధాన అంశం ఎంటంటే.. ఎన్టీఆర్ క్యారెక్టర్ పేరు 'లూగర్'. ప్రశాంత్ నీల్ తన సినిమాల్లో హీరోల పేర్లను చాలా పవర్‌ఫుల్‌గా డిజైన్ చేస్తాడన్న సంగతి తెలిసిందే. కేజీఎఫ్ లో 'రాకీ', సలార్ లో 'దేవా' అలాగే ఈ సినిమాలో ఎన్టీఆర్ పాత్రకు 'లూగర్' అనే వెరైటీ పేరు పెట్టడం వెనుక ఒక బలమైన కారణం ఉన్నట్లు తెలుస్తుంది. ఈ విషయంపై చిత్రబృందం స్పందించకపోగా.. 'లూగర్' అనే పదానికి గూగుల్, వీకిపిడియాలో ఒక అర్థం కనిపిస్తుంది. అది ఏంటి అనేది చూసుకుంటే. 'లూగర్' అనేది ఒక క్లాసిక్ జర్మన్ పిస్టల్ (తుపాకీ) పేరు అని తెలుస్తుంది. వరల్డ్ వార్ సమయంలో జర్మనీ సైన్యం ఉపయోగించిన ఈ లూగర్ పిస్టల్.. అత్యంత ఖచ్చితమైన లక్ష్యానికి, ప్రాణాంతకమైన వేగానికి, క్రూరత్వానికి మారుపేరని సమాచారం. సినిమాలో ఎన్టీఆర్ పాత్ర కేవలం ఒక సాధారణ మనిషిలా కాకుండా, ఒక లోడెడ్ గన్‌లా.. శత్రువులను వేటాడే ఒక ప్రాణాంతక ఆయుధంలా ఉండబోతోంది. అందుకే ప్రశాంత్ నీల్ ఈ పేరును ఎంచుకున్నట్లు సమాచారం. ఈ సినిమాలో ఎన్టీఆర్ 'ఆఫ్ఘన్ ట్రేడింగ్ కంపెనీ'కి చెందిన 'అసాసిన్–ఇన్–చీఫ్' ప్రధాన షార్ప్ షూటర్గా కనిపిస్తున్నారు. 1967 కాలానికి చెందిన అంతర్జాతీయ ఓపియం (నల్లమందు) వ్యాపారం, స్మగ్లింగ్ మాఫియా నేపథ్యంలో ఈ పీరియడ్ యాక్షన్ డ్రామా తెరకెక్కుతోంది. బ్రిటిష్ వారు భారతదేశాన్ని విడిచి వెళ్ళిన తర్వాత ఓపియం వ్యాపారం 'ఆఫ్ఘన్ ట్రేడింగ్ కంపెనీ', 'గోల్డెన్ ట్రేడింగ్ కంపెనీ'లుగా విడిపోతుంది. ఈ క్రమంలో జరిగే రక్తపాతం, మాఫియా యుద్ధాల చుట్టూ కథ తిరుగుతుంది. ఈ సినిమాలో ఎన్టీఆర్ సరసన రుక్మిణీ వసంత నటిస్తుండగా.. నార్కోటిక్స్ బ్యూరో చీఫ్ 'రఘువీర్ రాథోడ్' పాత్రలో బాలీవుడ్ స్టార్ అనిల్ కపూర్ నటిస్తున్నారు. మైత్రీ మూవీ మేకర్స్, ఎన్టీఆర్ ఆర్ట్స్ సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ భారీ చిత్రం జూన్ 11, 2027 న ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది.

# డ్రాగన్ గ్లింప్స్ రిలీజ్

### సోషల్ మీడియాలో షేక్

దర్శకుడు ప్రశాంత్ నీల్, తారక్ కాంబినేషన్‌లో వస్తున్న మోస్ట్ అవేటెడ్ పాన్ ఇండియా ప్రాజెక్ట్ టైటిల్‌ను చిత్ర యూనిట్ అధికారికంగా ప్రకటిస్తూ పవర్‌ఫుల్ ఫస్ట్ గ్లింప్స్‌ను విడుదల చేసింది. ఎన్టీఆర్ పుట్టినరోజు కానుకగా ఈ చిత్రానికి 'డ్రాగన్' అనే పవర్‌ఫుల్ టైటిల్‌ను ఖరారు చేశారు. మే 19 అర్ధరాత్రి తారక్ బర్త్‌డేకి కొన్ని నిమిషాల ముందే విడుదలైన ఈ గ్లింప్స్ ప్రస్తుతం సోషల్ మీడియాను షేక్ చేస్తోంది.ప్రశాంత్ నీల్ తన మార్క్ డార్క్ థీమ్‌తో ఏకంగా 4 నిమిషాల 28 సెకండ్ల నిడివితో ఒక భారీ విజువల్ వండర్‌ను ప్రేక్షకులకు పరిచయం చేశారు. ఈ గ్లింప్స్ వీడియో 1967 నాటి అంతర్జాతీయ ఓపియం బ్యాక్‌డ్రాప్‌లో, గోల్డెన్ ట్రయాంగిల్ నేపథ్యంలో సాగే ఒక క్రూరమైన, హింసాత్మకమైన చీకటి ప్రపంచాన్ని కళ్లకు కట్టింది. ఇందులో హీరోయిన్ రుక్మిణి వసంత్ వాయిస్ ఓవర్‌తో కథా నేపథ్యాన్ని, అందులోని పాత్రలను పరిచయం చేస్తూ చివరగా అసలైన 'డెవిల్'ను ఎంట్రీ చేయించారు. అఫ్ఘాన్ ట్రేడింగ్ కంపెనీకి 'చీఫ్ అసస్సిన్' (ప్రధాన హంతకుడు) అయిన 'లూగర్'అనే అత్యంత భయంకరమైన పాత్రలో ఎన్టీఆర్ లుక్ మైండ్ బ్లోయింగ్‌గా ఉంది. ఈ గ్లింప్స్‌లో ఎన్టీఆర్ రఫ్ అండ్ లీన్ లుక్, గంభీరమైన కళ్లు అభిమానులకు పూనకాలు తెప్పిస్తున్నాయి. ముఖ్యంగా ఒక సీన్ లో శవాల దిబ్బపై నిలబడి ఎన్టీఆర్ చెప్పే డైలాగ్ థియేటర్లలో విసిల్ వర్తీగా నిలవడం ఖాయం. 'దేవుడు నాకో గొప్ప వరం ఇచ్చాడు.. ట్రిగ్గర్ నొక్కగానే మర్చిపోవడం' అంటూ తారక్ బేస్ వాయిస్‌తో చెప్పిన డైలాగ్ సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతోంది. ప్రశాంత్ నీల్ సృష్టించిన ఈ సరికొత్త ప్రపంచంలో ఎన్టీఆర్ క్యారెక్టరైజేషన్ మునుపెన్నడూ చూడని విధంగా, ఒక ఊరమాస్ బీస్ట్ మోడ్లో ఉంది. ఈ భారీ యాక్షన్ డ్రామాలో బాలీవుడ్ ఎవర్ గ్రీన్ స్టార్ అనిల్ కపూర్ ఇండియన్ నార్కోటిక్స్ బ్యూరో చీఫ్ 'రఘువీర్ రాథోడ్'గా ఒక పవర్‌ఫుల్ రోల్‌లో




కనిపిస్తుండగా, బిజు మీనన్, ఖుష్బూ సుందర్, అశుతోష్ రాణా, గురు సోమసుందరం, రాజీవ్ కనకాల వంటి భారీ తారాగణం నటిస్తున్నారు. రవి బస్రూర్ అందించిన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ మరియు భువన్ గౌడ విజువల్స్ ఈ గ్లింప్స్‌ను నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లాయి. మైత్రీ మూవీ మేకర్స్ మరియు ఎన్టీఆర్ ఆర్ట్స్ సంస్థలు అత్యంత ప్రతిష్టాత్మకంగా, భారీ బ్జడెట్‌తో నిర్మిస్తున్న ఈ చిత్రం 5 భాషల్లో ప్రపంచవ్యాప్తంగా జూన్ 11, 2027న థియేటర్లలోకి రానుంది.

# ఓటిటిలోకి సతీ లీలావతి

మెగా కోడలు లావణ్య త్రిపాఠి కొణిదెల వివాహం తర్వాత వెండితెరపై నటించిన సరికొత్త రొమాంటిక్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ చిత్రం సతీ లీలావతి. మలయాళ నటుడు దేవ్ మోహన్ హీరోగా, 'భీమిలి కబడ్డీ జట్టు'వంటి చిత్రాల ఫేమ్ డైరెక్టర్ తాతినేని సత్య దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం మే 8న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదలైంది. అయితే బాక్సాఫీస్ వద్ద ఈ చిత్రం ఆశించిన స్థాయిలో ప్రేక్షకులను మెప్పించలేకపోవడంతో, థియేట్రికల్ రన్ చాలా త్వరగానే ముగిసిపోయింది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ ఎవరూ ఊహించని విధంగా కేవలం 12 రోజుల వ్యవధిలోనే ఈ సినిమాను ఓటీటీ వేదికగా డిజిటల్ స్ట్రీమింగ్‌లోకి తీసుకువచ్చింది. మెగా ఫ్యామిలీకి చెందిన ఒక నటి నటించిన సినిమా ఇంత తక్కువ సమయంలో ఓటీటీ బాట పట్టడం టాలీవుడ్‌లో ఇదే మొదటిసారి కావడం విశేషం. ప్రముఖ డిజిటల్ ఎ÷–లాట్‌ఫామ్‌లు 'సన్ నెక్స్ట్' తో పాటు జియో హాట్‌స్టార్‌లు ఈ చిత్ర డిజిటల్




హక్కులను సొంతం చేసుకోగా, మే 20 నుంచే తెలుగుతో పాటు తమిళ భాషల్లోనూ ఈ సినిమా స్ట్రీమింగ్ అవుతోంది. ఈ సినిమా కథ విషయానికి వస్తే కథలో లీలావతి (లావణ్య త్రిపాఠి) ఒక స్టార్ డైరెక్టర్. చిన్నతనం నుంచి తల్లిదండ్రుల గొడవల వల్ల కొన్ని మానసిక భయాలతో పెరుగుతున్న ఆమెకు సైకాలజిస్ట్ రామ్ సేతు (దేవ్ మోహన్) అండగా నిలబడి ఆ భయాల నుండి బయటపడేస్తాడు. ఈ క్రమంలోనే ఇద్దరూ ప్రేమలో పడి పెళ్లి చేసుకుంటారు. అయితే పె÷–ళ్లైన మూడేళ్ల తర్వాత, తాను వేరే అమ్మాయి (మడోన్నా సెబాస్టియన్)తో ప్రేమలో ఉన్నానని, తనకు విడాకులు కావాలని రామ్ సేతు భార్యను కోరతాడు. దీంతో షాక్‌కు గురైన లీలావతి భర్తను ఇంట్లోనే బంధిస్తుంది. ఆ తర్వాత వారి జీవితాలు ఎలాంటి మలుపులు తిరిగాయి, అసలు సేతు బ్యాక్‌గ్రౌండ్ ఏంటి, చివరికి ఈ జంట ఎలా ఒకటయ్యారు అనేదే ఈ సినిమా ముఖ్య కథాంశం.

# దురంధర్-2పై హైకోర్టులో వ్యాజ్యం

బాక్సాఫీసు వద్ద రికార్డు సృష్టించిన 'ధురంధర్ 2' కు ఇప్పుడు ఓ చిక్కు ఎదురైంది. ఈ సినిమాలో సాయుధ దళాల కార్యకలాపాల వివరాలను బహిర్గతం చేశారని, దీనివల్ల దేశ భద్రతకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందంటూ దిల్లీ హైకోర్టులో పిల్ దాఖలైంది. సశస్త్ర సీమా బల్ లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేస్తున్న దీపక్ కుమార్ ఈ వ్యాజ్యాన్ని దాఖలు చేశారు. దీనిపై బుధవారం విచారణ చేపట్టిన న్యాయస్థానం.. ఆ సినిమా కల్పిత కథ కావచ్చని, కానీ భద్రతాదళ సిబ్బంది లేవనెత్తిన ఆందోళనలనూ విస్మరించలేమని వ్యాఖ్యానించింది. ఈ ఆరోపణలపై విచారణ జరపాలని కేంద్ర ప్రభుత్వాన్ని, సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ఫిల్మ్ సర్టిఫికేషన్ ని ఆదేశించింది. ఈ సినిమా స్పై యాక్షన్ థ్రిల్లర్‌గా రూపొందిన సంగతి తెలిసిందే. రణ్‌వీర్ సింగ్ హీరోగా దర్శకుడు ఆదిత్యధర్ తెరకెక్కించిన ఈ చిత్రం మార్చిలో విడుదలై, రూ.1800 కోట్లకు




పైగా కలెక్షన్లు రాబట్టింది. విదేశాల్లో ఇప్పటికే 'నెట్‌ఫ్లిక్స్'లో స్ట్రీమింగ్ అవుతున్న ఈ మూవీ.. భారత్‌లో జూన్ 5 నుంచి ఓటీటీ 'జియో హాట్‌స్టార్'లో స్ట్రీమింగ్ కానుంది. జూన్ 4న రాత్రి 7గంటలకు డిజిటల్ ప్రీమియర్ ఉండనుంది.

# బాలకృష్ణ మూవీలో మంచు మనోజ్

'వీర సింహారెడ్డి' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత బాలయ్య, గోపీచంద్ మలినేని కలయికలో తెరకెక్కుతోన్న ఈ ప్రతిష్టాత్మక చిత్రంలో నటుడు మంచు మనోజ్ కీలక పాత్ర పోషిస్తున్నట్లు చిత్ర బృందం అధికారికంగా ప్రకటించింది. ఈ విషయాన్ని సామాజిక మాధ్యమాల ద్వారా పంచుకున్న దర్శకుడు, మనోజ్ పోషించబోయే పాత్ర ఎంతో పవర్‌ఫుల్‌గా ఉండబోతోందని, థియేటర్లలో ఆ మ్యాజిక్‌ను ప్రేక్షకులు ఎప్పుడు చూస్తారా అని తాను ఎంతగానో ఎదురుచూస్తున్నానని పేర్కొన్నారు. కాగా ఈ సినిమాలో మనోజ్ ప్రతినాయకుడి పాత్రలో కనిపించనున్నట్లు సమాచారం. గతంలో 'ఊ..కొడతారా ఉలిక్కిపడతారా' చిత్రంలో కలిసి నటించిన బాలకృష్ణ, మంచు మనోజ్ మళ్లీ కలిసి నటిస్తుండటంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ భారీ బ్జడెట్ మూవీలో బాలకృష్ణ ద్విపాత్రాభినయం చేస్తుండటం విశేషం. ఇందులో బాలయ్య సరసన కథానాయికగా నయనతార నటిస్తున్నారు. 'సింహా', 'శ్రీరామరాజ్యం', 'జైసింహా' వంటి ఘనవిజయాల తర్వాత వీరిద్దరి కలయికలో వస్తున్న నాలుగో చిత్రం ఇది కావడంతో ఈ జంట మరోసారి బాక్సాఫీస్ వద్ద మేజిక్ రిపీట్ చేయడం ఖాయంగా




కనిపిస్తోంది. ఎస్.ఎస్. తమన్ ఈ సినిమాకు సంగీతం అందిస్తుండగా.. వృద్ధి సినిమాస్ ఈ సినిమాను నిర్మిస్తుంది.

## నా విజయానికి రాజ్ కుమార్ శర్మనే కీలక కారణం

ఐపీఎల్ లో విరాట్ కోహ్లీ తనదైన శైలిలో దూసుకెళ్తోన్నాడు. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు తరఫున అద్భుతమైన ఫామ్‌ను కొనసాగిస్తున్నాడు. ఐపీఎల్ 2025 విజయాలను పునరావృతం చేయాలనే లక్ష్యంతో, ఆర్‌సీబీకి కోహ్లీ అద్భుతమైన ఆరంభాన్ని అందించాడు. మార్చి 28న సన్‌రైజర్స్ హైదరాబాద్‌పై 38 బంతుల్లో అజేయంగా 69 పరుగులు చేసి ఆర్‌సీబీని 6 వికెట్లతో గెలిపించాడు. చెన్నై సూపర్ కింగ్స్‌తో 18 బంతుల్లో 28 (2 ఫోర్లు, 1 సిక్స్) నమోదు చేయగా, రాజస్థాన్ రాయల్స్‌తో ఏప్రిల్ 10న 16 బంతుల్లో 32 పరుగులు చేశాడు. ఢిల్లీ క్యాపిటల్స్‌పై 19, ఇంకొక మ్యాచ్‌లో 38 బంతుల్లో 50 పరుగులు సాధించాడు. గుజరాత్ టైటాన్స్‌పై 44 బంతుల్లో 81 పరుగులు చేసి ఆరెంజ్ క్యాప్ సాధించిన కోహ్లీ, ఐపీఎల్‌లో 800 ఫోర్లు కొట్టిన తొలి ఆటగాడయ్యాడు. లక్నో, ముంబైపై డకలు ఎదుర్కొన్నా, కోల్‌కతాపై (60 బంతుల్లో 105లి) అజేయ శతకంతో తిరిగి ఫామ్‌లోకి వచ్చాడు. 13 ఇన్నింగ్ లల్లో 542 పరుగులు చేశాడీ రన్ మెషీన్. బ్యాటింగ్ యావరేజ్ 54.20. ఇందులో అయిదు హాఫ్ సెంచరీలు, ఒక సెంచరీ ఉంది.తాజాగా తన చిన్నప్పటి కోచ్ రాజ్ కుమార్ శర్మను కలిశాడు విరాట్ కోహ్లీ. ఆయన పాదాలను తాకి ఆశీర్వాదాన్ని తీసుకున్నాడు. ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపాడు. తన విజయానికి ఆయనే కీలక కారణమని కోహ్లీ స్పష్టం చేశారు. తాను ఈ స్థాయికి చేరుకోవడంలో రాజ్ కుమార్ శర్మ కష్టం ఎంతో ఉందని పేర్కొన్నాడు. దశాబ్దాలపాటు రాజ్ కుమార్ తో తనకు ఉన్న అనుబంధాన్ని గుర్తుచేసుకున్నాడు విరాట్ కోహ్లీ. "రాజ్‌కుమార్ శర్మ సార్ నన్ను ఎనిమిదేళ్ల వయస్సు నుండి చూస్తున్నారు, అప్పటి నుండి నేను ఆయన అకాడమీలో శిక్షణ పొందాను. ఆట గురించి నాకు తెలిసిన ప్రతిదీ, బ్యాటింగ్ టెక్నిక్స్ అన్నీ ఆయనే నేర్పించారు. ఈ రోజు నేను ఉన్న ఆటగాడిని కావడానికి ఆయన కారణం." అని చెప్పాడు. రెడ్ బాల్ క్రికెట్ పట్ల వారిద్దరూ తమ అపారమైన గౌరవాన్ని వ్యక్తం చేశారు. ఈ ఫార్మాట్‌కు ఉన్న ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా రాజ్ కుమార్ శర్మ మాట్లాడుతూ విరాట్ కోహ్లీతో ఎల్లప్పుడూ రెడ్ బాల్ క్రికెట్ గురించే చెప్పేవాడినని, అదే నిజమైన క్రికెట్ అని వ్యాఖ్యానించారు. ఆయన అభిప్రాయంతో విరాట్ కోహ్లీ ఏకీభవించాడు. తమకు క్రికెట్ వారసత్వం అంటే రెడ్ బాల్ ఫార్మటేనని స్పష్టం చేశారు.

Printed, Published and Owned by Shaik Yacoob Pasha, Published at 7-4-29, Medarabasti Kothagudem, Bhadradri Kothagudem Districrt-507 101, Telangana. Printed at SUPHALA AKSHARAM Printers, RNI ref.no PRESS/2026/126/7878/00001375, e-mail: aksharamnewsts@gmail.com, Editor: SHAIK YACOOB PASHA, RNI NO. TELTEL/2018/75419, e-mail: aksharamtsnews@gmail.com. Mobile : 9391690609